




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY

నవతరం తెలుగు దినపత్రిక








Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 22 బుధవారం | జనవరి 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 127

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram, Visakhapatanm,Kurnool,Chittoor,Kadapa,and


## గరియాబంద్‌లో భారీ ఎన్‌కౌంటర్

- 20 మంది మావోయిస్టులు మృతి
- సంఘటనాస్థలంలో కొనసాగుతున్న కాల్పులు
- కుల్హాడి ఘాట్‌లోని అటవీ ప్రాంతంలో 60 మందికి పైగా మావోల సమావేశం
- సమాచారం తెలిసి,మాటువేసిన
- వెయ్యి మందికి పైగా పోలీసు దళాలు
- 16 మంది మావోల మృతదేహాల స్వాధీనం

2



**రాయ్‌పూర్-నవభూమిబ్యూరో**


ఛత్తీస్‌గఢ్ గరియాబంద్‌లో జరిగిన ఎన్‌కౌంటర్ ఇప్పటి వరకు 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. ప్రస్తుతం సంఘటనా స్థలంలో ఇంకా ఎన్‌కౌంటర్ కొసాగుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. జిల్లాలోని కుల్హాడి ఘాట్‌లోని అటవీ ప్రాంతాన్ని వెయ్యి మందికిపైగా భద్రతా బలగాలు అన్ని వైపులా చుట్టుముట్టాయి. అటవీ ప్రాంతంలో 60 మందికిపైగా మావోయిస్టులు అక్కడ దాక్కుట్లు సమాచారం మేరకు బలగాలు ఆపరేషన్ నిర్వహించాయి. ఎన్‌కౌంటర్‌లో ఓ జవాన్‌ను గాయపడ్డాడు. గాయపడ్డ జవాన్‌ను విమానంలో రాయ్‌పూర్‌కు తరలిస్తున్నారు. ఇప్పటి వరకు 16 మంది నక్సల్స్ మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు రాయ్‌పూర్ జోన్ ఐడీ అమ్రేష్ మిశ్రా తెలిపారు.

ఈసంఘటనా స్థలంలో ఏకే 47, ఎస్‌ఎల్‌ఆర్, ఇన్సాస్ తదితర ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ప్రస్తుతం సెర్చ్ ఆపరేషన్ జరుగుతుందన్నారు. మెయిన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుల్హాడి ఘాట్ ప్రాంతంలో ఆదివారం రాత్రి నుంచి భద్రతా దళాలు, నక్సలైట్ల మధ్య ఎన్‌కౌంటర్ జరుగుతోందని.. ఇందులో పలువురు ప్రాణాలు కోల్పోయినట్లుగా సమాచారం అందిందని ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ సోషల్ మీడియా వేదికగా తెలిపారు. మార్చి 2026 నాటికి దేశం, రాష్ట్రంలో నక్సలైట్స్‌ను అంతం

## హు నుంచి అమెరికా ఔట్

- పీఠమెక్కిన తొలిరోజే ట్రంప్ మార్క్ షాక్
- డబ్ల్యూహెచ్‌ఓ నుంచి వైదొలిగిన అమెరికా
- అమెరికా తప్పుకోవడం వల్ల డబ్ల్యూహెచ్‌ఓకు నిధులు స్తంభన
- కోవిడ్‌లాంటి ప్రాణాంతక మహమ్మారి వ్యాప్తి చెందినప్పుడు గానీ లేదా ఇతర అంటువ్యాధులు ప్రబలినపుడు నిధులు అందవు
- డబ్ల్యూహెచ్‌ఓకు అతిపెద్ద ఆర్థిక వనరు అమెరికానే..

2





**వాషింగ్టన్ డిసి-నవభూమిబ్యూరో**

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆ దేశానికి 47వ అధ్యక్షుడాయన. రాజధాని వాషింగ్టన్ డీసీలోని కేపిటల్ వన్ ఎరినా, రొటుండాలో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటైంది. ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ ప్రమాణం చేశారు. అగ్రరాజ్యం అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయడం ఇది రెండోసారి. 2017లోనూ ఆయన ఆ దేశాధ్యక్ష పీఠాన్ని అధిష్ఠించారు. 2016 నాటి ఎన్నికల్లో గెలిచిన ఆయన ఆ తరువాతి ఎన్నికల్లో పరాజయం పాలయ్యారు. ఇప్పుడు మళ్లీ తిరుగులేని మెజారిటీతో అందలం ఎక్కారు. ప్రమాణ స్వీకారం ముగిసిన కొద్దిసేపటికే కేపిటల్ హిల్స్ ఓవల్ ఆఫీస్‌లో బాధ్యతలను స్వీకరించారు. పలు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేశారు. ఎన్నికల సమయంలో, ఆ తరువాత ఇచ్చిన పలు ప్రసంగాల్లో పొందుపరిచిన అంశాలకు సంబంధించిన ఆర్డర్లు అవి. ఆయన సంతకాలు చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లల్లో ఒకటి- ప్రపంచ ఆరోగ్య సంస్థకు సంబంధించినది. ఇందులో నుంచి అమెరికా వైదొలగడానికి ఉద్దేశించిన ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. ఇది- వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నుంచి తప్పుకోవడానికి డొనాల్డ్ ట్రంప్ హయాంలో చోటు చేసుకున్న రెండో ప్రయత్నం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అమెరికా తప్పుకోవడం వల్ల డబ్ల్యూహెచ్‌ఓకు నిధులు స్తంభించిపోతాయి. కోవిడ్‌లాంటి ప్రాణాంతక మహమ్మారి వ్యాప్తి చెందినప్పుడు గానీ లేదా ఇతర అంటువ్యాధులు ప్రబలినపుడు అమెరికా నుంచి అందే ప్రత్యేక నిధులు సైతం డబ్ల్యూహెచ్‌ఓకు అందవు. ఇంటర్నేషనల్ ఎయిడ్ అండ్ డిసీజ్ రెస్పాన్స్ గ్రూప్‌లో అమెరికా కీలక భాగస్వామిగా ఉంటోంది. ఇందులో నుంచి తప్పుకొంటే వ్యాధులు ప్రబలిన విపత్కర సమయాల్లో పేద దేశాలకు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేన్ నుంచి అందే ఆర్థిక సహాయం మందగించే అవకాశం లేకపోలేదు. ప్రస్తుతం డబ్ల్యూహెచ్‌ఓకు అతిపెద్ద ఆర్థిక వనరు అమెరికానే. విపత్కర సమయాల్లో అమెరికా నుంచి నిధులు పంపిణీ ఆగిపోతుంది.

## పద్మారావు గౌడ్‌కు గుండెపోటు

- డెహ్రాడూన్‌లో ఉన్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు
- ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స..తప్పిన ప్రాణాపాయం
- 3 రోజులుగా కుటుంబసభ్యులతో డెహ్రాడూన్ పర్యటన

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌కు స్వల్ప గుండెపోటు వచ్చింది. గుండెపోటు రావడంతో డెహ్రాడూన్‌లో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందించారు. వైద్యులు ఆయనకు స్టంట్ వేశారు. ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. అయితే డెహ్రాడూన్ పర్యటనలో పద్మారావు గౌడ్ ఉన్నారు. ఈరోజు రాత్రి హైదరాబాద్‌కు పద్మారావు రానున్నారు. మూడు రోజుల క్రితం కుటుంబ సభ్యులతో కలిసి డెహ్రాడూన్ టూర్‌కు పద్మారావు గౌడ్ వెళ్లారు. పద్మారావు గౌడ్‌కు గుండెపోటు వచ్చిందని తెలియడంతో బీఆర్ఎస్ నేతలు ఆందోళన చెందారు.పద్మారావు గౌడ్ ఆరోగ్యం నికలడగా

## హైదరాబాద్‌లో కిడ్నీ రాకెట్ కలకలం

- అలకనంద ఆస్పత్రి సీజ్, పలువురి అరెస్ట్
- కిడ్నీ మార్పిడి చికిత్సల ద్వారా ఆర్జన
- కిడ్నీకి రూ.50లక్షల వరకు విక్రయం
- ఇతర రాష్ట్రాల నుంచి అమాయకులకు ఎర
- వైద్య ఆరోగ్య శాఖ అధికారుల తనిఖీలు

2




**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

హైదరాబాద్ నగరంలో కిడ్నా రాకెట్ కలకలం సృష్టించింది. సరూర్ నగర్ డివిజన్‌లోని అలకనంద మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని అధికారులు సీజ్ చేశారు. అనుమతి లేకుండా ఆస్పత్రి నిర్వహణ, కిడ్నీ

## రాష్ట్రపతి విందుకు సల్మాకు ఆహ్వానం

- 26న రిపబ్లిక్‌డే నాడు విందుకు పలువురి ఎంపిక
- రాష్ట్రపతి విందుకు చిత్తూరు మహిళకు ఆహ్వానం
- పీఎంఏవై కింద ఇల్లు కట్టుకోవడంతో అవకాశం



**చిత్తూరు-నవభూమిబ్యూరో:** సామాన్య పేద కుటుంబానికి చెందిన ఓ మహిళ రాష్ట్రపతి భవన్‌లో ఈనెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాయంత్రం 4 గంటలకు జరిగే విందుకు ఎంపికైంది. కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద దేశ వ్యాప్తంగా లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్) కింద ఇల్లు కట్టుకున్న చిత్తూరు న్యూ ప్రశాంత్‌నగర్‌కు చెందిన సల్మా ఎంపికయ్యారు. ఇందుకు సంబంధించిన ఆహ్వాన లేఖను తపాలాశాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ గణపతి, అసిస్టెంట్ పోస్టుమాస్టర్ భాస్కర్, పోస్టు ఉమెన్ లక్ష్మీప్రసన్నలతోపాటు హౌసింగ్ ఏఈ శ్రీధర్ స్వయంగా వెళ్లి సల్మాకు మంగళవారం అందించారు. సల్మాతోపాటు ఆమె భర్త సర్దార్ షరీఫకు ప్రయాణ ఖర్చులతోపాటు ఢిల్లీలో వసతి, ఇతర సౌకర్యాలను రాష్ట్రపతి భవనే భరిస్తుందని ఆ లేఖలో పేర్కొన్నారు.

## జనసేనకు సొంతమైన గాజు గ్లాస్

- జనసేనకు గుడ్ న్యూస్... గాజు గ్లాసు గుర్తు రిజర్వ్ చేసిన ఈసీ
- గత ఎన్నికల్లో 100 శాతం స్ట్రయిక్ రేట్‌తో జనసేన విజయాలు
- పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లో, 2 ఎంపీ స్థానాల్లో జయభేరి
- పవన్ కల్యాణ్‌కు లేఖ పంపిన కేంద్ర ఎన్నికల సంఘం
- గాజు గ్లాసు గుర్తు ఇక మీకే సొంతం అంటూ స్పష్టీకరణ



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:** పవన్ కల్యాణ్ నాయకత్వంలోని జనసేన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం శుభవార్త చెప్పింది. జనసేనకు గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేస్తున్నట్టు వెల్లడించింది. ఈ మేరకు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు ఈసీ లేఖ పంపింది. తాజా ప్రకటనతో, కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన పార్టీగా జనసేన అవతరించింది. ఇకపై గాజు గ్లాసుగుర్తు జనసేనకు శాశ్వతంగా సొంతమైంది. గత సార్వత్రిక ఎన్నికల్లో 100 శాతం స్ట్రయిక్ రేట్ తో జనసేన పార్టీ రికార్డు సృష్టించింది. పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లోనూ, రెండు ఎంపీ స్థానాల్లోనూ విజయభేరి మోగించింది. ఈ నేపథ్యంలో, ఈసీ రికగ్నైజ్డ్ పార్టీగా నిలిచిన జనసేన పార్టీ... గాజు గ్లాసు గుర్తును శాశ్వతంగా సొంతం చేసుకుంది.

## రాకెట్ తయారీ కంపెనీతో కీలక ఒప్పందం

- స్కైరూట్ ఏరోస్పేస్‌తో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఎంఓయులపై సంతకం
- ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ అండ్ టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు స్కైరూట్ కంపెనీ దాదాపు రూ. 500 కోట్ల పెట్టుబడి

2



**దావోస్-నవభూమిబ్యూరో:** తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా సీఎ రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన కొనసాగుతోంది. దీనిలో భాగంగానే మంగళవారం తెలంగాణ ప్రభుత్వం అంతరిక్ష సాంకేతిక రంగంలోని కంపెనీ స్కైరూట్ ఏరో స్పేస్‌తో కీలక ఒప్పందం చేసు కుంది. తెలంగాణలో ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ అండ్ టెస్టింగ్ యూనిట్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో స్కైరూట్ కంపెనీ ఒప్పందం చేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన అంతరిక్ష సాంకేతిక రంగంలోని కంపెనీ స్కైరూట్ ఏరో స్పేస్‌తో దావోస్‌లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో అవగాహన ఒప్పందం (ఎంఓయు)పై సంతకం చేశారు. ఒప్పందం ప్రకారం తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తుంది. ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు స్కైరూట్

## జగన్ కేసులో ఆర్ఆర్ఆర్‌కు షాక్?

- రఘురామరాజు చేసిన ఓ విజ్ఞప్తిని తోసిపుచ్చిన సుప్రీంకోర్టు
- జగన్ ఆస్తుల కేసులో జరుగుతున్న సుదీర్ఘ విచారణపై అభ్యంతరం చెబుతూ రఘురామ పిటిషన్ దాఖలు
- జగన్ అక్రమాస్తుల కేసును తెలంగాణ నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ రఘురామ పిటిషన్
- ఈ కేసుల విచారణ తెలంగాణలోనే జరగనివ్వాలని సూచించిన ధర్మాసనం



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:** ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో సీఎంగా ఉన్న వైఎస్ జగన్‌తో విభేదించి ఆయనకు టార్గెట్ అయి, ఆ తర్వాత ఆయన్ను టార్గెట్ చేసిన రఘురామకృష్ణంరాజు ఇదే క్రమంలో సుప్రీంకోర్టులో దాఖలు చేసిన ఓ పిటిషన్ విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా రఘురామరాజు చేసిన ఓ విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. దీంతో రఘురామ తదుపరి అడుగులు ఏంటన్న దానిపై ఉత్కంఠ నెలకొంది. జగన్ ఆస్తుల కేసులో జరుగుతున్న సుదీర్ఘ విచారణపై అభ్యంతరం చెప్తూ రఘురామ ఈ పిటిషన్ దాఖలు చేశారు. జగన్ పై సీబీఐ అక్రమాస్తుల కేసు నమోదు చేసి దశాబ్దం దాటిపోయింది. అయినా ఇప్పటికీ ఈ కేసులో పూర్తిస్థాయిలో ఛార్జిషీట్లు దాఖలు అయి విచారణ పూర్తి కాలేదు. ఈ లోపే పదుల సంఖ్యలో వచ్చి పడుతున్న డిశ్చార్జ్ పిటిషన్లను తేల్చలేక హైదరాబాద్ సీబీఐ కోర్టుతో పాటు తెలంగాణ హైకోర్టు కూడా చేతులెత్తేస్తున్న పరిస్థితి. అలాగే డిశ్చార్జ్ పిటిషన్లపై తీర్పులు ఇచ్చేందుకు సిద్ధమైన క్రమంలో ఐదుగురు సీబీఐ కోర్టు న్యాయమూర్తులు బదిలీ అయి వెళ్లిపోయారంటూ తాజాగా రఘురామ లాయర్లు సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చారు. ' సుప్రీం ఆదేశాల మేరకు హైకోర్టు పర్యవేక్షణలో ఈ కేసు విచారణ జరుగుతున్నా ఫలితం లేదని తెలిపారు. ఇదంతా చూస్తుంటే జగన్ తో సీబీఐ కుమ్మక్కు అయినట్లు కనిపిస్తోందని, కాబట్టి జగన్ అక్రమాస్తుల కేసును తెలంగాణ నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని సుప్రీంకోర్టును రఘురామ లాయర్లు కోరారు. అయితే దీనికి సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ పై విచారణ జరుపుతున్న జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్రశర్మ ధర్మాసనం అంగీకరించలేదు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టు పర్యవేక్షణలో సాగుతున్న ఈ కేసుల విచారణ అక్కడే జరగనివ్వాలని సూచించారు. దీంతో రఘురామ లాయర్లు వెనక్కి తగ్గారు.జగన్ అక్రమాస్తుల కేసును ఎవరో ఒకరు విచారించి తీర్పు ఇవ్వాలని తాము కోరుకుంటున్నట్లు సుప్రీంకోర్టుకు తెలిపారు. అయితే దీనిపై తమ క్లయింట్ రఘురామ తదుపరి స్పందన చెప్పేందుకు వారం రోజుల గడువు కోరారు. దీంతో పాటు సీబీఐ కూడా గతంలో తమ తరపున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ థాక్రే ముంబైలో ఉన్నారని, వచ్చే వారం వస్తారని చెప్పడంతో సుప్రీంకోర్టు విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

## బురిడీ మాస్టర్ బుర్హానుద్దీన్ అరెస్ట్

- తెలంగాణ సహా వివిధ రాష్ట్రాల్లో 15 కేసులు
- భూకబ్జా, బెదిరింపులు, మోసాలు, దాడుల కేసుల్లో నిందితుడు
- రాహుల్ పీఏనంటూ కూడా మభ్యపెట్టిన బుర్హానుద్దీన్
- ఈడీ కేసులో ఓ అధికారిని కూడా బ్లాక్ మెయిల్

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పీఏను అంటూ ఓసారి... ఓ ఏపీ మాజీ మంత్రి కుమారుడిని హనీట్రాప్ చేసి డబ్బులు వసూలు చేసి మరో సారి... ఇలా ఎన్నో కేసుల్లో ఉండి తప్పించుకొని తిరుగుతున్న కరుడుగట్టిన నేరస్థుడు బుర్హానుద్దీన్‌ను తెలంగాణలోని మొయినాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడిపై పలు పోలీస్ స్టేషన్లలో 15 కేసులు ఉన్నాయి. భూకబ్జా, బెదిరింపులు, మోసాలు, దాడులు సహా వివిధ కేసులు బుర్హానుద్దీన్‌పై ఉన్నాయి. అతని గురించి పోలీసులు పలు వివరాలు వెల్లడించారు. నిందితుడు 2011లో మైనింగ్ కాంట్రాక్ట్ ఇవ్వాలంటూ నాటి ఝూరండ్ సీఎంకు ఫోన్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

గతంలో రాహుల్ గాంధీ పీఏనంటూ పలువురిని మభ్యపెట్టినట్లు

## ఈటల రాజేందర్‌పై కేసు నమోదు

- తనపై దాడి చేశారంటూ ఓ సెక్యూరిటీ గార్డ్ ఫిర్యాదు
- ఎంపీ ఈటలతో పాటు మరో 30 మందిపై కేసు
- ఈటలతోపాటు ఏనుగు సుదర్శన్ రెడ్డి, శివారెడ్డి, బస్వరాజ్, బుబైర్ అక్రమ్‌లపై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు


2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌పై కేసు నమోదైంది. ఏకశిలనగరంలో సెక్యూరిటీ డ్యూటీలో ఉండగా తనపై దాడి చేశారని గ్యార ఉపేందర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో పోచారం పోలీసులు ఈటల రాజేందర్‌పై కేసు నమోదు చేశారు. ఈటలతోపాటు దాడికి పాల్పడిన మరో 30 మందిపైనా కేసు నమోదైంది. ఈటలతోపాటు ఏనుగు సుదర్శన్ రెడ్డి, శివారెడ్డి, బస్వరాజ్, బుబైర్ అక్రమ్ లపై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. రియల్ ఎస్టేట్ బ్రోకర్ చెంప ఛెల్లుమనిపించిన ఈటల భారతీయ జనతా

## చిలుకూరు ఆలయంలో ప్రియాంక పూజలు

2




నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2 | హైదరాబాద్
బుధవారం
22 । జనవరి । 2025



# మావోయిస్టు చలపతి చిత్తూరు జిల్లా వాడే!

**చిత్తూరు-నవభూమి:** ఒడిశా-ఛత్తీసగఢ్ సరిహద్దు లోని గరియా బంద్ జిల్లా కులారిఘాట్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి గారి ప్రతాపరెడ్డి ఉమ్మడి చిత్తూరు జిల్లావాసి అని తెలియడంతో విస్తృత చర్చ జరుగుతోంది. జిల్లా నుంచి ఇంకా ఇంత పెద్ద నాయకుడు మావోయిస్టుల్లో ఉన్నాడా అని అందరూ ఆశ్చర్యపోతున్నారు. చలపతి స్వస్థలం అయిన తవణంపల్లె మండలం మత్యంపైపల్లె గ్రామంలో అయితే ఏ వివరాలు చెబితే ఏమవుతుందో అని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. చలపతికి తమ ఊరికీ అసలు సంబంధమే లేదని చెబుతున్నారు. అయితే ఈయన అన్న కుమారుడు ఒకరు ఇప్పటికీ గ్రామంలో ఉన్నారు. మరో అన్న మదనపల్లె పట్టుపరిశ్రమ శాఖలో పనిచేస్తున్నారు. అయితే బంధుత్వాలు చెప్పుకోవడానికి వీరు ఇష్టపడడం లేదు. చలపతి తల్లిదండ్రులు మరణించారు. ఆయనకు ఇద్దరు అన్నలని ఒకరు మరణించగా మరొకరు ప్రభుత్వ ఉద్యోగి అని సమాచారం. చలపతి పుట్టకముందే వారి తల్లిదండ్రులు మత్యం పైపల్లె గ్రామాన్ని వదిలి వెళ్లిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. చలపతి తండ్రి, తాత పుట్టింది ఇక్కడే అని, 70 ఏళ్ల కిందటే అప్పట్లో ఉన్న పూరి గుడిసె, ఉన్న కొద్దిపాటి స్థలాన్ని అమ్ముకుని గ్రామాన్ని వదిలి వెళ్ళిపోయారని, దాంతో వారికి ఈ గ్రామంతో ఎలాంటి సంబంధం లేదని స్థానికులు చెబుతున్నారు.



# తెలంగాణలో పామాయిల్ తయారీ కంపెనీ

**దావోస్-నవభూమి:** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతోన్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సు 2025లో తెలంగాణకు పెట్టుబడులు మొదలయ్యాయి. రేవంత్ రెడ్డి సర్కార్‌తో ప్రముఖ కంపెనీ తొలి ఒప్పందం చేసుకుంది. నిత్యావసర వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్‌లలో ఒకటైన యూనిలీవర్ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు సుముఖత వ్యక్తం చేసింది. యూనిలివర్ కంపెనీ గ్లోబల్ సీఈవోతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర అధికారుల బృందం జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. ఈ సందర్భంగా తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, కంపెనీలకు ప్రభుత్వం కల్పిస్తోన్న సహాయసహకారాలను రేవంత్ రెడ్డి వివరించగా.. సంతృప్తి చెందిన యూనిలివర్ కంపెనీ సీఈవో.. తెలంగాణలో భారీ పెట్టుబడులకు ఆసక్తికనబరిచారు. ఈ క్రమంలో.. తెలంగాణ ప్రభుత్వంతో యునిలివర్ కంపెనీ ఒప్పందం చేసుకుంది.తెలంగాణలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు యూనిలివర్, రాష్ట్ర ప్రభుత్వం అగ్రిమెంట్ కుదుర్చుకున్నాయి. తొలి విడతలో భాగంగా తెలంగాణలోని కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయనున్నట్టు యూనిలివర్ కంపెనీ తెలిపింది. అలాగే రాష్ట్రంలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసింది. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు యూనిలివర్ కంపెనీ ముందుకు రావడంతో సీఎం రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. యూనిలివర్ కంపెనీ ద్వారా రాష్ట్రంలో యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.పెట్టుబడులను ఆకర్షించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం దావోస్‌లో అత్యంత కీలకమైన సమావేశాలకు సర్వసన్నద్ధమైంది. సప్లయ్ చైన్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఇన్నొవేషన్ రంగాల్లో ప్రఖ్యాత కంపెనీ ఎజిలిటీ వైఎస్ చైర్మన్ తారెక్ సుల్తాన్‌తో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు భేటీ అయ్యారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించటంతో పాటు రైతుల ఆదాయాన్ని స్థిరంగా పెంచేందుకు ఇస్తున్న ప్రాధాన్యతలను మంత్రి శ్రీధర్ బాబు ఈ సమావేశంలో వివరించారు.

దావోస్‌లోని తెలంగాణ పెవీలియన్‌లో సందడి నెలకొంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ 55 వ వార్షిక సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ పెవీలియన్ ప్రారంభించిన తర్వాత కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల మంత్రులు, ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. తెలంగాణ రైజింగ్ నివాదంతో రెండో రోజు అనేక ఉత్తేజకరమైన, పెట్టుబడులకు ఆశాజనకమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

గ్లోబల్ పబ్లిక్ పాలసీ, అమెజాన్ వెబ్ సర్వీసెస్, సిఫీ టెక్నాలజీస్, స్కైరూట్ ఎయిరోస్పేస్, ఎజిలిటీ, యూపీఎల్ వంటి అగ్రశ్రేణి సంస్థల ప్రతినిధులతో వేర్వేరుగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సారధ్యంలో వివిధ కంపెనీ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి సమావేశమవుతారు. ప్రధానంగా ఐటీ, డేటా సెంటర్లు, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ టీమ్ చర్చలు జరుపనుంది.
వివాదంలో సింగర్ మధుప్రియ.. అసలు కారణమిదే

# వివాదంలో సింగర్ మధుప్రియ.. అసలు కారణమిదే



**వరంగల్-నవభూమి:** ఏపీలోని శ్రీకాళహస్తి కాలభైరవ స్వామి ఆలయంలో రెండేళ్ల క్రితం ప్రైవేట్ ఆల్బమ్‌కు చెందిన ఓ పాటను చిత్రీకరించి ప్రముఖ సింగర్ మంగ్లీ వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో సింగర్ మధుప్రియ కూడా అలాంటి వివాదంలోనే చిక్కుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాళేశ్వర ముక్తేశ్వర ఆలయంలో మధుప్రియపై ఓ ప్రైవేట్ సాంగ్‌ను చిత్రీకరించారు. ఈ విషయంపై భక్తుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కాళేశ్వర ఆలయంలో ఏ మాత్రం ఫొటోలు, వీడియోలు తీయడానికి అనుమతించరు.. అలాంటిది మధుప్రియ బృందం ఏకంగా గర్భగుడిలోకి ఎలా వెళ్లారనే ప్రశ్నలు ఇప్పుడు తొలుస్తున్నాయి. గర్భగుడిలోకి వెళ్లి ఎలా చిత్రీకరించారని భక్తులు ఆలయ సిబ్బందిని నిలదీస్తున్నారు. తమ మనోభావాలను మధుప్రియ, ఆలయ అధికారులు దెబ్బతీశారని భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మధుప్రియ టీం రాష్ట్ర దేవాదాయ శాఖ అనుమతితోనే ఆలయంలో చిత్రీకరించారా? లేదా స్థానికంగా ఉండే గుడి సిబ్బందిని ఒప్పించి పాట తీసుకున్నారా..? అనే ప్రశ్నలు ఇప్పుడు భక్తుల్లో వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ వివాదంపై మధుప్రియ, ఆలయ అధికారులు స్పందించాల్సి ఉంది.

# కొత్త రేషన్ కార్డు లిస్టులో మీ పేరు లేదా.. అయితే ఇలా చేయండి


**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో చాలా సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు వారి ఎదురు చూపులు ఫలించేలా కొత్త రేషన్‌కార్డులను జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందాలంటే ఈ రేషన్ కార్డులు ఎంతో కీలకం. జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులకు ఎంపికైన వారి జాబితా విడుదలకానుంది. ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలైంది కూడా. అయితే పలు చోట్ల కొత్త రేషన్ కార్డుల జాబితా లీకులు అవడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జాబితాల్లో తమ పేర్లు లేవని టెన్షన్ పడుతున్నారు.అయితే జాబితాలో పేర్లు లేకపోయినా ఎలాంటి ఆందోళన అవసరం లేదని.. మరోసారి దరఖాస్తు చేసుకోవచ్చని ఇప్పటికే మంత్రులు సూచిస్తున్నారు. ఈ ప్రక్రియ నిరంతం కొనసాగుతుందని తెలిపారు. అలాగే గ్రామాల్లో జరిగే గ్రామ సభలో కొత్త రేషన్ కార్డులకు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. నేటి నుంచి (జనవరి 21) నుంచి జనవరి 24 వరకు కొత్త రేషన్ కార్డుల కోసం గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇప్పటికే అనేక మంది తమ కుటుంబసభ్యులను రేషన్ కార్డుల్లో జత చేసేందుకు దరఖాస్తున్న చేసుకున్న విషయం తెలిసిందే. మొత్తం 12,07,558 దరఖాస్తుల్లో...18,00,515 మందిని అర్హులుగా గుర్తించి రేషన్ కార్డుల్లో జోడిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# జోరుగా కొమురవెల్లి మల్లన్న జాతర.. పోటెత్తిన భక్తజనం.. ఎన్ని రోజులు సాగుతుందంటే..?



**కొమురవెల్లి-నవభూమి:** తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం (జనవరి 19న) ఘనంగా ప్రారంభమైన ఈ జాతర.. జోరుగా కొనసాగుతోంది. ఈ జాతరకు తెలంగాణతో పాటు ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తు తరలివస్తున్నారు. ఉగాది పండుగకు ముందు వచ్చే ఆదివారం వరకు అంటే సుమారు రెండున్నర నెలలు ఈ జాతర కొనసాగనుంది. ఇందుకోసం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయం ఒకటి. తెలంగాణ ప్రజలు కొమురెల్లి మల్లన్నగా పిలుచుకునే ఈ పుణ్యక్షేత్రంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఎంతో మహిమగలిగిన దైవంగా కొలిచే మల్లికార్జున స్వామికి.. ఏటా ఘనంగా జాతర నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ తర్వాత వచ్చే మొదటి ఆదివారం రోజున జాతర ప్రారంభమవుతుంది. అందులో భాగంగానే.. ఆదివారం (జనవరి 19న) రోజున బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభించారు. ఈ జాతరకు భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తుతున్నారు.
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భక్తులే కాకుండా.. పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూడా భక్తజనం ఈ జాతరకు వచ్చి.. స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు.
పెద్దఎత్తున తరలివస్తున్న భక్తజనంతో కొమురవెల్లి ప్రాంతాలు జనసంద్రంగా మారాయి. ఇసుకెస్తే రాలనంత జనంతో దేవాలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ఆదివారం (జనవరి 19న) ఒక్క రోజే సుమారు 70 వేల మందికి పైగా భక్తులు దర్శించుకున్నట్టు ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు.సంక్రాంతి సెలువులు ముగిసిపోయినా.. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు కుటుంబసమేతంగా విచ్చేస్తున్నారు. సోమవారంతో పాటు ఈరోజు (మంగళవారం) కూడా పెద్దఎత్తున భక్తులు మల్లన్న క్షేత్రానికి చేరుకుంటున్నారు. జనవరి 19 మొదలైన ఈ జాతర.. దాదాపు రెండున్నర నెలల పాటు జరుగుతూనే ఉంటుంది. ఉగాది పండగకు ముందు వచ్చే ఆదివారం రోజు అర్ధరాత్రి తర్వాత నిర్వహించే అగ్నిగుండం కార్యక్రమంతో ఈ బ్రహ్మోత్సవాలు ముగియనున్నట్టు ఆలయ అధికారులు చెప్తున్నారు.
ఈ బ్రహ్మోత్సవాల్లో మొదటి వారాన్ని "పట్నం వారం"గా పిలుస్తారు. శనివారం (జనవరి 18న) సాయంత్రమే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మల్లికార్జునస్వామిని ధూళి దర్శనం చేసుకున్నారు. ఆదివారం (జనవరి 19) రోజున మల్లన్నకు, గుట్టపై ఉన్న రేణుకా ఎల్లమ్మ తల్లికి భక్తులు బోనాలు సమర్పించారు. సోమవారం (జనవరి 20న) "పట్నం-అగ్నిగుండం" కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను హైదరాబాద్‌కు చెందిన భక్తులు సొంత ఖర్చులతో నిర్వహించారు.
అయితే.. రెండున్నర నెలలు కొనసాగనున్న కొమురవెల్లి జాతరలో ప్రతి ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించటం విశేషం. దీంతో ఆదివారం రోజున భక్తుల రద్దీ.. సాధారణ రోజుల కంటే రెట్టింపుగా ఉంటుంది. జాతరకు విచ్చేసిన భక్తులు.. మల్లన్నకు, అమ్మవారికి బోనాల మొక్కులు సమర్పించుకుంటుంటారు.
పట్నం వేసి కళ్యాణాలు జరిపించి.. మొక్కులు చెల్లించుకుంటారు. తెలంగాణతో పాటు ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి మల్లన్న జాతరకు వేలాదిగా భక్తులు తరలి వస్తున్నారు.
వేలాదిగా తరలి వస్తున్న భక్తుల కోసం ఆలయ పరిసరాల్లో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రాజగోపురం పక్కన భక్తులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటుచేశారు. ఎండ తగలకుండా.. చలువ పందిళ్లు వేయించారు. కొత్తగా నిర్మించిన ప్రసాదాల విక్రయ కేంద్రం, ఆర్జిత సేవల రసీదులు అందజేత సెంటర్ల దగ్గర పక్కా క్యూలైన్లు ఏర్పాటు చేశారు.

# హైదరాబాద్‌లో ఇక నీటి సమస్య ఉండదు..



**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్ నగరవాసులకు గుడ్‌న్యూస్. త్వరలోనే నీటి కష్టాలు తీరనున్నాయి. ఎటువంటి సమస్యలు లేకుండా నిరంతరాయంగా తాగునీరు సరఫరా కానుంది. ఈ మేరకు రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. గోదావరి నుంచి అదనంగా మరో 20 టీఎంసీల నీటిని నగర తాగునీటి అవసరాలకు వాడుకోనున్నారు. అందుకు అవసరమైన పనుల కోసం ప్రతిపాదించిన గోదావరి రెండో దశ ప్రాజెక్టుకు వారంలో టెండర్లు పిలవనున్నారు.ఎండాకాలం వచ్చిందంటే చాలు.. హైదరాబాద్ నగరంలో నీటి కష్టాలు మొదలవుతాయి. హైటెక్ సిటీ నుంచి బస్తీల వరకు ఎక్కడ చూసినా వాటల్ ప్రాబ్లమే. స్లమ్ ఏరియాల్లో అయితే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. అక్కడ వారం, పది రోజులకు ఒకసారి కూడా నీళ్లు రావు. గ్రౌండ్ వాటర్ అడుగంటిపోవటంతో ప్రతిసారీ ఇదే పరిస్థితి ఎదురవుతుంది. మరో రెండు నెలల్లో సమ్మర్ మొదలు కానుంది. దీంతో ఈసారి ఎటువంటి నీటి కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందోనని నగరవాసులు ఇప్పట్నుంచే టెన్షన్ పడుతున్నారు. ఈ నేపథ్యంలో రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. ఈసారి నీటి కష్టాలకు చెక్ పెట్టేందుకు కీలక నిర్ణయం తీసుకుంది.
హైదరాబాద్ మహానగరం దాహార్తిని తీర్చేందుకు గోదావలి జలాలను వాడుకోవాలని డిసైడ్ అయింది. 20 టీఎంసీల గోదావరి జలాలను నగరానికి తీసుకొచ్చేందుకు సిద్ధమైంది. గోదావరి రెండో దశ ప్రాజెక్టుకు వారంలో టెండర్లు పిలిచేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రూ.7,360 కోట్లతో ఈ ప్రాజెక్టును చేపట్టనుండగా.. రానున్న 24 నెలల్లో పూర్తిచేసేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు మరో రెండ్రోజులు వెల్లడికానున్నాయి. గోదావరి నుంచి రెండో దశలో 15 టీఎంసీలు, మూడో దశలో 5 టీఎంసీలు నీటికి తీసుకురావాలని గతంలోనే నిర్ణయించారు. అయితే నగర తాగునీటి అవసరాలు భారీగా పెరిగిన నేపథ్యంలో రెండో దశలోనే 20 టీఎంసీలు తీసుకురావాలని తాజాగా డిసైడ్ అయ్యారు.
హైదరాబాద్ నగర ప్రజల తాగునీటి అవసరాలు తీర్చటంతో పాటుగా రేవంత్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టులో భాగంగా జంటజలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు గోదావరి జలాలు తీసుకురానున్నారు. మొత్తం నగర ప్రజల తాగునీటి అవసరాలకు 30 టీఎంసీలు కేటాయించగా.. ప్రస్తుతం 10 టీఎంసీలు వినియోగించుకుంటున్నారు. మరో 20 టీఎంసీల నీటి తరలింపునకు తాజాగా ప్రభుత్వం సిద్ధమైంది.
ప్రస్తుతం రోజుకు 550 ఎంజీడీల నీటిని నగరానికి సరఫరా చేస్తున్నారు. నగర ప్రజల అవసరాలకు ఇవి ఏమాత్రం సరిపోవడం లేదు. ఈ నేపథ్యంలో ప్రతిపాదించిన గోదావరి జలాలు తరలిస్తే.. నగరంలో తాగునీటి సమస్య పరిష్కారం లభించనుంది.

# గరియాబంద్‌లో భారీ ఎన్‌కౌంటర్

(1వపేజీ తరువాయి)చేయాలనే ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంకల్పం మేరకు భద్రతా బలగాలు ఈ విషయంలో నిరంతరం విజయం సాధిస్తూ లక్ష్యం వైపు వేగంగా కదులుతున్నాయన్నారు. ఈ సందర్భంగా బలగాలకు ప్రశంసించిన ఆయన.. ధైర్య సాహసాలకు వందనం చేస్తున్నానన్నారు.డబుల్ ఇంజిన్ సర్కారులో 2026 నాటికి ఛత్తీస్‌గఢ్ నక్సలిజం నుంచి విముక్తి పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్‌కౌంటర్‌లో తలపై కోటి రివార్డు ఉన్న జైరామ్ అలియాస్ చలపతి ప్రాణాలు కోల్పోయారు. ఆయన కేంద్ర కమిటీ సభ్యుడిగా పని చేస్తున్నట్లు సమాచారం. అలాగే, సీనియర్ మావోయిస్టు సైతం మృతి చెందినట్లు తెలుస్తున్నది. ఇక గరియాబంద్ ఆపరేషన్‌లో గ్రూప్ ఈ30, కోబ్రా 207, సీఆర్పీఎఫ్ 65, 211 బెటాలియన్, ఎస్ఓసీ నువాపాడా సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. ఛత్తీస్‌గఢ్, ఒడిశా దళాలు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. ఛత్తీస్‌గఢ్ నుంచి మూడు, ఛత్తీస్‌గఢ్ పోలీసు విభాగానికి చెందిన రెండు, సీఆర్పీఎఫ్‌కు చెందిన ఐదు బృందాలు పాల్గొన్నాయి.

# హైదరాబాద్‌లో కిడ్నీ రాకెట్ కలకలం

(1వపేజీ తరువాయి)మార్పిడి శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయని సమాచారం అందడంతో మంగళవారం సాయంత్రం ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, డీఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు ఆస్పత్రిలో తనిఖీలు చేపట్టారు. ఇతర రాష్ట్రాలకు చెందిన అమాయకులను డబ్బులు ఆశ చూపి, ఇతర ప్రాంతాల నుంచి డాక్టర్లను తీసుకొచ్చి కిడ్నీ మార్పిడి చికిత్సల ద్వారా సొమ్ము చేసుకుంటున్నారు. ఓ కిడ్నీకి రూ. 50 లక్షల వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై సమాచారం అందడంతో వైద్యారోగ్య శాఖ అధికారులు ఆస్పత్రికి చేరుకుని పోలీసుల సహకారంతో తనిఖీలు నిర్వహించారు. అలకనంద ఆస్పత్రిలో తమిళనాడుకు చెందిన ఇద్దరు, కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఇద్దరికి కిడ్నీ మార్పిడి చేసినట్లు పోలీసులు గుర్తించారు. తమిళనాడుకు చెందిన ఇద్దరు మహిళలు కిడ్నీలు ఇవ్వగా.. వాటిని కర్ణాటకకు చెందిన ఇద్దరు రోగులకు అమర్చినట్లు దర్యాప్తులో తేల్చారు. కిడ్నీ దాతలతోపాటు ఇద్దరు రోగులను, 4 అంబులెన్స్ లను సికింద్రాబాద్ ఆస్పత్రికి తరలించారు పోలీసులు. ఆరు నెలల క్రితమే అలకనంద ఆస్పత్రి ప్రారంభమైందని, ఇద్దరు వైద్యులతో చిన్న చిన్న ఆపరేషన్లకు మాత్రమే అనుమతి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇటీవలే ఇద్దరికి కిడ్నీ మార్పిడి జరగడంతో రోగులు అనారోగ్యానికి గురికాకుండా ముందు జాగ్రత్త చర్యగా సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు వెల్లడించారు. ఆస్పత్రి ఎండీ సుమంత్ చారీ, ఆస్పత్రి సిబ్బందిని అరెస్ట్ చేసినట్లు సరూర్ నగర్ పోలీసులు తెలిపారు. కాగా, తాజా కిడ్నీ మార్పిడి ఆపరేషన్లను హైదరాబాద్ యూరాలజిస్టులే చేసినట్లు తెలిసింది. మరోవైపు, అలకనంద ఆస్పత్రి వ్యవహారంపై వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆరా తీశారు. ఇలాంటి చర్యలు పాల్పడినవారిని కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. అనుమతులు లేకుండా ఆస్పత్రులు నిర్వహించిన, ఆపరేషన్లు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బురిడీ మాస్టర్ బుర్హానుద్దీన్ అరెస్ట్

(1వపేజీ తరువాయి)గుర్తించారు. ఆ కేసులో అరెస్టై జైలుకు కూడా వెళ్లాడు. ఏపీ మాజీ మంత్రి తనయుడిని హనీ ట్రాప్ చేసి లక్షల రూపాయలు వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈడీ కేసులో ఓ ఐఏఎస్ అధికారిని కూడా బ్లాక్ మెయిల్ చేసినట్లు ఆరోపణలు ఉన్నట్లు చెప్పారు.
నిందితుడిపై ఝార్కండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోనూ పలు కేసులు నమోదయ్యాయని తెలిపారు. పోలీసులు అతనిపై రౌడీషీట్ కూడా తెరిచారు. తాజాగా, తొమ్మిది మందితో కలిసి హాకీ స్టిక్స్, ఇనుపరాడ్లు పట్టుకొని తిరుగుతూ స్థలం కబ్జాకు ప్రయత్నించాడని ఓ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో బుర్హనుద్దీన్‌ను అరెస్ట్ చేశారు.

# పద్మారావు గౌడ్‌కు గుండెపోటు

(1వపేజీ తరువాయి)ఉందని, పూర్తిగా కోలుకున్నారని వైద్యులు తెలియజేయడంతో వారంతా ఊపిరిపీల్చుకున్నారు. మరోవైపు, పద్మారావు గౌడ్ ఇవాళ రాత్రికి సికింద్రాబాద్‌కు తిరిగి వస్తారని తెలియడంతో ఆయన అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు పద్మారావు ఇంటికి చేరుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ పెద్దలు కూడా పద్మారావు గౌడ్ ఆరోగ్యంపై ఆరా తీసినట్లు తెలిసింది.

# రాకెట్ తయారీ కంపెనీతో కీలక ఒప్పందం

(1వపేజీ తరువాయి)కంపెనీ దాదాపు రూ. 500 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. స్కైరూట్ ఏరో స్పేస్ తెలంగాణలో పెట్టుబడులు పెట్టాడానికి ముందుకు రావడంపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ కు చెందిన సంస్థ అత్యాధునిక సాంకేతిక రంగంలో విజయం సాధించటం గర్వంగా ఉందన్నారు. తెలంగాణకు చెందిన యువకులు ప్రపంచంలోనే అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించటంతో పాటు, రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వచ్చినందుకు అభినందించారు.
**సీఎం రేవంత్ రెండో రోజు షెడ్యూల్..ఆ కంపెనీ సీఈఓలతో భేటీ..!!"**
స్కైరూట్ కంపెనీతో ప్రభుత్వ భాగస్వామ్యం అంతరిక్ష రంగంపై తమ వ్యూహాత్మక దృష్టిని చాటిచెపుతుందని అన్నారు. త్వరలోనే హైదరాబాద్ ప్రైవేట్ రంగ అంతరిక్ష కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం మాకు సంతోషంగా ఉందని స్కై రూట్ కో ఫౌండర్ పవన్ కుమార్ చందన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్, హైదరాబాద్ రైజింగ్ లక్ష్య సాధనలో భాగం పంచుకుంటామని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# ఈటల రాజేందర్‌పై కేసు నమోదు


(1వపేజీ తరువాయి)పార్టీ పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయారు. పేదల భూములు ఆక్రమించుకుంటున్న ఓ రియల్ ఎస్టేట్ బ్రోకర్‌పై చేయి చేసుకున్నారు. మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ఈ ఘటన చోటు చేసుకుంది. మున్సిపాలిటీలోని ఏకశిలానగర్‌లో మంగళవారం ఈటల రాజేందర్ పర్యటించారు. "రియల్ ఎస్టేట్ బ్రోకర్ చెంప ఛెల్లుమనిపించిన ఈటల రాజేందర్" బాధితుల ఫిర్యాదుతో రియల్ ఎస్టేట్ బ్రోకర్‌పై ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సదరు వ్యక్తిపై ఆయన చేయిచేసుకున్నారు. దీంతో అక్కడే ఉన్న ఈటల అనుచరులు అతడ్ని చితకబాదారు. పేదలైన ఇంటి స్థలాల యజమానులను ఇబ్బంది పెడుతున్నారంటూ మండిపడ్డారు. తాను తన 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎవరిపైనా చేయి చేసుకోలేదని ఈటల రాజేందర్ తెలిపారు. కానీ, ఈ రోజు పేదలకు న్యాయం కోసం చేయి చేసుకోవాల్సి వచ్చిందన్నారు. పేదలు కొనుక్కున్న జాగాకు బీజేపీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. కొందరు అధికారులు బ్రోకర్లకు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. భూములు కొనుకున్న పేదల సమస్యలపై జిల్లా కలెక్టర్, సీపీతో మాట్లాడినట్లు ఈటల తెలిపారు.

# చిలుకూరు ఆలయంలో ప్రియాంక చోప్రా

**హైదరాబాద్-నవభూమి:** చిలుకూరు ఆలయంలో ప్రియాంక చోప్రా..పూజలు చేశారు.హైదరాబాద్ నగర శివారులోని చిలుకూరు బాలాజీ ఆలయాన్ని సందర్శించారు. బాలాజీ ఆశీస్సులతో కొత్త ప్రయాణం మొదలు పెడుతున్నట్లు తెలిపారు. ఆలయంలో దిగిన పలు ఫొటోలను సోషల్ మీడియా వేదికగా ప్రియాంక చొప్రా పంచుకున్నారు. భగవంతుడి దయ అనంతరం అని వ్యాఖ్యానించారు. అష్టాక్షరి మంత్రం ఓం నమో నారాయణాయ అని క్యాప్షన్‌లో పెట్టారు. మరోవైపు, గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ తేజ్ సతీమణి, అపోలో సంస్థల వైస్ ఛైర్ పర్సన్ ఉపాసనకు కృతజ్ఞతలు తెలియజేస్తూ లవ్ ఎమోజీలు జోడించారు ప్రియాంక చోప్రా. ఇందుకు ఉపాసన స్పందిస్తూ.. 'మీ కొత్త సినిమా మంచి విజయం అందుకోవాలని ఆకాంక్షిస్తున్నా.. శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహం మీకు ఉంటుంది' అని బదులిచ్చారు ఇక, బాలీవుడ్‌లో స్టార్‌గా ఎదిగిన ప్రియాంక చోప్రా.. ఆ తర్వాత హాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తూ బిజీ అయ్యారు. సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తూ ప్రపంచ వ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్నారు. ఈ క్రమంలో అమెరికాకు చెందిన నటుడు నిక్ జోనస్‌ను పెళ్లి చేసుకున్నారు. లాస్‌ఏంజెల్స్ ఉంటున్న ప్రియాంక.. కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ వచ్చారు.

# ట్రంప్ ప్రమాణస్వీకారం.. జో బైడెన్ రియాక్షన్ వైరల్

**వాషింగ్టన్-నవభూమి:** అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణస్వీకారం జనవరి 20న అట్టహాసంగా సాగింది. సతీసమేతంగా మాజీ అధ్యక్షులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అమెరికా వ్యాపారదిగ్గజాలు, వివిధ రంగాల అతిరథ మహారథుల సమక్షంలో ట్రంప్ అమెరికా అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. అయితే, గతేడాది జరిగిన ఎన్నికల్లో ట్రంప్ విజయం అనేక మందిని ఆశ్చర్యపరిచిందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎలక్టోరల్ ఓట్లతో పాటు ప్రజాఓటును కూడా ట్రంప్ గంపగుత్తగా ఎగరేసుకుపోయారు. ట్రంప్ ప్రత్యర్థులకు ఈ ఫలితం ఆశ్చర్యాన్ని మిగిల్చింది . ఈ నేపథ్యంలో ట్రంప్ ప్రమాణ స్వీకారం సందర్భంగా పలు ఆసక్తికర పరిణమాలు సొంతం చేసుకున్నాయి.
ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ సెనెటర్ క్లోబుచార్ తొలుత ఆహుతులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం, ట్రంప్ వేదిక మీదకు వస్తుండగా అక్కడి వారందరూ కరతాళధ్వనులతో శుభాకాంక్షలు తెలిపారు. జో బైడెన్ కూడా చప్పట్లు కొట్టి హర్షం వ్యక్తం చేశారు. ఆ మరుక్షణమే దేవుడిని ప్రార్థించి మళ్లీ యథావిథిగా చప్పట్లో చరిచారు.
అయితే, ట్రంప్ ప్రమాణస్వీకారానికి సరిగ్గా కొన్ని క్షణాల ముందు బైడెన్ ఇలా దేవుడిని ప్రార్థించడంపై నెట్టింట రకరకాల కామెంట్స్ వినపడుతున్నాయి. అనేక మంది వీడియో చూసి పొట్టచెక్కలయ్యేలా నవ్వుకున్నారు. ఇక అమెరికాను నువ్వే కాపాడాలంటూ పైవాడిని బైడెన్ ప్రార్థిస్తున్నట్టు ఉందని కామెంట్ చేశారు. ఇక అమెరికాను దేవుడే కాపాడాలంటూ మరికొందరు అభిప్రాయపడ్డాడు. "జో చేసిందే కరెక్టే.. మనందరం అమెరికా కోసం దేవుడిని ప్రార్థించాలి" అని ఓ వ్యక్తి కామెంట్ చేశారు.ఈ నేపథ్యంలో హిల్లరీ క్లింటర్ రియాక్షన్ కూడా వైరల్‌గా మారింది. ప్రమాణస్వీకారం తరువాత ట్రంప్ తొలిసారిగా ప్రసంగిస్తూ గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరును గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మారుస్తానని గర్వంగా ప్రకటించారు. ఇది విన్న వెంటనే హిల్లరీ క్లింటన్ భళ్లున నవ్వేశారు. కెమెరాలు తమను చూస్తున్నాయన్న తెలిసీ ఆమె నవ్వును ఆపుకోలేకపోయారు.



## మహాకుంభ్‌కు మోదీ.. ఎప్పుడంటే



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంగా ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహిస్తున్న 'మహాకుంభ్'కు కోట్లాదిగా భక్తులు తరలి వస్తున్నారు. జనవరి 13న ప్రారంభమై 45 రోజుల పాటు సాగే మహాకుంభ్ మేళాకు ప్రముఖుల సందడి కొనసాగనుంది. ప్రధాన నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న తేదీన మహాకుంభమేళాలో పాల్గొంటారని విశ్వసనీయ వర్గాల సమాచారం. కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా జనవరి 27న, ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఫిబ్రవరి 1న హాజరుకానున్నారు. షెడ్యూల్ ప్రకారం అమిత్‌షా మహాకుంభ్ మేళాలో పవిత్ర స్నానం, గంగా హారతిలో పాల్గొనడంతో పాటు అధికారులతో కూడా సమావేశమవుతారు. ఆయన పర్యటన సందర్భంగా సెక్యూరిటీ ఏజెన్సీలు కూడా నిఘా ఏర్పాట్లను మరింత విస్తృతం చేశారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఫిబ్రవరి 10న ప్రయాగ్‌రాజ్ వస్తారు. ఈ సందర్భంగా ఆమె సిటీలో జరిగే పలు కార్యక్రమాల్లో కూడా పాల్గొంటారు. ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహాకుంభమేళా ప్రాంతంలో మంగళవారంనాడు దట్టమైన పొగమంచు, చలిగాలులు ఉన్నప్పటికీ భక్తులు లెక్కచేయకుండా పవిత్ర స్నానాలు ఆచరించారు. రాబోయే రోజుల్లో కీలకమైన 4 'షాహి స్నాన్'లు (పవిత్ర స్నానాలు) ఉండటంతో యాత్రికుల తాకిడి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. జనవరి 29న మౌన అమావాశ్య (రెండవ షాహి స్నాన్), ఫిబ్రవరి 3న వసంత పంచమి (మూడో సాహి స్నాన్), ఫిబ్రవరి 12న మాఘ పౌర్ణమి (మూడో షాహి స్నాన్), ఫిబ్రవరి 26 మహా శివరాత్రి (నాలుగో షాహి స్నాన్) ఉన్నాయి.

## కుమారుడి వివాహంపై గౌతమ్ అదానీ



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:** అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ ప్రయోగ్‌రాజ్‌లో జరుగుతున్న 'మహాకుంభ్' లో మంగళవారంనాడు పాల్గొన్నారు. లక్షలాదిగా తరలి వస్తున్న భక్తుల కోసం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ యంత్రాంగం చేసిన అసాధారణ ఏర్పాట్లను ప్రశంసించారు. 'మహాకుంభ్' నిర్వహణను ఒక అధ్యయన అంశంగా మేనేజిమెంట్ ఇన్‌స్టిట్యూట్లు, కార్పొరేట్ సంస్థలు తీసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (%×ూఖజూచీ%)తో కలిసి అదానీ గ్రూప్ 50 లక్షల మందికి ప్రసాద వితరణ చేస్తున్న కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. స్వయంగా తన చేతులతో ప్రసాద వితరణ చేశారు. తన కుమారుడు జీత్ అదానీ వివాహానికి సంబంధించిన వివరాలను కూడా ఈ సందర్భంగా ఆయన మీడియాతో పంచుకున్నారు.

"జీత్ కల్యాణం ఫిబ్రవరి 7న జరుగనుంది. సాధారణ ప్రజలు ఎలా వివాహ వేడుకలు జరుపుకుంటారో అలాగే ఈ వేడుకలు ఉంటాయి. చాలా సింపుల్‌గా సంప్రదాయ పద్ధతిలో వివాహం చేస్తున్నం" అని గౌతమ్ అదానీ తెలిపారు. మహాకుంభ్ మేళాకు లక్షలాది తరలి వస్తున్నందున ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, ముఖ్యంగా పోలీస్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు అవిశ్రాంతంగా చేస్తున్న సేవలు శ్లాఘనీయమని గౌతమ్ అదానీ అన్నారు. మహాకుంభ్ మేళా నిర్వహణను ఒక అధ్యయనంగా మేనేజిమెంట్ ఇన్‌స్టిట్యూట్‌లు, కార్పొరేట్ సంస్థలు తీసుకోవాలని సూచించారు. 27 కోట్ల మందికి పైగా జనాభా ఉన్న ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయని, రాష్ట్రంలో పెట్టుబడులు పెంచేందుకు, రాష్ట్రాభివృద్ధిలో పాలుపంచుకునేందుకు అదానీ గ్రూప్ కట్టుబడి ఉందని చెప్పారు. దీనికి ముందు, అదానీ తన కుటుంబ సభ్యులతో కలిసి త్రివేణి సంగమంలో జరిగిన గంగా హారతి కార్యక్రమం, పూజల్లో పాల్గొన్నారు.

## డేంజరస్ మేనిఫెస్టో.. డేంజరస్ పార్టీ



**న్యూఢిల్లీ-నవభూమి:** అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ రెండు విడతలుగా విడుదల చేసిన సంకల్ప్ పాత్ర ఇటు ఢిల్లీకి, అటు దేశానికి ప్రమాదకరమని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ హెచ్చరించారు. తాము ఉచిత విద్యను అందిస్తుంటే వాళ్లు అధికారంలోకి వస్తే ఉచిత విద్య, ఉచిత విద్యను నిలిపివేస్తారని అన్నారు. నాలుగు రోజుల క్రితం విడుదల చేసిన తొలి సంకల్ప పాత్రలో మొహల్లా క్లినిక్‌లు ఆపేస్తామని ప్రకటించారని మంగళవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ కేజ్రీవాల్ చెప్పారు. బీజేపీకి అధికారం ఇస్తే ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యను సైతం నిలిపివేస్తారని అన్నారు.'ఇవాళ విడుదల చేసిన సంకల్ప్ పాత్రలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను ఆపేస్తామని చెప్పారు. అర్హులైన విద్యార్థులకు మాత్రమే ఉచిత విద్య ఇస్తామంటున్నారు. బీజేపీ చాలా ప్రమాదకరమైన పార్టీ. ఆ పార్టీకి ఓటు వేస్తే మీ బడ్జెట్ తలకిందులవుతుంది. ఇక ఢిల్లీలో మీరు జీవనం సాగించలేరు" అని ఢిల్లీ ప్రజలకు కేజ్రీవాల్ హెచ్చరిక చేశారు. తాము 18 లక్షల మంది పేద విద్యార్థులకు ఢిల్లీలో ఉచిత విద్య అందిస్తున్నామని, బీజేపీ అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్య సహాయం, ఉచిత విద్యుత్ నిలిపివేస్తారని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం 'సంకల్ప్ పాత్ర-2'ను బీజేపీ లోక్‌సభ ఎంపీ అనురాగ్ ఠాకూర్ మంగళవారంనాడు విడుదల చేశారు. ప్రభుత్వ సంస్థల్లో విద్యార్థులకు ఇచిత విద్య, ఆటోరిక్షా డ్రైవర్లు, డొమెస్టిక్ వర్కర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు, బీమా పథకం, ఆప్ హయాంలో జరిగిన అవినీతిపై సిట్ ఏర్పాటుకు మేనిఫెస్టో వాగ్దానం చేసింది. ఇఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు 699 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఫిబ్రవరి 5న ఓటింగ్ జరుగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడతాయి. ఢిల్లీలో 15 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. ఆప్ 2015 అసెంబ్లీ ఎన్నికల్లో 67 సీట్లు, 2020 ఎన్నికల్లో 62 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 8 సీట్లకే పరిమితమైంది.

## అధికారమే లక్ష్యంగా బీజేపీ అడుగులు..


## రెండో మ్యానిఫెస్టోలో బంపర్ ఆఫర్లు..

**న్యూఢిల్లీ-నవభూమి:** కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ పార్టీని ఢిల్లీ పీఠం నుంచి ఎలాగైనా దించాలని బీజేపీ పార్టీ పట్టుదలతో ఉంది. ఆమ్ ఆద్మీ పార్టీ హ్యాట్రిక్ సాధించకుండా నిలువరించడమే లక్ష్యంగా పావులు కదుపుతోంది. పోలింగ్‌కు ఇంకో రెండు వారాల సమయమే మిగిలి ఉండటంతో ఢిల్లీ ఓటర్లను ఆకర్షించేందుకు వరస హామీలు గుప్పిస్తోంది. తాజాగా బీజేపీ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్ రెండో మ్యానిఫెస్టో 'సంకల్ప్ పత్ర'ను ఢిల్లీలో విడుదల చేశారు. ఇందులో విద్యార్థులకు కేజీ టు పీజీ సహా అనేక బంపర్ ఆఫర్లు పొందుపరిచింది భారతీయ జనతా పార్టీ. అభివృద్ధి చెందిన ఢిల్లీ, అభివృద్ధి చెందిన భారతదేశమే తమ పార్టీ లక్ష్యమని బీజేపీ నేత అనురాగ్ ఠాకూర్ అన్నారు.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారీ ఎన్నికల వాగ్దానాలు చేస్తోంది బీజేపీ పార్టీ. మళ్లీ అధికారంలోకి రావాలనే లక్ష్యంతో ఎన్నికల హామీల్లో భాగంగా రెండో మ్యానిఫెస్టోను విడుదల చేసింది. ఈ మ్యానిఫెస్టోలో పూర్తిగా విద్యారంగంపైనే దృష్టిసారించింది. బీజేపీ 'సంకల్ప పత్ర' పార్ట్-2లోని హామీలివే.ఇ

1. కేజీ నుంచి పీజీ వరకూ ప్రభుత్వ సంస్థల్లో ఉచిత విద్య.
2. పోటీ పరీక్షల (యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లేదా స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షలు) కోసం సన్నద్ధమయ్యే ఢిల్లీ యువతకు ఒకేసారి రూ.15000 ఆర్థిక సహాయం.
3. పోటీ పరీక్షలు రాసేఅభ్యర్థులకు 2 ప్రయత్నాల వరకూ ప్రయాణ రుసుము, దరఖాస్తు రుసుము తిరిగి చెల్లింపు.
4. షెడ్యూల్డ్ కులాల వర్గానికి చెందిన విద్యార్థులకు ప్రతి నెలా రూ.1000 స్టైఫండ్.
5. మహిళలకు 6 నెలల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు.
6. పీఎం స్వానిధి యోజన లబ్ధిదారుల సంఖ్యను రెట్టింపు.
7. ఢిల్లీలో ఆటో, టాక్సీ డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు. రూ.10 లక్షల జీవిత బీమా, రూ.5 లక్షల ప్రమాద బీమా. ఆటో, ట్యాక్సీ రాయితీ వాహనాల బీమా. ఆటో డ్రైవర్ల పిల్లల ఉన్నత చదువుల కోసం

# కోవిడ్-19 టీకాతో ఎయిడ్స్ వస్తుందా? ప్రచారం నిజమేనా?




**న్యూఢిల్లీ-నవభూమి:** సరిగ్గా ఐదేళ్ల కిందట చైనాలో మొదలైన కరోనా వైరస్... మహమ్మారిగా మారి ప్రపంచాన్ని సర్వనాశనం చేసింది. దీని కారణంగా ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలిపోయాయి. లక్షల మంది ప్రాణాలు కోల్పోతే.. కొన్ని మిలియన్ల మంది కుటుంబాలను పోగొట్టుకున్నారు. ప్రపంచ మొత్తం ఈ వైరస్‌కు అతలాకుతలమైంది. దీంతో అక్కడ హెచ్‌ఎంపీవీ అనే కొత్త వైరస్ వ్యాప్తి చెందుతుండటంతో మరోసారి చైనా కారణంగా ఇబ్బందులు పడాల్సి వస్తుందేమోనని యావత్తు ప్రపంచం తీవ్ర ఆందోళన చెందుతోంది.

చైనాలో ప్రస్తుతం హ్యూమన్ మెటానుమో వైరస్ విజృంభణతో ప్రపంచం మరోసారి ఆందోళనకు గురువుతోంది. ఐదేళ్ల కిందట వెలుగులోకి వచ్చిన కరోనా మాదిరి ఇంకో మహమ్మారిగా మారుతుందేమోనని భయాలు వ్యక్తవుతున్నాయి. ఇప్పటికే పలు దేశాల్లోకి ఈ వైరస్ ప్రవేశించింది. భారత్‌లోనూ హెచ్‌ఎంపీవీ కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో మరోసారి కరోనా వైరస్ వ్యాప్తి, టీకాల గురించి సోషల్ మీడియాలో తెగ చర్చ జరుగుతోంది. అంతేకాదు, కోవిడ్-19 టీకాలో ఎయిడ్స్ కారక వైరస్‌లు ఉన్నట్టు ప్రచారం చేస్తున్నారు. కరోనా టీకాలో హెచ్‌ఐవీ కూడా ఓ భాగమని ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ రీల్ తెగ వైరల్ అవుతోంది.

ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా వైరస్ నియంత్రణకు రూపొందించిన టీకాల్లో హెచ్‌ఐవీ కారకాలు ఉన్నాయి అంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. రెండు వారాల వ్యవధిలోనే ఈ పోస్ట్‌కు వేలాది లైక్‌లు, లక్షల్లో వ్యూస్ వచ్చాయి.

**ఫ్యాక్ట్**


కోవిడ్ టీకాను హెచ్‌ఐవీ కారక వైరస్ సాయంతో తయారుచేశారనేది తప్పుడు ప్రచారమని ఫస్ట్‌చెక్ టీమ్ నిర్ధారించింది. ఆస్ట్రేలియాకు చెందిన మాలిక్యులర్ వైరాలజిస్ట్ డాక్టర్ కీత్ చాపెల్ ప్రయోగాత్మకంగా 2020లో హెచ్‌ఐవీ ప్రొటీన్ వినియోగించి టీకాను తయారుచేశారు. కానీ, దీని వల్ల హెచ్‌ఐవీ వ్యాప్తి ప్రమాదం ఉందని రుజువు కావడంతో ప్రాథమిక దశ క్లినికల్ ట్రయల్స్ దాటి ఈ టీకా ముందుకెళ్లలేదు. దీన్ని ఇప్పటి వరకూ ఎవరికీ పంపిణీ చేయలేదు.

ఇన్‌స్టాలో దీనిపై రీల్ పోస్ట్ చేసిన వ్యక్తి.. కోవిడ్ టీకాతో హెచ్‌ఐవీ ఎయిడ్స్ బారినపడుతున్నారని ఆరోపించారు. స్పైక్ ప్రోటీన్లు అనేవి కరోనా వైరస్‌తో సహా కొన్ని వైరస్‌ల ఉపరితలంపై కనిపించే నిర్మాణాలు. ఈ స్పైక్‌లు మానవ కణాల్లోకి వైరస్‌లను ప్రవేశించడానికి అనుమతిస్తాయి. కణం లోపలికి వైరస్ చేరినప్పుడు జన్యుమార్పిడి జరిగి అనారోగ్యానికి దారితీస్తుంది. కోవిడ్ -19 విషయంలో స్పైక్ ప్రోటీన్‌ను లక్ష్యంగా చేసుకుని టీకాను రూపొందించారు. వైరస్‌ను ఎలా గుర్తించాలో, ఎలా పోరాడాలో మన రోగనిరోధక వ్యవస్థకు ఈ టీకా నేర్పుతుంది.'వైరస్ మానవ కణాల్లోకి చేరే ముందు కరోనావైరస్ స్పైక్ ప్రోటీన్ ఆకారం అత్యంత రక్షిత యాంటీబాడీ ప్రతిస్పందనను ప్రేరేపిస్తుంది' అని రీల్‌లో తెలిపాడు. గతంలో కోవిడ్-19 గురించి కుట్ర సిద్ధాంతాలకు తెరపైకి తెచ్చిన డాక్టర్ రిచర్డ్ ఎం ఫ్లెమింగ్ అనే వ్యక్తి ఫుటేజ్‌తో ఈ రీల్ ముగుస్తుంది. స్పైక్ ప్రోటీన్‌ను క్లాంప్ మాదిరిగా అడ్డుకోడానికి హెచ్‌ఐవీ ప్రొటీన్‌ను ప్రొఫెసర్ కీత్ చాపెల్ వినియోగించారు. ఇది చాలా సంక్లిష్టమైన ప్రక్రియ. ఒకవేళ అదే జరిగితే టీకా తీసుకున్న ప్రతిఒక్కరి రక్తంలోనూ హెచ్‌ఐవీ ప్రొటీన్ కనిపిస్తుంది.

సంబంధం లేని కంటెంట్‌తో తప్పుదారి పట్టించేలా వీడియో ఉందని ఫస్ట్ చెక్ టీమ్ నిర్ధారణకు వచ్చింది. మొదటి దశ ట్రయల్స్‌లోనే ఈ టీకా నిలిచిపోయింది. టీకా అభివృద్ధికి సంబంధం లేని బయోవెపన్‌గా కోవిడ్-19 గురించి ఆధారాలు లేని సిద్ధాంతాన్ని ప్రచారం చేసింది. రివర్స్ ఇమేజ్ ఆధారంగా విశ్లేషించగా.. జూన్ 2021లో 'ఆరిజన్ స్పెషల్: ది వ్యాక్సిన్' అనే శీర్షికతో ప్రపంచ శాస్త్రవేత్తల బృందం కోవిడ -19 టీకా అభివృద్ధికి చేసిన ప్రయత్నాలను వివరించే బీబీసీ వీడియో ఫుటేజ్ ఫస్ట్ ఫ్యాక్ట్ గుర్తించింది.

# అందంగా ఉండటమే ఆమె తప్పా..





**ప్రయాగ్‌రాజ్-నవభూమి:** మహా కుంభమేళాలో మోనాలిసా అనే యువతి ఇప్పుడు ఓవర్‌నైట్ స్టార్ అయిపోయింది. సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా మోనాలిసా వీడియోలు, ఫోటోలే దర్శనం ఇస్తున్నాయి. యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, మీడియా ప్రతినిధులు.. మోనాలిసాను ఎక్కడ కనపడితే అక్కడే ఆపేసి ఇంటర్వ్యూలు చేస్తున్నారు. ఇక మహా కుంభమేళాకు వచ్చిన భక్తులు కూడా ఆమెతో ఫోటోలు దిగేందుకు ఎగబడుతున్నారు. దీంతో మోనాలిసా తీవ్ర ఇబ్బందులు పడుతోంది. ప్రజలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, మీడియా ప్రతినిధులు అంతా ఆమె వెంట పడుతుండటంతో మోనాలిసా మొహం చాటేసుకుని వెళ్తోంది. ఇక ఆమెకు మరింత ఒత్తిడి రావడంతో వారిపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తోంది. ఏ విషయంలోనైనా అతి అనర్థానికి దారితీస్తుంది. సోషల్ మీడియా వచ్చిన తర్వాత.. ఇలాంటి "అతి" గాళ్లు ఎక్కువైపోయారు. కనిపించిన ప్రతీ దాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ.. లైక్‌లు, షేర్లు, సబ్‌స్క్రైబ్‌లు, కామెంట్ల కోసం.. ఎలాంటి పనిచేయడానికైనా వెనుకాడటం లేదు. ప్రమాదరకర స్టంట్లు చేసి ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్న ఘటనలు మనం కళ్లారా చూస్తూనే ఉన్నాం. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియా వచ్చిన తర్వాత ఒక్క రోజులోనే స్టార్లుగా మారిన వారు ఎంతో మంది ఉన్నారు. కొందరు తమ టాలెంట్‌తో ఓవర్‌నైట్ స్టార్లుగా మారుతుండగా.. మరికొందరు తమ అందంతో నెటిజన్లను కట్టిపడేస్తున్నారు. ఇలా అందంతో ప్రపంచాన్ని తమవైపు చూసేలా చేసింది.. మోనాలిసా. ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా జరుగుతోంది. ఈనెల 13వ తేదీన ప్రారంభం అయిన మహా కుంభమేళా ఫిబ్రవరి 26వ తేదీ వరకు 45 రోజులపాటు సాగనుంది. ఇందుకోసం కోట్లాది మంది భక్తులు, సాధువులు ఇప్పుడు ప్రయాగ్‌రాజ్ గంగా, యమునా, సరస్వతి నదుల త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు చేస్తున్నారు. ఇవన్నీ ఒక ఎత్తు అయితే.. ఇటీవల సోషల్ మీడియాలో మోనాలిసా అనే యువతి.. మహా కుంభమేళాలో తళుక్కున మెరిసింది.

# రిపబ్లిక్ డే పరేడ్‌కు వెళ్తున్నారా? ముందుగానే సీటు బుక్‌చేసుకోవచ్చు.. ధర ఎంతంటే?



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన మూడున్నర ఏళ్ల తర్వాత జనవరి 26, 1950 నుంచి బ్రిటీష్ కాలంనాటి భారత ప్రభుత్వ చట్టం -1935 రద్దయ్యింది. ఆ రోజునే భారత్ సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శనికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటుచేశారు. అమెరికా సహా అనేక దేశాల రాజ్యాంగాలను పరిశీలించిన అనంతరం మన రాజ్యాంగాన్ని రూపొందించారు. రెండు శతాబ్దాలకుపైగా కొనసాగిన బ్రిటిషర్ల పాలన ముగిసి.. 1947 ఆగస్టు 15న భారతావనికి స్వాతంత్రం సిద్ధించింది. అనంతరం గణతంత్ర దేశంగా 1950 జనవరి 26న భారత్ అవతరించింది. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన ఈ రోజునే రిపబ్లిక్ డే జరుపుకుంటాం. భిన్నత్వంలో ఏకత్వం, ప్రజాస్వామ్య విలువలకు ప్రతీకగా గణతంత్ర దినోత్సవాన్ని ఏటా నిర్వహిస్తుంటాం. న్యూఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో అంగరంగ వైభవంగా జరిగే ఈ వేడుకలు భారత సంస్కృతి, సంప్రదాయాలు, దేశం సాధించిన విజయాలను చాటిచెబుతాయి. ప్రతి సంవత్సరం ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విదేశీ నేత హాజరవుతారు. త్రివిధ దళాలు విన్యాసాలు, కళాకారులు ప్రదర్శనలు చూసేందుకు రెండు కళ్లు సరిపడవంటే అతిశయోక్తి కాదు. ఈ వేడుకలను తిలకించేందుకు లక్షల మంది తరలివస్తారు. కర్తవ్యపథ్ వేడుకలకు ముందుగా టిక్కెట్లు తీసుకునే సందర్శకులను మాత్రమే అనుమతిస్తారు. ప్రస్తుత ఏడాది వేడుకల కోసం టిక్కెట్‌లను ముందుగానే ఆఫ్‌లైన్ లేదా ఆన్‌లైన్‌లోనూ బుక్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో రక్షణ శాఖకు చెందిన వెబ్‌సైట్ లోనూ.. అమాత్రన్ మొబైల్ యాప్‌లోనూ బుక్ చేసుకోవాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ఒకవేళ ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు తీసుకుంటే నిర్దేశిత కౌంటర్లలో వాటిని కొనుగోలు చేయాల్సి ఉంటుంది. సేన భవన్, శాస్త్రి భవన్, జంతర్ మంతర్, ప్రగతి మైదాన్, రాజీవ్ చౌక్ మెట్రో స్టేషన్ వంటి కేంద్రాల్లో టిక్కెట్లను విక్రయిస్తున్నారు. జనవరి 25 వరకు సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు.. ఆదివారాలు, సెలవు రోజుల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కౌంటర్లు తెరిచి ఉంటాయి.

ఈ టిక్కెట్ ధరలను మొత్తం మూడు కేటగిరీలుగా విభజించారు. రిజర్వ్‌డ్ సీట్లు ధర రూ.500, అన్-రిజర్వ్‌డ్ టిక్కెట్ ధర రూ.100, పరిమితి వీక్షణ ఉండే అన్-రిజర్వ్ టిక్కెట్ ధర రూ.20గా నిర్దేశించారు. టిక్కెట్ల సంఖ్యపై పరిమితులు ఉండటంతో రోజుకు నిర్దేశించి సంఖ్యలోనే మాత్రమే విక్రయిస్తారు. పరేడ్‌కు వెళ్లేందుకు ఆసక్తి ఉన్నవారు వీటిని బుక్ చేసుకోవాలని అధికారులు తెలిపారు.

# అమెరికా నూతన అధ్యక్షుడికి సూరత్ వ్యాపారుల అరుదైన బహుమతి.. ట్రంప్ ముఖాన్ని వజ్రంపై చెక్కి మరీ!



**న్యూఢిల్లీ-నవభూమి:** అగ్రరాజ్యం అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ సోమవారం రోజే పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈక్రమంలోనే ఆయనకు అనేక బహుమతులు పంపుతూ.. అతడిపై తమకున్న ప్రేమను వ్యక్త పరుస్తున్నారు ప్రజలతో పాటు ఆయన అభిమానులు. అయితే భారత దేశానికి చెందిన పలువురు వజ్రాల వ్యాపారుల సైతం.. ట్రంప్ కోసం అరుదైన బహుమతిని తయారు చేశారు. ముఖ్యంగా 4.5 క్యారెట్ల వజ్రంపై అతడి ముఖాన్ని చెక్కి మరీ ఆయనకు అందించేందుకు సిద్ధం అయ్యారు. ఆ పూర్తి వివరాలు మీకోసం. అమెరికా నూతన అధ్యక్షుడికి సూరత్ వ్యాపారుల అరుదైన బహుమతి.. ట్రంప్ ముఖాన్ని వజ్రంపై చెక్కి మరీ! గతేడాది సెప్టెంబర్ నెలలో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్.. జనవరి 20వ తేదీన అమెరికా 47వ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనేక మంది ట్రంప్‌నకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. అయితే భారత దేశానికి చెందిన ఓ వజ్రాల వ్యాపారి మాత్రం.. అరుదైన బహుమతిని అతడికి అందించేందుకు సిద్ధం అయ్యారు. ఏకంగా వజ్రంపైనే ట్రంప్ ముఖాన్ని చెక్కి.. ఆయనకు పంపబోతున్నారు. అయితే ఈ డైమండ్ ఎంత బరువు ఉంటుంది, దాని విలువ ఎంత అనే విషయాల గురించి మనం ఇప్పుడు తెలుసుకుందాం. గుజరాత్‌లోని సూరత్‌కు చెందిన గ్రీన్ ల్యాబ్ డైమండ్స్ సంస్థ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కోసం ఓ అద్భుతమైన బహుమతిని తయారు చేసింది. ముఖ్యంగా మూడు నెలల కష్టపడి మరీ 4.5 క్యారెట్ల వజ్రంపై ట్రంప్ ముఖాన్ని చెక్కింది. దీని విలుల రూ.8,50,000 వరకు ఉంటుందని అంచనా. కృత్రిమంగా ఈ వజ్రాన్ని తయారు చేయడానికి దాదాపు 90 రోజుల సమయం పట్టగా.. వజ్రాన్ని పెంచడం, కత్తిరించడం, పాలిష్ చేయడం వంటి ఎన్నో పనులను చేశామని తయారీదారులు వివరిస్తున్నారు. ముఖ్యంగా సూరత్‌కు చెందిన ఐదుగురు అనుభవజ్ఞులైన నగర వ్యాపారులు ఈ వజ్రంపై డొనాల్డ్ ట్రంప్ ముఖాన్ని చెక్కినట్లు ఆ సంస్థ యజమాని స్మిత్ పటేల్ వెల్లడించారు. అలాగే దీన్ని అమెరికా నూతన అధ్యక్షుడిగా బహుమతిగా అందజేస్తామని కూడా వివరించారు. సూరత్ ప్రపంచ వ్యాప్తంగా డైమండ్ కటింగ్ మరియు పాలిషింగ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందింది. అయితే ప్రయోగ శాలల్లో పెంచిన వజ్రాలకు కూడా డిమాండ్ ఎక్కువ కావడంతో.. సూరత్‌లో వజ్రాల పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు భారత ప్రభుత్వం పెద్ద ఎత్తునే చర్యలు చేపట్టింది.

ఈక్రమంలోనే సూరత్ వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ.. అక్కడి వ్యాపారులతో మాట్లాడారు. అక్కడే ప్రధాని మోదీకి గ్రీన్ ల్యాబ్ డైమండ్స్ సంస్థ యజమాని స్మిత్ పటేల్ పరిచయం అయ్యారు. అప్పటి నుంచి వీరిద్దరి మధ్య స్నేహం కొనసాగుతోంది. అయితే గతంలో మోదీ.. అమెరికా మాజీ అధ్యక్షుడు జోబైడెన్, జిల్ బైడెన్‌లకు బహుమతిగా ఇచ్చిన 7.5 క్యారెట్ల వజ్రాన్ని కూడా ఈ కంపెనీయే తయారు చేసింది.

## పొలాల్లోనే వదిలేశారు..



**కంప్లి(బెంగళూరు):-నవభూమి:** టమోటా రైతులకు కష్టాలు కన్నీళ్లు పెట్టిస్తున్నాయి. మార్కెట్లో ధరలు లేకపోవడంతో రైతులు పంటలు కోసేందుకు కూడా వెనకాడుతున్నారు. కాయలను తెంచడానికి కూలీలకు అయ్యే ఖర్చు కూడా తిరిగి రాదని పొలాల్లోనే పంటను వదిలేసున్నాడు. మార్కెట్లో టమోటా ధర కిలో రూ.5 మాత్రమే పలుకుతుండంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. పంటను కోసే కూలీలకు రోజుకు రూ.350 ఇవ్వాల్సి వస్తుండటంతో రైతులు పంటను పొలంలోనే వదిలేస్తున్నారు. దేవసముద్రం క్రాస్(వద్ద రైతు తనకున్న రెండు ఎకరాలలో టమోటా పంట సాగుచేశారు. పంట పుష్కలంగా వచ్చింది. తెగుళ్లు సోకడంతో ఈ సారి మందుల కోసం కూడా అధికంగా ఖర్చు చేశానని రైతు తెలిపారు. ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు ఖర్చు చేశామన్నారు. పిచికారి మందులు, రసాయనిక మందులు, కూలీలకు అధికంగా ఖర్చయ్యిందన్నారు. మంచిగా పంట పండిందని ఈ సారి లాభాలు వస్తాయనుకునే సమయంలో ఒక్కసారిగా మార్కెట్లో ధరలు తగ్గుముఖం పట్టడంతో ఈ పంటలో కూడా నష్టాలే చవి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. కనీసం పెట్టిన పెట్టుబడి కూడా వెనక్కు రాని పరిస్థితి నెలకొంది. ఇతర పంటలతోపాటు టమోటా పంట కూడా ఈసారి కష్టాలను మిగిల్చిందని అందుకే పొలాల్లోనే వదిలేసినట్లు తెలిపారు.

## ఆ ఎయిర్‌పోర్టుపై ప్రభుత్వానిది కపటనాటకం..

**చెన్నై:నవభూమి:** పచ్చటి పొలాలతో కళకళలాడుతున్న పరందూరు సహా 13 గ్రామాల రైతులకు అండగా ఉండాల్సిన రాష్ట్ర ప్రభుత్వం.. ఎవరినో సంతృప్తి పరిచేందుకు విమానాశ్రయ ప్రాజెక్టు అమలు చేయడానికి ప్రయత్నిస్తోందని 'తమిళగ వెట్రి కళగం' నేత, నటుడు విజయ్ ధ్వజమెత్తారు. సోమవారం మధ్యాహ్నం పరందూరు ఎయిర్‌పోర్టు ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ 900 రోజులకు పైగా ఆందోళనలు చేస్తున్న పరందూరు, ఏకనాపురం సహా 13 గ్రామాల ప్రజలు, రైతులనుద్దేశించి ఆయన ప్రచార వ్యాన్‌పై నుంచి ఉద్వేగంగా ప్రసగించారు.

విక్రవాండిలో పార్టీ మహానాడు తర్వాత ఆయన తొలిసారిగా తన రాజకీయ ప్రచారయాత్రకు పరందూరు నుంచి శ్రీకారం చుట్టారు. పరందూరులోని ఓ కల్యాణమండపం వద్ద గ్రామస్థులు, రైతులు, మహిళలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ కొత్త విమానాశ్రయం ఏర్పాటుకు తాను వ్యతిరేకం కాదని, పంటపొలాలు, చెరువులు, వాగులతో సస్యశ్యామలంగా ఉన్న పరందూరు పరిసర ప్రాంతాలకు బదులు మరో చోట ఈ విమానాశ్రయాన్ని నిర్మిస్తే బాగుంటుందన్నారు. 900 రోజులకు పైగా పరందూరు పరిసర గ్రామాల ప్రజలు చేస్తున్న ఆందోళనలపై రాహుల్ అనే బాలుడి ప్రసంగం వీడియో చూసిన తర్వాత ఇక్కడికి వచ్చి ఆందోళనకారులను కలుసుకోవాలని నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. పరందూరు సహా 13 గ్రామాలకు చెందిన అన్నదాతలకు తాను అండగా ఉంటానని, ఈ విమానాశ్రయ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ న్యాయపోరాటం చేసేందుకు కూడా తాను సిద్ధమేనన్నారు. తాను అన్నదాతల పాదాలకు నమస్కరించి తన రాజకీయ ప్రచార యాత్రను ప్రారంభిస్తున్నానని వెల్లడించారు. పార్టీ తొలి మహానాడులో పర్యావరణాన్ని కాపాడేందుకు పాటుపడతామని, వ్యవసాయ భూములను కాపాడతామని ప్రత్యేక తీర్మానాలు చేసిన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎయిర్‌పోర్ట్ నిర్మించి ఈ గ్రామాలను ఎడారిగా మార్చటమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ఉన్నట్టు కనిపిస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తానొక ముఖ్యమైన విషయాన్ని చెప్పదలచుకున్నానని, తాను అభివృద్ధి పథకాలకు వ్యతిరేకిని కానని, ఆ అభివృద్ధి పథకాలను ప్రజలకు ఎలాంటి నష్టం కలుగని ప్రాంతాల్లో చేపట్టాలన్నదే అతన అభిమతమన్నారు. రాజధాని నగరం చెన్నై సహా పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలకే వరద పరిస్థితులు కలగటానికి నీటి వనరుల దురాక్రమణే కారణమని నిపుణులు చెబుతున్నారని, కనుక పొలాలను, కర్షకజీవులను కాపాడేందుకే వచ్చానని చెప్పారు. టంగ్‌స్టన్ తవ్వకాల ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం. .ఈ విమానాశ్రయ ప్రాజెక్టుకు మద్దతుగా ఉండటం గర్హనీయమన్నారు.ఇ

ఆందోళనకారుల్లో ఉరకలేసిన ఉత్సాహం...టీవీకే నేత విజయ్ రాకతో పరందూరు, ఏకనాపురం తదితర గ్రామాలకు చెందిన ఉద్యమకారుల్లో ఉత్సాహం నెలకొంది. ప్రచార వ్యాన్‌పై నిలిచి పార్టీ జెండా పట్టుకుని వస్తున్న విజయ్‌కు రైతులు, గ్రామస్థులు, మహిళలు జేజేలు పలికారు. విజయ్ రోడ్‌షోలో పాల్గొనే నిమిత్తం అక్కడి కల్యాణమండపానికి వచ్చిన పరందూరు, ఏకనాపురం తదితర 13 గ్రామాల వారిని పోలీసులు ఆధార్‌కార్డులను పరిశీలించిన మీదటే అనుమతించారు.



## అది మార్ఫింగ్ ఫొటోనే.. ప్రభాకరన్‌తో సీమాన్ ఫొటోపై డైరెక్టర్ శంగగిరి

ఇచెన్నై: నామ్ తమిళర్ కట్చి నేత, సినీ దర్శకుడు సీమాన్( ఎల్టీటీఈ నేత వేలుపిల్లై ప్రభాకరన్(తో ఉన్న పాత ఫొటో మార్ఫింగ్‌దని 'వెంగాయం' సినీ దర్శకుడు శంగగిరి రాజ్‌కుమార్ ఆరోపించారు. ప్రభాకరన్‌తో సీమాన్ ఉన్న ఫొటో ఎడిట్ చేసింది తానేననంటూ బాంబు పేల్చారు. ఈ మేరకు శంగరిరి రాజ్‌కుమార్ తన ఎక్స్‌పేజీలో ఓ ప్రకటన విడుదల చేశారు. వాస్తవంగా 'ఈయన (సీమాన్) ఆయనను (ప్రభాకరన్‌ను) కలుసుకోలేదని, ఇలా ఎందుకు చెబుతున్నానంటే ఈ ఫొటో ఎడిట్ చేసి ఇచ్చింది తానేనని పేర్కొన్నారు.ఆ ఫొటో గురించి మీడియాతో ఆయన ప్రస్తావిస్తూ తొలినాళ్లలో తాను ఓ ప్రైవేటు టీవీ ఛానెల్(లో పనిచేస్తుండేవాడినని, ఆ ఛానెల్‌లోనే సీమాన్ స్నేహితుడు కూడా పనిచేస్తుండేవాడని, ఓ రోజు ఆయన ప్రభాకరన్‌తో దర్శకుడు మహేంద్రన్ తదితరులు కలిసి తీసుకున్న ఫొటోలు ఉన్న డీవీడీ, సీమాన్ ఫొటో ఇచ్చారని తెలిపారు. డీవీడీలోని ప్రభాకరన్ ఫొటోలను ఉపయోగించిన ఆయన పక్కనే సీమాన్ నిలిచిఉన్నట్లు ఓ ఫొటోను తయారు చేసి ఎడిట్ చేసి ఇవ్వమని చెప్పారని, ఆ ప్రకారమే తాను ఫొటో చేసి ఇచ్చానని శంగగిరి రాజ్‌కుమార్ తెలిపారు.ఆ ఫొటోని గమనిస్తే సీమాన్ వెనుక నీడ ఉంటుందని, అయితే ప్రభాకరన్ వెనుక నీడ ఉంచేందుకు మరచిపోయానని చెప్పారు. కొద్ది రోజుల తర్వాత ఆ ఫొటోను ఏం చేశారని సీమాన్ స్నేహితుడిని అడిగినప్పుడు ఆ ఫొటో వల్లే రాష్ట్రంలో కొత్త రాజకీయ నాయకుడు (సీమాన్) పుట్టుకొచ్చాడని తనకు చెప్పాడన్నారు. శంగగిరి రాజ్‌కుమార్ చేసిన ఈ ఆరోపణలను నామ్ తమిళర్ కట్చి తీవ్రంగా ఖండించింది. ఆ పార్టీ ప్రముఖుడు సాట్టై దురైమురుగన్ తన ఎక్స్ పేజీలో ఓ ప్రకటన చేస్తూ ఆ ఫొటోను నకిలీదని చెబుతున్న శంగగిరి రాజ్‌కుమార్



## 'చెత్త' రాజకీయాలు !

అమెరికా అధ్యక్షునిగా డోనాల్డ్ ట్రంప్ రెండవసారి ప్రమాణ స్వీకారం చేసే సమయంలో కార్మికవర్గాన్ని ఆకర్షించబోయే శకటం ఒకటి ఇప్పుడు వార్తాంశం అయ్యింది. అది చెత్త సేకరించే వాహనం. చెత్త వాహనానికీ, దేశాధ్యక్షుని ప్రమాణ స్వీకారోత్సవానికీ మధ్య విడదీయరాని ఎన్నికల ప్రచార బంధమే పెనవేసుకుని ఉంది. దేశాధ్యక్షుడు జో బైడెన్ ఎన్నికల ప్రచార సమయంలో ట్రంప్‌ని, ఆయన మద్దతుదారులనీ తక్కువ చేసి చూపే ఉద్దేశంతో అంతా 'చెత్త' అని అభివర్ణించారు. ట్రంప్‌ని తక్కువ చేయాలని చూసిన బైడెన్ వ్యూహం బెడిసికొట్టింది. చెత్త అనే మాటని పట్టుకుని, ట్రంప్ వెంటనే చెత్త సేకరించే ఓ వాహనాన్ని నడుపుతూ తన ఎన్నికల ప్రచారానికి వినూతన ఒరవడి పెట్టారు. ఈ దృశ్యం కార్మిక వర్గాన్ని బాగా ఆకట్టుకుంది. ముఖ్యంగా మిషిగన్, పెన్సిల్వేనియాలో చెత్త నినాదం బ్రహ్మాండంగా పేలింది. ట్రంప్ విజయంలో ఈ రెండూ చాలా కీలకం. ఇప్పుడు ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆనాడు ఆయన నడిపిన చెత్త వాహనం డిట్రాయిట్ నుంచి వస్తోంది.సరే, మరి మూడు రోజులలో గృహోన్ముఖం పట్టవలసిన అధ్యక్షుడు జో బైడెన్ నిజంగానే కొన్ని చెత్త మాటలు మాట్లాడారు. పోటీలో కొనసాగినట్టయితే తానే తప్పక విజేతగా నిలిచేవాడినన్నది ఆయన తాజాగా చేసిన ప్రకటన! ఇది ఎవ్వరూ ఊహించనిది! హర్షించనిదీ! చింత చచ్చినా పులుపు చావలేదంటే ఇదే మరి. అవతల కాలిఫోర్నియా కార్చిచ్చుకు తగలబడుతుంటే ఈ పిచ్చి ప్రేలాపన ఏమిటో?! ఈ పైత్యానికి కొనసాగింపుగా డెమొక్రటిక్ పార్టీలో సమైక్యతను కాపాడడానికే పెద్దలు చెప్పడంతో తాను పోటీ నుంచి తప్పుకున్నట్టు బైడెన్ మరో ప్రకటన చేశారు. ఇంతకీ ఎవరా పెద్దలు? ఆ పెద్దలు నడిపిన చెత్త రాజకీయం ఏమిటి? తమకోసం ఏమీ చేయలేదని నల్లవారి శాపనార్థాలు మూటకట్టుకున్న ఒబామా ఒక పెద్ద అయితే, ఈ రోజు కాకపోతే రేపైనా తన జీవిత సహచరిణి అమెరికా అధ్యక్షురాలు కాకపోతుందా అని ఆశగా ఎదురుచూసిన బిల్ క్లింటన్ మరో పెద్ద! నిజమే, ఈ పెద్దలు అతిగా జోక్యం చేసుకోకపోతే ఆ పార్టీకి ఇన్ని కష్టాలు ఉండేవి కావేమో! ఇప్పుడే కాదు, గతంలో కూడా ఈ పెద్దలు తమ పెద్దరికాన్ని పార్టీ మీద రుద్ది, పార్టీ మనుగడని బలహీనపరిచారు. వర్తమాన రాజకీయ చిత్రాన్నే ఉదాహరణగా తీసుకుంటే పార్టీ అభ్యర్థిగా జో బైడెన్‌ను ఎంపిక చేయడానికి ముందు ఆయనతో పోటీ పడిన వ్యక్తి బెర్నీ సాండర్స్. కార్మిక వర్గంలో మంచి పట్టున్న నాయకుడు. బెర్నీ ఎక్కడకు వెళ్లినా మావాడు మంచివాడు అనే పేరు సంపాదించుకున్నాడు. విద్యార్థి దశలో ఉద్యమాలలో పాల్గొని, ఆ తర్వాత కార్మిక వర్గంతో మమేకమై కార్మిక వర్గ పక్షపాతిగా పేరు తెచ్చుకున్నాడు. వెర్మాంట్ సెనెటర్‌గా కూడా మంచి పేరు తెచ్చుకున్నాడు. 2016లో హిల్లరీ క్లింటన్‌పై, మళ్లీ 2020లో జో బైడెన్‌పై అమెరికా అధ్యక్ష పదవికి తలపడ్డారు. అన్ని విధాలా డెమొక్రటిక్ పార్టీకి ఉజ్వలమైన భవిష్యత్తుకు బంగారుబాట వేయగలిగిన సాండర్స్‌ను ఈ రెండు సందర్భాలలోనూ ఒబామా, క్లింటన్ ద్వయం బరి నుంచి ఉపసంహరించుకునేట్టు చెత్త యంత్రాంగం నడిపారు. సాండర్స్ నాయకత్వ లక్షణాలను కీర్తిస్తూనే ఆయనలోని ప్రగతిశీల భావజాలాన్ని ఒబామా, క్లింటన్ తిరస్కరించారు. సరే పెద్దలు చెబుతున్నారు కదా అని సాండర్స్ వెనుదిరిగారు. మరి హిల్లరీ క్లింటన్ ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారా అంటే అదీ లేదు. ఎన్నికల ప్రచారంలో చాలా సందర్భాలలో అవాకులు చెవాకులు మామూలైపోయాయి. రిపబ్లికన్లు అంటేనే దేశానికి అరిష్టం అన్నట్టు ఆమె మాట్లాడేవారు. వెళ్లిన ప్రతిచోటా డాబూ దర్పం ప్రదర్శించడం ఆమె విజయావకాశాలను బాగా దెబ్బ తీసింది. డెమొక్రటిక్ పార్టీకి పట్టం కడితే తమ ఉపాధి అవకాశాలపైన తామే నీళ్లు పోసుకున్నట్టు అవుతుందని యువత భావించడం, మరొక పక్క డోనాల్డ్ ట్రంప్ అరచేతిలో వైకుంఠం చూపించడంతో ట్రంప్ విజయం నల్లేరుపై నడకే అయ్యింది. కాని అంత అద్భుతమైన విజయం దరిమిలా మరోసారి ట్రంప్ అమెరికా అధ్యక్షునిగా చాలా తేలికగా గెలవవలసి ఉంది. కాని అలా జరగలేదు. 2020లో జరిగిన ఎన్నికలు జో బైడెన్‌ను అధికార పీఠంపై కూర్చోపెడితే, ఎన్నికల వ్యవస్థనే కూల్చే విఫలయత్నం ట్రంప్ చేశారు. ఆయన ఎంత బుకాయించినా, ఆయన పిలుపు మేరకే ఆయన మద్దతుదారులు వాషింగ్టన్ డి.సి.లోని కేపిటల్‌పై దాడి చేయడం మాయని మచ్చే. తన నడవడికతో, అతి వాచాలత్వంతో తన గొయ్యి తానే తవ్వుకునే పరిస్థితిని ట్రంప్ సృష్టించుకున్నాడు. అంతటితో అమెరికా చరిత్రలో ఆయన శకం ముగిసినట్టు అనిపించింది.కాని అధ్యక్ష భవనంలో అడుగుపెట్టిన నాటి నుంచే జో బైడెన్ మతి స్థిమితం లేని మాటలు, చేతలూ కొట్టొచ్చినట్టు కనిపించాయి. బైడెన్ చేష్టలు పార్టీకి చెరుపు చేస్తాయని మొదటి వారంలోనే బెర్నీ సాండర్స్ డెమొక్రటిక్ పార్టీని హెచ్చరించారు. అయినా పెద్దలు కళ్లు తెరవలేదు. ఫలితంగా బైడెన్ ఇప్పుడు అత్యంత నిష్క్రియాశీలిగా అమెరికా చరిత్ర పుటలలో నిలిచిపోతున్నారు. ఆయన క్రిందపడడం, దేశాధినేతలు, దౌత్య ప్రతినిధులూ ఉన్నప్పుడు వారివైపు గాక అటు ఇటు దిక్కులు చూడడం వంటివి వయసుకు సంబంధించిన సమస్యలు కావచ్చు. వాటితో ఒక దేశాధ్యక్షుని పాలనా సామర్థ్యాన్ని అంచనా వేయడం సబబు కాదు గాని, ఈ నాలుగేళ్లూ ఏ విషయంపైనా స్పష్టంగా తన అభిప్రాయాన్ని చెప్పలేని వ్యక్తిగా అమెరికన్ ప్రజలు భావిస్తున్న మాట మాత్రం నిజం. ఎన్నో అపవాదులను మూటకట్టుకుని కూడా జో బైడెన్ చివరి రోజులలో తన కుమారుని సహా ఎందరికో క్షమాభిక్ష పెట్టడం దుస్సాహసాలలో మహా దుస్సాహసం! 2014 నుంచి 2024 మధ్య కాలంలో కుమారుడు హంటర్ బైడెన్ చేసిన ఎన్నో నేరాలకు తండ్రి క్షమాభిక్ష పెట్టడం చరిత్రలో ఎన్నడూ కనీవినని దృశ్యం. ఇంతకన్నా చెత్త నిర్ణయం మరొకటి ఉండదు. ఇంకా బ్యాంకులను మోసం చేసినవాళ్లకి కూడా జో బైడెన్ పదుల సంఖ్యలో క్షమాభిక్ష పెట్టడం మరో చెత్త నిర్ణయం. ఒక పక్క ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థి వలసలకు అడ్డుకట్ట వేస్తానంటుంటే, మరో పక్క బైడెన్ తీసుకున్న మరో నిర్ణయం చూసి అందరూ భృకుటి ముడుస్తున్నారు. ఎల్ సాల్వడార్ సహా కొన్ని దేశాల నుంచి అమెరికాకు వలస వచ్చినవారికి సంవత్సరంన్నర పాటు తాత్కాలిక రక్షిత హోదా కల్పిస్తూ చివరి రోజులలో బైడెన్ తీసుకున్న నిర్ణయం కూడా సహజంగానే వివాదాస్పదంగా మారింది.సరే, వర్తమానానికి కాస్త వెనక్కి వెళ్తే, కమలా హ్యారీస్ ఎంపిక విషయంలో సైతం ఈ పెద్దలు చేసిన జాప్యం ఆక్షేపణీయమే. మళ్ళీ నేనే... మళ్ళీ నేనే... అధ్యక్షుణ్ణి అవుతా... అంటూ బైడెన్ చిన్న పిల్లలు చోకొలెట్ కోసం మారాము చేసినట్టు అంటుంటే, ఇప్పటికే మీ వల్ల పార్టీ పరువు, పదవి పరువూ హడ్సన్ నదిలో కలిసిపోయాయి, ఇక చాలు, బుద్ధిగా కూర్చొమ్మని చెప్పారా? లేదు. చివరివరకూ బైడెన్ ఆడింది ఆటగా పాడింది పాటగా అనుమతించారు. దేశాధ్యక్ష పదవికి ఒకసారి ఏ పార్టీ వారు ఎన్నికయినా అమెరికన్ ప్రజలు సంప్రదాయబద్ధంగా రెండోసారి కూడా వారినే ఎన్నుకుంటారు

# క్రమశిక్షణ - విద్య - విజ్ఞత - ఉన్నత జీవన శైలి



పగలు రాత్రి, కష్టం సుఖం, కలిమిలేమి లనేవి కావడికుండల వంటివి. రెండూ ఒకదానికొకటి లింకులతో అవి వస్తునే ఉంటాయి. అలాగే పోతూనే ఉంటాయి. ఏది, ఏవి శాశ్వతం కాదు. అదే కాల మహిమ, కర్మ ఫలితం కూడా! ఈ మేరకు ఓపికతో ప్రవర్తించడం అనేది సరైన మార్గం. ఓపిక ఎప్పటికైనా ఫలాలను ఇస్తుంది. అందుకే, పెద్దలు ఓపిక లాభదాయకం అని ఏనాడో చెప్పారు. ఓపిక (శాంతం) ముందు సముద్రం కూడా చిన్నదే అన్నారు కదా! అయితే సుఖాలలో పొంగక, కష్టాలలో కృంగక, బ్యాలెన్స్ గా ప్రవర్తించాలి. అన్ని విషయాలలో అన్నివేళలా అప్రమత్తంగా విజ్ఞతతో వ్యవహరించడం వలన అవాంతరాలను సులువుగా అధిగమించవచ్చు. ఇక్కడ ఓపిక, విజ్ఞత, తెలివితో సమయానుకూల చర్యలు, ప్రతిస్పందన అనేది చాలా కీలకం. అందుకే, రాత్రివేళ ఇబ్బందులను పగలే ముందే ఊహిస్తూ తగు ముందస్తు చర్యలు తీసుకోవాలి.

వర్షాకాలపు ఇబ్బందులు, సమస్యలను ముందే పసిగట్టి వేసవిలోనే తగు ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. వృద్ధాప్య పరిస్థితులు, అవసరాలను ముందే ఊహిస్తూ, వయస్సులో ఉన్నప్పుడే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలి.

దీనికి విరుద్ధంగా ప్రవర్తిస్తే ఇబ్బందులు తప్పవు మరి. కష్టాలలో నిబ్బరంగా ధైర్యంగా వ్యవహరిస్తే కష్టాలనే అలలు తొలగి తర్వాత నిర్మలత్వం గోచరిస్తుంది. కష్టపడితేనే కదా సుఖం విలువ తెలుస్తుంది. ఎండ వెనకే వాన నిండు హర్షమునిచ్చు రేయి వెనకే పగలు హాయి నిచ్చు బాధ వెనుకే సుఖము బహుళమై చెలగురా వాస్తవమ్ము నార్ల వారి మాట. దీని అర్థం ఎండాకాలం తర్వాత కురిసిన వర్షం ఎంతో సంతోషాన్నిస్తుంది. రాత్రి తర్వాత వచ్చే పగలు హాయి కలిగిస్తుంది. అలాగే కష్టాల తర్వాత కలిగే సుఖం ఎక్కువ ఆనందాన్ని ఇస్తుంది. అన్యాయంగా అక్రమంగా సంపాదిస్తూ అడ్డగోలుగా అన్ని తింటూ, ఎంజాయ్ చేస్తున్నామనుకునే వారు తరువాత తిన్నది అరగడానికి,నిద్ర రావడానికి కూడా మందులు



వాడటం అనేది కర్మ ఫలితమే కదా!

అదే, కష్టపడి పని చేస్తూ ఉన్నదాంట్లోనే కడుపునిండా సంతృప్తిగా భోంచేసి తృప్తిగా కంటి నిండా నిద్రపోవడం కూడా అతి సహజమే. సుఖం అక్కడే గోచరిస్తుంది. ఈ విషయం చీమలను చూసి నేర్చుకోవాలి. ఎప్పుడు క్రమశిక్షణతోనే అవి శ్రమ పడుతూనే ఉంటాయి. ఆహార గుర్తింపు, సేకరణ, కూర్పు, వాటి భద్రతలపైనే ఎప్పుడు దృష్టి సారిస్తుంటాయి. పరిస్థితులు మారుతూ అనుకూలించనప్పుడు సేకరించిన ఆహారాన్ని క్రమశిక్షణతో సమంగా స్వీకరిస్తూ, ప్రతికూలతలను సమర్థవంతంగా ఎదుర్కొంటాయి. అందుకే సోమరిని, చీమల వద్దకు వెళ్లి వాటి నడతను గమనిస్తూ నేర్చుకో అంటూ ఏనాడో స్పష్టం చేయబడింది. నియమ బద్ధమైన జీవితాన్ని గడపడమే క్రమశిక్షణ. క్రమశిక్షణ లేని జీవితాలు చుక్కాని లేని నావ ప్రయాణం వంటివి. క్రమశిక్షణ లోపంతోనే ఓడలు బండ్లవుతాయి.నిర్లక్ష్యం అనే చిల్లు పెద్ద ఓడనే ముంచేస్తుంది. వ్యక్తి యొక్క జీవిత గమనం క్రమశిక్షణబట్టే నడుస్తుంది.అందుకే క్రమశిక్షణ అనేది చిన్ననాటి నుండే అలవర్చబడాలి. క్రమశిక్షణతో గల విద్యార్జన సార్థకమవుతుంది. క్రమశిక్షణతో కూడిన విద్య గుభాళిస్తుంది. దేవుని అద్భుత సృష్టి యావత్తు క్రమశిక్షణకు లోబడి ప్రవర్తించుచుండగా, మనం ఎలా ప్రవర్తిస్తున్నామనే విషయాన్ని ఆత్మ పరిశీలన చేసుకోవాలి. కొందరు బాల్యం నుండే క్రమశిక్షణగా విలువలు అలవర్చుకుని తమ జీవితాలను ఉన్నత రీతుల్లో ఉంచుకున్న వారు అనేకులు. వారు చరిత్రలో ప్రత్యేకతతో నిలిచిపోయారు. ఈ విధంగా కాకుండా క్రమశిక్షణారహిత్యంతో ప్రవర్తించడం వలన సమస్యలకు ఆహ్వానం పలికినట్లే అవుతుంది. క్లుప్తంగా క్రమశిక్షణ అంటే నియమబద్ధమైన జీవితాలను కలిగి ఉండుటయే. నియమబద్ధమైన జీవితాలే ప్రశాంతతతో కొనసాగించబడుతుంటాయి. నైతిక క్రమశిక్షణలేమితో ఘర్షణలు, ఆర్థిక క్రమశిక్షణ లేమితో నష్టాలు, ఆరోగ్య క్రమశిక్షణ లేమితో రోగాలు, ఇలా క్రమశిక్షణ లోపంతో అనేక సమస్యలు గమనించబడుతుంటాయి.

క్రమశిక్షణ - విద్య - విజ్ఞత (చక్కని భవిష్యత్తు)గా అదే ఉన్నత జీవన శైలిగా చెప్పవచ్చు. క్రమశిక్షణను పాటించడం కష్టమే అనిపించినా అందుకు ఫలాలు మాత్రం అతిమధురంగా ఉంటాయి. క్రమశిక్షణతో నేర్చుకున్న విషయాలు కలకాలం నిలుస్తూ చక్కని అభివృద్ధికి బాటలు వేస్తాయి. క్రమశిక్షణ గల జీవితాలే ఆదర్శ జీవితాలుగా, స్ఫూర్తివంతంగా ఉంటాయి. వ్యక్తి అయినా, వ్యవస్థయినా, మరేదైనా క్రమశిక్షణగా విలువలను కలిగి ఉంటే ఖచ్చితంగా రాణిస్తాయి.

డాక్టర్ యం.ప్రభుదయాల్,
మాజీ సెనెట్ మెంబెర్ - కాకతీయ యూనివర్సిటీ,
జీవిత సభ్యులు - ఐఏటిఈ
మండల విద్యాశాఖాధికారి - కొత్తగూడెం.

# సినిమా ఒక విచిత్రమైన సరుకు!




నిన్నటి డిసెంబరు నెలాఖరులో, ఆ సంవత్సరంలో వచ్చిన సినిమాలు ఎన్నోబీ అవి ఎన్ని కోట్లు వసూలు చేశాయోబీ ఎన్ని సినిమాలు ఘోరంగా దెబ్బతిన్నాయోబీ ఏ హీరో రేటు ఎన్ని కోట్లుగా పెరిగిందో%-% వగైరా వగైరా వార్తలూ, లెక్కలూ పత్రికల్లోనూ, టీవీ చానళ్ళలోనూ వచ్చాయి. 2024వ సంవత్సరంలో దాదాపు 160 తెలుగు సినిమాలు విడుదలయ్యాయట! వాటిల్లో ఒక పదో, పదకొండో మాత్రమే బ్రహ్మాండంగా ఆడి, భారీ వసూళ్ళు సాధించాయట! ఒక సినిమా 300 కోట్లు! ఇంకోటి 500 కోట్లు! మరొకటి 1000 కోట్లు! ఒక సినిమా అయితే, 1800 కోట్లు వసూలు చేసిందట! కానీ, బొత్తిగా ఆడని, పెట్టిన పెట్టుబడిలో కనీసం కూడా రాని, సినిమాలే ఎక్కువట! అలా నష్టపోయిన నిర్మాతలు ఎందరోనట! ఒక నిర్మాత, గుండెపోటు వచ్చి ఆస్పత్రి పాలయ్యాడనీబీ ఇంకో నిర్మాత, ఉన్న ఆస్తులన్నీ అమ్మేసుకుని అప్పులు తీర్చి బికారి అయ్యాడనీబీ మరొక నిర్మాత ఇంటి ముందు, సినిమాకి అప్పులిచ్చిన వాళ్ళు ధర్నా చేశారనీ%-% ఇలాంటి వార్తలు కూడా విన్నాం. ఈ మధ్య సినిమాలు తియ్యడానికి అప్పులిచ్చేవాళ్ళు (ఫైనాన్షియర్లు) ఆ నిర్మాతలకి సంబంధించిన ఆస్తుల పత్రాలు ముందే తీసుకుని పెట్టుకుంటున్నారట!

కొన్ని సినిమాలే బాగా ఆడడమూ, ఎక్కువ సినిమాలు ఆడకపోవడమూ అనే దానికి %-%కథ, దర్శకత్వం, నటన, సంగీతం, పబ్లిసిటీ వంటి %-%అనేక కారణాలుంటాయి. అవన్నీ ఇక్కడ చర్చించలేం. ఒక ముఖ్యకారణం మాత్రం, పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానంలో, ఏ ఒక్క సరుకుకి సంబంధించీ కూడా, ఆ సరుకుని తయారు చేయించే పరిశ్రమదారులకు, ఒక ఉమ్మడి ప్లాను అంటూ ఉండకపోవడం! ఎందుకంటే, ప్రైవేటు పెట్టుబడిదారులు %-%వాళ్ళు సబ్బుల పెట్టుబడిదారులైనా, సినిమాల పెట్టుబడిదారులైనా%-% ఎవరికి వారు, తమ సరుకుల్ని పెద్ద ఎత్తున అమ్ముకోగలమనుకుంటారు. ఉదాహరణకి, ఒక ప్రాంతంలో ఉన్న జనాభాకి ఎన్ని సబ్బులు అవసరమో, ఆ సంఖ్యకి కొంచెం అటూ ఇటూగా, వాటిని తయారు చేయించరు. వంద సబ్బులు అవసరమైన చోట, వెయ్యి సబ్బులు తయారు చేయిస్తే, వాటిని వాడేవాళ్ళెవరు? సినిమాలైనా అంతే! జనాలు నెలకి ఒక కొత్త సినిమా చూస్తారనుకుంటే, పది పన్నెండు కాకుండా, ఏకంగా 160 సినిమాలు తీస్తే, ఎంత బాగున్నా, ఎన్నని చూస్తారు? దీన్నే 'అమితోత్పత్తి' అంటారు. పెట్టుబడిదారీ సమాజానికి ఉన్న ఈ లక్షణాన్ని 'అంటువ్యాధి'గా వర్ణిస్తాడు మార్క్స్. మార్కెట్‌లోకి, అవసరాన్ని మించి కుప్పలు తెప్పలుగా సరుకులు వచ్చి పడుతోంటే, అన్నిటికీ ఒకే రకమైన డిమాండు ఉండదు గదా!సినిమా తియ్యడానికి, 'పెట్టుబడి' పెట్టడమూ, 'లాభాలు' సంపాదించడమూ జరుగుతుంది కాబట్టి, సినిమా కూడా పెట్టుబడిదారీ పరిశ్రమే. 'సినిమా ప్రదర్శన' ఒక 'అమ్మకం సరుకు.' టిక్కెట్లు కొని, సినిమాని చూడడం అంటే, అది ఆ సరుకుని కొనడమే. అన్ని సరుకుల తయారీలో లాగే, సినిమా అనే సరుకు తయారీలో కూడా కావలిసినవి రెండు. 1) ఉత్పత్తి సాధనాలు (కెమెరాలూ, మేకప్ సామాన్లూ, బట్టలూ, సెట్టింగులూ వగైరాలు). 2) ఉత్పత్తిదారులు (డైరెక్టర్లూ, నటీనటులూ, టెక్నీషియన్లూ, వగైరాలు). అయితే, ఈ ఉత్పత్తిదారుల్లో రచనా, డైరెక్షనూ, నటనా, సంగీతమూ %-% వంటి 'కళాత్మక నైపుణ్యాలు' కొన్ని అవసరం అవుతాయి. కుండల్ని తయారు చెయ్యడంలోనూ, చెప్పుల్ని కుట్టడంలోనూ కూడా నైపుణ్యాల్లో తేడాలు ఉంటాయి. అటువంటి వస్తువుల్ని తయారుచేసే శ్రమల కన్నా, రచనా, గానం, నటనా వంటి నైపుణ్యాల విషయాలు వేరు. వీటికి 'కళ' అనే ఒక వేరే లక్షణం కలుస్తుంది. సినిమా వంటి పరిశ్రమలు 'నిజం కళల్ని' వదిలేసి, 'వ్యాపార కళల్ని' పడతాయి!ఏ 'సరుకు' విషయంలో అయినా, దాని తయారీకి అవసరమయ్యే పాత%-%కొత్తా 'శ్రమల మొత్తమే, దాని విలువ'. ఆ సరుకుని అమ్మితే వచ్చే డబ్బు, ఆ సరుకు 'విలువే.' సప్లై, డిమాండ్లని బట్టి, ఏదైనా మార్పు జరిగితే, ఆ 'విలువ' కన్నా, అమ్మకం ధర, కొంత తగ్గడమో, పెరగడమో జరుగుతుంది. 'సినిమా'ని కూడా ఒక 'అమ్మకం సరుకు'గానే అర్థం చేసుకోవాలి. ఒక సినిమాని తయారుచెయ్యడానికి, 'ఉత్పత్తి సాధనాల ఖర్చు'ని, 'లక్ష' అనుకుందాం. డైరెక్టర్ నించీ, లైట్ బాయ్ వరకూ తీసుకునే ఛార్జీల ఖర్చుని, '2 లక్షలు' అనుకుందాం. (ఉదాహరణ తేలిగ్గా ఉండడం కోసం 'లక్ష' అనే అతి చిన్న మాట వాడుతున్నాం. అసలైతే, సినిమాలు తీయడానికి యాభై లక్షలు తక్కువ కాకుండా, వెయ్యి కోట్ల వరకూ ఖర్చు పెడతారట!) ఆ సినిమా కోసం ఖర్చులు పెట్టిన నిర్మాతకి వచ్చిన లాభాన్ని, '1 లక్ష' అనుకుందాం. నిర్మాత చేతికి వచ్చేది లాభం! అంటే, ఆ సినిమా ప్రదర్శనలు పూర్తి అయ్యేటప్పటికి, దాని వల్ల మొత్తం రావలిసిన డబ్బుని, ఈ ఉదాహరణలో 4 లక్షలు అనుకోవాలి. అందులో నించి 'ఉత్పత్తి సాధనాల మొదటి లక్షని' తీసేస్తే, మిగిలిన 3 లక్షలూ, ఆ సినిమా తయారీ కోసం శ్రమలు చేసిన నటులతో కలిసి, మిగతా శ్రామికులందరిదీ అవుతుంది. ఉదాహరణకి, 4 లక్షల ఖర్చుతో తయారైన ఒక సినిమాకి, 'డిమాండ్' పెరిగిపోయి, ఎక్కువ మంది చూసి, ఎక్కువసార్లు చూసి, దానికి మొత్తం మీద 1 కోటి డబ్బు వచ్చిందనుకుందాం. ఆ డబ్బు ఎక్కడి నించి వచ్చినట్టు? ఆ సినిమా తయారుకావడానికి జరిగిన రకరకాల శ్రమల నించే వచ్చినట్టు. ఆ సినిమా వల్ల 1 కోటి డబ్బు వచ్చిందంటే, ఆ కోటిలో నించి, 'ఉత్పత్తి సాధనాల' లక్షని తీసివేస్తే, ఇంకా మిగిలే 99 లక్షలూ, ఆ సినిమా తయారీలో శ్రమలు చేసిన కార్మికుల 'శ్రమ విలువే!' కానీ, ఆ శ్రమ విలువ రెండు భాగాలుగా ఉంటుంది. ఒకటి: సినిమా తీయడానికి అవసరమైన శ్రమలు చేసిన వారికి (లైట్ బోయ్ నించీ సూపర్ స్టార్ వరకూ అనేక మందికి) ఇచ్చిన జీతభత్యాలు. రెండు: ఆ శ్రామికులు, తాము జీతాలుగా పొందిన దానికన్నా అదనంగా చేసే శ్రమ విలువ. (అదే అదనపు విలువ! దాన్ని పెట్టుబడిదారుడు 'లాభం' అంటాడు. )ఇక్కడ ఒక ప్రశ్న వస్తుంది. సినిమాకి డిమాండ్ పెరిగి, ఎక్కువ టిక్కెట్లు అమ్ముడై, ఆ రకంగా వచ్చిన డబ్బు, ఎన్ని కోట్లు వస్తే, అన్ని కోట్లూ, సినిమా కార్మికుల శ్రమ విలువే అవుతుందా? ఈ విషయం గురించి వివరంగా చర్చించడానికి ఇక్కడ చోటు చాలదు. క్లుప్తంగానే చూడగలం! ఒక నటి గానీ, నటుడు గానీ, డైరెక్టర్ గానీ, ఎక్కువ డిమాండ్‌తో పదేసి లక్షలో, కొన్ని కోట్లో తీసుకున్నారనుకుందాం. అది వాళ్ళ 'ధర' అన్నమాట! అలా తీసుకుంటే, వాళ్ళు ఎంత ఎక్కువ తీసుకుంటే, ఆ ఎక్కువ అంతా, వాళ్ళ శ్రమ విలువేనా?%-% దీనికి జవాబు, 'కొంతవరకూ అవును', 'కొంతవరకూ కాదు' అని! పెట్టుబడిదారీ సమాజం మొత్తంలో, అనేక సరుకుల తయారీ కోసం జరిగే శ్రమల విషయంలో, జనరల్ సూత్రంగా చూస్తే, ఇది నిజమే! కానీ, మార్క్స్ వివరించినట్టు కొన్ని ప్రత్యేక సందర్భాలలో "విలువ పరిమాణానికీ, డబ్బు రూపంలో దాని వ్యక్తీకరణకీ మధ్య" పొంతనే వుండదు ('ఇన్ కన్సిస్టెన్సీ'). ఈ పాయింటుని వివరించడానికి, మార్క్స్, 'పరువు, ప్రతిష్ఠ' అనే విషయాల్ని ఉదాహరణగా తీసుకుంటాడు, ఇలా: "డబ్బు అనేది, సరుకుల విలువల రూపం మాత్రమే అయినప్పటికీ, ధర అనేది విలువను బొత్తిగా వ్యక్తం చెయ్యకపోవచ్చు. 'అంతరాత్మ, గౌరవం' (కీర్తీ, పరువు ప్రతిష్ఠలూ) వగైరాలు, తమంత తాముగా సరుకులు కానప్పటికీ, వాటి యజమానులు, వాటిని అమ్మకానికి పెట్టడం సాధ్యమే! ఆ రకంగా వాటి ధర వల్ల అవి సరుకుల రూపం ధరిస్తాయి. కనుక, విలువ అనేది లేని వస్తువులకు సైతం ధర అనేది వుండవచ్చు. అటువంటి సందర్భాలలో, ధర అనేది... ఊహాత్మకం!" (కాపిటల్%-%1, 'సరుకులూ, డబ్బూ' చాప్టరులో. )మార్క్స్ వివరణని, సినిమాలకి అన్వయించి చూద్దాం. ఉదాహరణకి, ప్రేక్షకుల్లో 'గౌరవాన్ని' (అభిమానాన్ని) సంపాదించిన%-%అంటే, డిమాండు ఉన్న%-%ఒక హీరో చేసే నటన అనే శ్రమకీ, దానికోసం అతను తీసుకునే కోట్ల డబ్బుకీ పొంతన ఉండదు. అతను, తన పట్ల ప్రేక్షకులకు ఉన్న అభిమానానికి కూడా ఒక ధర పెట్టి, దాన్ని ఒక సరుకుగా అమ్మకానికి పెడతాడన్నమాట! అందుకే, 2024 సంవత్సరంలో, తెలుగు సినిమాల్లో హీరోలు కొందరు 30 కోట్లూ, కొందరు 50, కొందరు 100, కొందరు 200 కోట్లూ తీసుకున్నారట! ఈ మధ్య విడుదలై, తొక్కిసలాట జరిగిన సినిమాలో, హీరో 350 కోట్లు తీసుకున్నాడని ఒక వార్త. ఇది నిజమైనా కాకపోయినా, ప్రేక్షకుల్లో డిమాండు ఉన్న హీరోలు, కోట్లలో డబ్బుని డిమాండ్ చేస్తారనేదాన్ని నమ్మకుండా ఉండనక్కరలేదు. 'డిమాండ్ల' పేరుతో, తాము చేసే 'నటన' అనే శ్రమకి, లక్షలూ, కోట్లూ సంపాదించే పెద్ద పెద్ద సినిమా నటీనటులందరినీ 'శ్రమ దోపిడీ వర్గం'లో జమ కట్టెయ్యవచ్చు! కారణం, వాళ్ళ ఆస్తులూ, అహంకారాలూ, విలాసాలూ, వ్యసనాలూ!హీరోలూ, హీరోయిన్లూ, డైరెక్టర్లూ, సినిమాల కోసం చేసే శ్రమకీ, ఆ శ్రమకి బదులుగా తీసుకునే కోటానుకోట్ల డబ్బు రాశులకీ, ఏ సంబంధమూ లేని పరిస్థితే, సినిమాని, మిగతా సరుకుల ప్రపంచం నించీ భిన్నమైన, ప్రత్యేకమైన, ఒక విచిత్రమైన సరుకుగా చేస్తుంది!

భక్తి

# సంపూర్ణ ఆయుష్షు



పురాణాల ప్రకారం యముడు సూర్యుడి కుమారుడు. దక్షిణ దిశకు అధిపతి. దండించేవారిలో తాను యముణ్ని అని శ్రీకృష్ణుడు భగవద్గీత, విభూతి యోగంలో చెప్పాడు. స్కంద పురాణం ప్రకారం యముడి సోదరి యమున. యముడు నరకాధిపతి. జీవ నది రూపంలో భూమిపై ప్రవహిస్తున్న యమున అంటే యముడికి ప్రాణం. అగ్నిపురాణం ప్రకారం యమున భూమిపై నదిగా ప్రవహిస్తూనే విష్ణు సన్నిధానంలో విరజానదిగా రూపుదాల్చింది. శ్రీమహావిష్ణువు శ్రీకృష్ణుడిగా అవతరించినప్పుడు- శేషుడు బలరాముడిగా, విరజానది కాళిందిగా ధరణిపైకి ఆయన్ను వెన్నంటి వచ్చారు. కాళింది శ్రీకృష్ణుణ్ని పెళ్లి చేసుకొని ఆ దేవదేవుడి అష్టభార్యల్లో ఒకరిగా మాధవుడి అనురాగాన్ని పొందింది.

ఆమె సోదరుడు వృత్తిధర్మంగా భూమిపైకి వచ్చినా- పాపుల ప్రాణాలు తీసుకొని వెళ్లిపోయేవాడు. యమున మనిషి రూపంలో కాళిందిగా ఉన్నా... నది రూపంలో యమునగా ప్రవహిస్తున్నా- ఒక్కసారైనా తనను చూసేందుకు రావడంలేదని ఆ సోదరి అన్న యముడికోసం పరితపించిపోయేదట. జీవం తీసేందుకు మాత్రమే వచ్చే యముడు కృష్ణుడి భార్యగా ఉన్న కాళింది ఇంటికి వెళ్లలేక, నరకాధిపతిగా తాను స్వర్గంలోని విరజానది సౌభ్రాతృత్వం అందుకోలేక, ఆ అన్నాచెల్లెళ్లు బాంధవ్యాలను మరువలేక పరితపించిపోయేవారని తైత్తిరీయ బ్రాహ్మణంలోని ఒక వ్యాఖ్యానం వివరిస్తోంది.

ఒకసారి యమున తండ్రి సూర్యుణ్ని ప్రార్థించి తన సోదరుణ్ని (యముణ్ని) సమవర్తిగా కాక, ఒక అన్నగా తన ఇంటికి వచ్చేలా చేయమని కోరింది. యముడు నరకాధిపతి కనుక ఆమె తన సోదరుడి ఇంటికి పోలేదు... పోకూడదు! అప్పుడు సూర్యుడు ఏడాదికోసారి కార్తిక శుద్ధ తృతీయ (తదియ) రోజు యమున ఇంటికి వెళ్లి చెల్లెలు (భగిని) చేతి (హస్త) భోజనం భుజించాలని శాసించాడట.

సోదరుడు తన ఇంట విందారగించిన రోజును ఆ చెల్లెలు మహత్తరమైన పర్వదినంగా భావించేది. లౌకికంగా కార్తిక శుద్ధ తదియ రోజు అక్కా చెల్లెళ్ళు అన్నదమ్ములను తమ ఇంటికి ఆహ్వానించి విందుచేసే సంప్రదాయం ఆనాటి నుంచి సంస్కృతిగా మారింది. ఈ విందును భగినీ హస్త భోజనంగా సోదరులు ఆస్వాదించడమూ ఆచారమైంది.

పూర్వం తరచూ సోదరి ఇంటికి వెళ్లడం ఆచారం కాదు. సోదరిని, ఆమె భర్తను వీలైనన్నిసార్లు ఆహ్వానించి ఒడి నింపి సగౌరవంగా మెట్టినింటికి పంపేవారు. సోదరికి, అన్న తమ ఇంటికి వచ్చి ఒక్కపూటైనా ఉండి, తన చేతి వంట తినాలన్న కోరిక సహజం. అందుకే యమ ద్వితీయ రోజు సోదరుణ్ని ఆహ్వానించి కడుపునిండా భోజనంపెట్టి సోదరి సంతృప్తిపడటం అనాదినుంచి వస్తున్న ఆచారం. అందుకే ఈ ఆనందకరమైన రోజును భ్రాతృ ద్వితీయగానూ వ్యవహరిస్తారు. ఈ రోజున సోదరి ఇంట్లో ఆమె చేతి భోజనం చేస్తే సంపూర్ణ ఆయుష్షు కలుగుతుందని శాస్త్రం చెబుతోంది. ఆడపిల్ల పుట్టింటి రుణం ఉంచుకోకూడదు కాబట్టి సోదరుడు ఊరికేవచ్చి భోజనం చేయకూడదంటారు. అందుకే భోజనం పూర్తయ్యాక సోదరుడు, తాను భుజించిన పళ్లెం (విస్తరి) కింద కొంత మొత్తంలో డబ్బో, లేక బంగారు ఉంగరంతో మెట్టెలో ఉంచడం ఆనవాయితీ! ఈ పండుగను ఉత్తర భారతదేశంలో 'భాయ్-దూజ్' అని, నేపాల్‌లో 'భాయి-టికా' అని పిలుస్తారు. మరుసటి రోజు సోదరుడు, సోదరిని భోజనానికి పిలవాలి. దీన్నే 'సోదరి తృతీయ' అంటారు. పురాణ వాఙ్మయాలు అనుబంధాలకు, ఆత్మీయతలకు పెద్దపీట వేశాయి.



## గర్భంలో బిడ్డ ఆరోగ్యంగా...

కడుపు నిండా తినలేని చిత్రమైన పరిస్థితిని గర్భిణులు ఎదుర్కొంటూ ఉంటారు. కొద్దిపాటి భోజనంతోనే పొట్ట నిండిపోతూ ఉంటుంది. కాబట్టి తీసుకునే కొద్దిపాటి ఆహారం పోషకభరితంగా ఉండేలా చూసుకోవాలి. అందుకోసం ఈ నియమాలు పాటించాలి.


గర్భిణి సాధారణం కంటే 300 క్యాలరీలు అధికంగా తీసుకోవాలి. ఇందుకోసం తక్కువ ఆహారంలో ఎక్కువ క్యాలరీలు ఉండేలా, పోషకభరిత పదార్థాలనే ఎంచుకోవాలి.

గర్భిణి తీసుకునే క్యాల్షియం మీదే కడుపులో పెరిగే బిడ్డ ఎముకల దృఢత్వం ఆధారపడి ఉంటుంది. కాబట్టి గర్భిణులు తప్పనిసరిగా పాలు, పెరుగు, జున్ను లాంటివి తీసుకుంటూ ఉండాలి.

ఐరన్ సమృద్ధిగా శరీరానికి అందడం కోసం ప్రతి రోజూ ఆహారంలో ఆకుకూరలు ఉండేలా చూసుకోవాలి. నట్స్, డ్రై ఫ్రూట్స్, పండ్ల రసాలు తీసుకోవాలి.

వాంతుల సమస్య వేధిస్తున్నా, కడుపు నిండిన భావనతో ఆకలి మందగిస్తున్నా అశ్రద్ధ చేయకుండా వైద్యులను కలవాలి. ఒకేసారి భారీ భోజనం చేయకుండా, తక్కువ పరిమాణాల్లో ఎక్కువసార్లు ఆహారం తీసుకునే ప్రయత్నం చేయాలి.

# నేస్తాల అక్షర యజ్ఞం





“ఒకసారి సంపాదిస్తే మనతోనే ఉండేది, ఎవరూ తీసుకోలేనిదీ, ఎంత పంచినా తరగనిది విద్య మాత్రమే. ఎన్నో కారణాలతో విద్యకు దూరమవుతున్న వారిలో భరోసా కల్పించాలనే చిన్న ప్రయత్నం మాది” అంటారు అదితి శ్రీవత్సన్, నేహా గోవిందరాజన్. ఈ చెన్నై అమ్మాయిలు ఏర్పాటు చేసిన ‘బ్లూ లిలాక్ ఫౌండేషన్’... పుస్తక విరాళాలు, ఇతర కార్యక్రమాలతో సర్కారు బడుల్లో చదివే అట్టడుగు వర్గాల పిల్లల వికాసానికి దోహదం చేస్తోంది.

“పుస్తకాలను విరాళంగా సేకరించి, పేద పిల్లలకు పంచాలనే ఆలోచనను నా స్నేహితురాలు అదితి శ్రీవత్సన్ చెప్పినప్పుడు... నేను సంకోచించాను. ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలను చేపట్టడానికి తగినంత వయసు మాకు లేదనేది నా అభిప్రాయం. అప్పుడు అదితి “సమాజానికి ఏదైనా సేవ చెయ్యాలంటే ముప్ఫయ్యేళ్ళో, నలభయ్యేళ్ళో రానవసరం లేదు. మనస్ఫూర్తిగా చేసినప్పుడు ఎలాంటి అనుమానాలు అవసరం లేదు” అంది. ‘నిజమే కదా!’ అనిపించింది. ఆలస్యం చెయ్యకుండా మా ‘బ్లూ లిలాక్ ఫౌండేషన్’కు శ్రీకారం చుట్టాం” అని గుర్తు చేసుకుంది నేహా గోవిందరాజన్. చెన్నైలో పుట్టి, పెరిగిన ఈ పదిహేడేళ్ళ అమ్మాయిలిద్దరూ మంచి స్నేహితులు. ప్లస్ వన్ విద్యార్థులు. పుస్తకాలంటే ఇష్టం. కనీస చదువులకు నోచుకోని పేద పిల్లలను చూసి ఇద్దరూ బాధపడేవారు. ఎలాంటి సాయమైనా విద్యకు సంబంధించినదే చెయ్యాలని గట్టిగా నిర్ణయించుకున్నారు. కిందటి ఏడాది వేసవి సెలవుల్లో... తమ ఆలోచనలకు ఒక రూపం ఇచ్చారు.

**తాతయ్య స్ఫూర్తితో...**

“చదువుకొనే స్థోమత లేనివారికి ఏదైనా సాయం చేయాలనేది ఒక్కరోజులో నాకు కలిగిన ఆలోచన కాదు. సామాజిక ఒత్తిడుల కారణంగా మా అమ్మమ్మ అయిదో తరగతితోనే చదువు ఆపేయాల్సి వచ్చింది. ఈ సంగతి నాతో ఎన్నోసార్లు చెప్పి బాధపడింది. బాగా చదువుకోవాలనే కోరిక ఉన్నా... కుటుంబ, ఆర్థిక పరిస్థితుల వల్ల, మౌలిక వనరులు లేకపోవడం వల్లా ఎందరో తమ కలను నెరవేర్చుకోలేకపోతున్నారనే వాస్తవం నన్ను కలవరపెట్టేది. అయితే నా వంతుగా ఏదో చెయ్యాలనే స్ఫూర్తి... రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైర్డ్ అధికారి అయిన మా తాతయ్య ఎ.ఆర్.శ్రీధర్ నుంచి పొందాను. “మనకు ఉన్నదాన్ని పదిమందితో పంచుకోవడం మన బాధ్యత” అని ఆయన చెప్పిన మాటలు నాలో నాటుకుపోయాయి. ఒక రోజు మా ఇంట్లో పాత పుస్తకాలను సర్దుతున్నప్పుడు... దాదాపు వందకు పైగా నా పాత తరగతుల పుస్తకాలు కనిపించాయి. అవన్నీ దుమ్ము కొట్టుకుపోయాయి. వాటిని అవసరం ఉన్నవారికి ఇస్తే ప్రయోజనం ఉంటుందనిపించింది” అంటోంది అదితి. నేహాతో కలిసి ఆ పుస్తకాలను ఒక అనాథాశ్రమానికి తీసుకువెళ్ళింది. అక్కడ అట్టడుగువర్గాల అమ్మాయిలు కూడా ఆశ్రయం పొందుతున్నారు. వారికి ఈ పుస్తకాలను స్నేహితులిద్దరూ పంచిపెట్టారు. ఆ పిల్లల్లో ఉత్సాహాన్ని, ఆనందాన్ని చూసిన తరువాత... ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్ళాలనుకున్నారు.

**మొదట్లో భయపడినా...**

తొలి ప్రయత్నంగా.. షోలింగనల్లూర్‌లోని ఒక అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌కు వెళ్ళారు. పుస్తకాలు విరాళాలుగా ఇవ్వాలని కోరుతూ వాటి సేకరణ వెనుక ఉద్దేశాన్ని వివరించారు. ఎలాంటి స్పందన వస్తుందోనని మొదట భయపడ్డారు. కానీ అక్కడ నివసిస్తున్నవారు ఉత్సాహంగా స్పందించారు. తమ దగ్గర ఉన్న పాత పుస్తకాలు, తమకు అవసరం లేదనుకున్న పుస్తకాలు ఇచ్చారు. “కొద్ది రోజుల్లోనే 350 పుస్తకాలు వచ్చాయి. వాటిలో పాఠ్య పుస్తకాల నుంచి కాల్పనిక సాహిత్యం వరకూ ఉన్నాయి. వాటిని ఒక బాలికల పాఠశాలకు అందజేశాం. మా గురించి విన్న వారు పిలిచి మరీ పుస్తకాలు ఇవ్వడం ఆరంభించారు” అని చెప్పారు అదితి, నేహా.. క్రమంగా స్థానికంగా పనిచేసే సంస్థలు, ఇంటి యజమానుల సంఘాల్లో వారు భాగస్వాములయ్యారు. ఏడాది కాలంలో దాదాపు 4,700కు పైగా పుస్తకాలను పాఠశాలలకు అందజేశారు. వీటివల్ల 3,000 మందికి పైగా పిల్లలు ప్రయోజనం పొందుతున్నారు. అంతేకాదు, ఆరు లైబ్రరీల ఏర్పాటుకు కూడా ఈ స్నేహితులు దోహదం చేశారు.

**ఆంగ్లం... ఆర్థికం**

“ఇప్పుడు ఫౌండేషన్ కార్యకలాపాల పరిధిని విస్తరించాం. ప్రధానంగా రెండు అంశాల మీద దృష్టి పెట్టాం. అవి ఆంగ్ల భాషలో నైపుణ్యం, ఆర్థిక అక్షరాస్యత. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఎంతోమంది పిల్లలు ఇంగ్లీష్ విషయంలో ఇబ్బంది పడుతున్నారు. తప్పులు మాట్లాడతామనే భయంతో మాట్లాడడానికి సందేహిస్తున్నారు. ఈ పరిస్థితిని మార్చి, వారిలో ఆత్మవిశ్వాసం పెంచడం కోసం కార్యక్రమాలు చేపడుతున్నాం. ఆంగ్ల సంభాషణా నైపుణ్యాలను పెంచడం కోసం విద్యావేత్తలతో కలిసి ఒక పాఠ్య ప్రణాళిక రూపొందించాం” అంటోంది అదితి. అలాగే “జీవితం సక్రమంగా సాగాలన్నా, సురక్షితమైన భవిష్యత్తు కావాలన్నా ఆర్థిక విషయాల్లో నైపుణ్యం ఎంతో ముఖ్యం. అందుకే ఇంటి బడ్జెట్, ఆదా చేసుకోవడం, ఆర్థిక మోసాల బారిన పడకుండా ఉండడం లాంటి అంశాలను బోధిస్తున్నాం” అని చెబుతోంది నేహా. ‘బ్లూ లిలాక్ ఫౌండేషన్’ చేపడుతున్న కార్యక్రమాలు పలువురు విద్యార్థులను ఆకర్షించాయి. వారు తమ పాఠశాలల్లో ‘బుక్‌డ్రైవ్’లను ఏర్పాటు చేస్తున్నారు. తద్వారా మరింతమందికి పుస్తకాలు ఉచితంగా అందించడానికి వీలవుతోంది. “మా స్నేహితురాలు తనుశ్రీ... ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఫౌండేషన్ వ్యవహారాల్లో మాకు తోడుగా ఉంది. ఏడాది క్రితం ఫౌండేషన్‌ను ప్రారంభించినప్పుడు ఇంత స్పందన వస్తుందని మేమనుకోలేదు. ఇప్పుడు ఇదొక పూర్తిస్థాయి ఉద్యమంగా రూపుదిద్దుకుంది. అవసరం ఉన్న ప్రతి విద్యార్థికి సాయం అందించాలన్నది మా లక్ష్యం. దాని కోసం కృషి చేస్తాం” అని చెబుతున్నారు అదితి, నేహా.

# తెల్లసొనతో మెరుపులు...





గుడ్డులోని తెల్లసొనలో మేనిఛాయను పెంచే పోషకపదార్థాలు చాలా ఉంటాయి. అవి శిరోజాల టెక్చర్‌ని మెరిసేలా చేస్తాయి. జుట్టును ఆరోగ్యంగా, ద ృఢంగా ఉంచుతాయి. చర్మంలో దెబ్బతిన్న టిష్యూలను బాగు చేసి చర్మం బిగువుగా ఉండేలా తోడ్పడతాయి. శిరోజాల పెరుగుదలకు సైతం సహకరిస్తాయి. తెల్లసొన చిట్కాలు కొన్ని...

. కీర పేస్టులో తెల్లసొన వేసి మెత్తగా చేసి ఆ పేస్టును ముఖానికి రాసుకొని 20 నిమిషాలు అలాగే ఉంచుకోవాలి. ఆ తర్వాత గోరువెచ్చటి నీళ్లతో ముఖాన్ని కడుక్కోవాలి. అలా వారానికి రెండుసార్లు చేయాలి. దీనివల్ల చర్మంలో కొల్లాజన్ పెరుగుతుంది. చర్మంలో రక్తప్రసరణ బాగా జరుగుతుంది. చర్మం మెరుస్తుంది.

చర్మకాంతిని తెల్లసొన పెంచుతుంది. తెల్లసొనలో ఒక టేబుల్‌స్పూను నిమ్మరసం, రెండు టేబుల్‌స్పూన్ల ఆలివ్ ఆయిల్ వేసి బాగా కలిపి ఆ పేస్టును ముఖానికి రాసుకుని పదిహేను నిమిషాలు అలాగే ఉంచుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మం మ ృదువుగా తయారవడమే కాకుండా మేనిఛాయ కూడా పెరుగుతుంది.


వయసు కనిపించకుండా ఉండడానికి ఒక ఎగ్ తెల్లసొనలో చక్కెర, పెరుగు ఒక్కొక్క టేబుల్‌స్పూను వేసి పేస్టులా చేసి ముఖానికి రాసుకొని పదిహేను నిమిషాలు అలాగే ఉంచుకోవాలి. ఆతర్వాత ముఖాన్ని చల్లటి నీళ్లతో కడగాలి. దీనివల్ల చర్మం బిగువుగా అవడమే కాదు టోనింగ్ కూడా బాగా ఉంటుంది. చర్మంపై మచ్చలు పోతాయి. ఈ మాస్కు చర్మాన్ని బాగా శుభ్రం చేస్తుంది. దీనివల్ల వయసు కనపడదు. ఇలా వారానికి రెండుసార్లు మాస్కు వేసుకుంటే మంచి ఫలితాలు కనిపిస్తాయి.


తెల్లసొనలోని పోషకాల వల్ల శిరోజాలు మెరవడంతోపాటు బాగా పెరుగుతాయి. దీనికి చేయాల్సిందేమిటంటే, తెల్లసొనలో కొద్దిగా ఆలివ్ ఆయిల్ వేసి మాడు బాగా మర్దనా చేసి అరగంటపాటు అలాగే ఉంచుకోవాలి. ఆ తర్వాత మైల్డ్ షాంపుతో తల రుద్ది, నీటితో శుభ్రపరచాలి.

# పండ్లు తింటే బరువు తగ్గుతామా?

**బరువు తగ్గడం కోసం రాత్రి భోజనానికి బదులుగా పండ్లు తినే ధోరణి ఇటీవల ఊపందుకుంది. అయితే పండ్లతో నిజంగానే బరువు తగ్గే వీలుందా? తెలుసుకుందాం!**







మధ్యాహ్నం భారీగా భోంచేసినప్పుడు, రాత్రికి అంతగా ఆకలి వేయకపోవచ్చు. అలాంటి సందర్భాల్లో, లేదా అజీర్తి తలెత్తినప్పుడు రాత్రి భోజనానికి బదులుగా పండ్లతో సరిపెట్టుకోవడం మంచిదే! అయితే ప్రతి రాత్రీ పండ్లతో సరిపెట్టుకోవడం ఆరోగ్యకరం కాదంటున్నారు వైద్యులు. పండ్లలో ప్రొటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు లోపిస్తాయి కాబట్టి ఇదే అలవాటును కొనసాగిస్తే పోషక లోపం తలెత్తే వీలుంటుంది. అలాగే రాత్రి పండ్లతో పొట్ట నింపుకోవడంతో, మరుసటి ఉదయానికి ఆకలి ఎక్కువై భారీ బ్రేక్‌ఫాస్ట్ చేసే అవకాశం ఉంటుందనీ, దాంతో అదనపు క్యాలరీలు శరీరంలోకి చేరిపోయే ప్రమాదం ఉంటుందని కూడా వైద్యులు హెచ్చరిస్తున్నారు. అలాగే పండ్లలో విటమిన్లు, పీచు, ఖనిజ లవణాలతో పాటు, సహజ చక్కెరలు కూడా ఎక్కువే! ఇవి రక్తంలోని చక్కెర మోతాదులను పెంచేస్తాయి. ఇదే అలవాటును దీర్ఘకాలం పాటు కొనసాగిస్తే, ఇన్సులిన్ రెసిస్టెన్స్ తలెత్తే ప్రమాదం కూడా ఉంటుంది. ఈ శక్తిని ఉపయోగించుకోలేకపోతే, కొవ్వుగా శరీరంలో పేరుకుపోతుంది. కాబట్టి ఈ సమస్యలు తలెత్తకుండా ఉండడం కోసం పండ్లను పెరుగు, నట్స్‌తో కలిపి తీసుకోవాలి. అలాగే రాత్రిపూట పండ్లను తినడానికి ఇష్టపడేవారు గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే, బెర్రీస్, యాపిల్స్, బొప్పాయి, పియర్స్ మొదలైన పండ్లను ఎంచుకోవాలి.

# చిన్న గదులు పెద్దవిగా



కొందరి ఇళ్లు ఉండడానికి చిన్నవే కాని చూసేందుకు చాలా పెద్దగా కనిపిస్తాయి. మీ ఇల్లు కూడా చిన్నదే అయినా పెద్దగా కనిపించాలంటే ఇంటీరియర్ విషయంలో జాగ్రత్తపడితే సరిపోతుంది అంటున్నారు డిజైనర్లు.

చిన్న గది అనగానే లైట్ కలర్ వాడాలి అనుకుంటారు. కాని అది అపోహ మాత్రమే. ఆ గదిని మీరు ఎందుకు ఉపయోగిస్తున్నారు అనే దాన్నిబట్టి కలర్ ఎంపికచేసుకోవాలి. అది బెడ్‌రూమ్ అయితే వామ్ కలర్స్, బాతరూమ్ అయితే కూల్ షేడ్స్ వాడాలి. ముదురు నీలం రంగు వేస్తే హాయిగా అనిపిస్తుంది.

గోడలకు పెయింట్ వేసేటప్పుడు సీలింగ్‌కు పది సెంటిమీటర్లు కిందనుంచి వేయాలి. వదిలేసిన దానికి తెలుపు పెయింట్ వేయాలి. తెలుపు రంగును వాడడం వల్ల సీలింగ్ ఎత్తుగా అనిపిస్తుంది. దాంతో గది పొడవుగా ఉన్నట్టు కనిపిస్తుంది. క్రిస్ప్ వైట్ కలర్‌కి తగ్గట్టుగా టీల్ టోన్స్ (బ్లూ, గ్రీన్ రంగుల మిశ్రమం) వాడితే చాలా బాగుంటుంది.

సన్నగా ఉన్న కారిడార్ గోడలకి ఇరుచివర్లా ముదురు రంగులు వేస్తే విశాలంగా ఉన్న లుక్ వస్తుంది. డ్రమాటిక్ లుక్ కావాలంటే రిచ్ రెడ్ వేసి చూడండి.

గదుల్లో వాడే ఫ్యాబ్రిక్, ఫర్నిచర్‌లకు దగ్గరి రంగులనే గోడలకు పెయింట్ చేయాలి. ఇలా చేయడం వల్ల చూడగానే ప్రశాంతమైన భావన కలుగుతుంది. గది కూడా ఉన్నదానికంటే పెద్దదిగా కనిపిస్తుంది. ఇందుకు గ్రీన్ కలర్ షేడ్స్ బాగుంటాయి.

చిన్న గదికి ఉడ్‌వర్క్, మౌల్డింగ్స్ చేయించుకునేటప్పుడు అవి గోడ రంగుకంటే ఒక షేడ్ డార్క్ ఉండేలా జాగ్రత్తపడాలి. ఇలా చేయడం వల్ల కాంట్రాస్ట్‌గా ఉండి గది పెద్దదిగా కనిపిస్తుంది. లేత బూడిద రంగు గోడలకు, ముదురు బూడిద రంగు ఉడ్‌వర్క్ చేయిస్తే అధునాతనంగా ఉంటుంది.

గోడలకు పెయింట్ చేశాక పెద్ద పెద్ద అద్దాలు పెట్టడం వల్ల ఆ గది వైశాల్యం రెండింతలు పెరిగినట్టు అనిపించి ఉన్నదానికంటే పెద్దదిగా కనిపిస్తుంది.




# స్టాక్ మార్కెట్లు క్రాష్.. 1,235 పాయింట్లు పతనమైన సెనెక్స్..



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 1200 పాయింట్లకుపైగా పతనమైంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రతికూల పవనాలతో పాటు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల పెట్టుబడులను ఉప సంహరించుకున్నారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ట్రంప్ ట్రేడ్ పాలసీని దృష్టిలో పెట్టుకొని పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించారు. పలు దేశాలపై సుంకాలను అమలు చేయనున్నట్లు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. దాంతో ప్రపంచ మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతిన్నది. ఈ ప్రభావం దలాల్ స్ట్రీట్‌పై సైతం పడింది. ఈ క్రమంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. క్రితం సెషన్‌తో పోలిస్తే సూచీలు 77,261.72 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలయ్యాయి.

ఆ తర్వాత కొద్దిసేపటికే మార్కెట్లు పతనమయ్యాయి. ఇక దశలోనూ మార్కెట్లు కోలుకోలేదు. ఇంట్రాడేలో 77,337.36 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెనెక్స్.. అత్యల్పంగా 75,641.87 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. ఇక చివరకు 1,235.08 పాయింట్ల నష్టంతో 75,838.36 వద్ద ముగిసింది. నిఫ్టీ 299.45 పాయింట్లు పతనమై.. 23,045.30 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,019 షేర్లు లాభపడ్డాయి. మరో 2,552 షేర్లు పతనం కాగా.. 79 షేర్లు మారలేదు. నిఫ్టీలో ట్రెంట్, అదానీ పోర్ట్స్, ఎన్‌టీపీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, ఎన్‌బీఐ అత్యధికంగా నష్టపోయాయి. అపోలో హాస్పిటల్స్, బీపీసీఎల్, టాటా కన్స్యూమర్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, శ్రీరామ్ ఫైనాన్స్ లాభపడ్డాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్,

## టీవీఎస్ ఎలక్ట్రిక్ ఆటో





**న్యూఢిల్లీ- నవభూమి:** ఎలక్ట్రిక్ వాహన పరిధిని మరింత విస్తరించడంలో భాగంగా టీవీఎస్ మోటర్..మరో ఎలక్ట్రిక్ ఆటోను అందుబాటులోకి తీసుకొచ్చింది. కింగ్ ఈవీ మ్యాక్స్ పేరుతో విడుదల చేసిన ఈ ప్యాసింజర్ ఎలక్ట్రిక్ త్రి-చక్ర వాహనం ధర రూ.2.95 లక్షలుగా నిర్ణయించింది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. సింగిల్‌చార్జింగ్‌తో 179 కిలోమీటర్లు ప్రయాణించనున్నదని కంపెనీ డైరెక్టర్, సీఈవో కేఎన్ రాధాకృష్ణన్ తెలిపారు. వ్యూహాత్మక ఈవీ వ్యాపారంలో భాగంగా ఈ నయా వాహనాన్ని విడుదల చేసినట్లు, ప్రస్తుతానికి ప్యాసింజర్ వాహనాన్ని విడుదల చేసినట్లు, భవిష్యత్తులో కార్గో వెర్షన్ కూడా అందుబాటులోకి తీసుకురావాలనుకుంటున్నట్లు చెప్పారు. ఇందుకోసం సంస్థ రూ.125 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం దేశీయంగా నెలకు 16 వేల యూనిట్ల ఆటోలు అమ్ముడవుతుండగా, భవిష్యత్తులో పెరిగే అవకాశం ఉన్నదన్నారు.

## స్మార్ట్ బజార్ ఫుల్ పైసా వసూల్




**హైదరాబాద్ - నవభూమి:** మరోసారి ప్రత్యేక ఆఫర్లను తీసుకొచ్చింది స్మార్ట్‌బజాజ్. ఫుల్ పైసా వసూల్ పేరుతో ప్రకటించిన ఈ ప్రత్యేక ఆఫర్ ఈ నెల 22 నుంచి 26 వరకు ఐదు రోజులపాటు అన్ని రకాల ఉత్పత్తులను తగ్గింపు ధరకు విక్రయిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఉన్న 900కి పైగా స్టోర్లలో ఈ ఆఫర్ అందుబాటులో ఉంచినట్లు తెలిపింది. ఐదు కిలోల బియ్యం, 3 లీటర్ల నూనె ప్యాకెట్లు కలుపుకొని రూ.799కి విక్రయిస్తున్న సంస్థ..మూడు శీతల పానియాలు కొనుగోలు చేసిన వారికి ఒక్కటి ఉచితంగా అందిస్తున్నది. అలాగే రెండు బిస్కెట్ ప్యాకెట్లపై ఒక్కటి ఫ్రీ, డిటర్జెంట్లపై 33 శాతం తగ్గింపు ధరకే విక్రయిస్తున్నది. వీటితోపాటు ఇతర ఉత్పత్తులపై రాయితీని ఇస్తున్నది.

## గుడ్ న్యూస్.. పడిపోయిన గోల్డ్, సిల్వర్ రేట్లు



**హైదరాబాద్ - నవభూమి:**బంగారం వెండి కొనుగోలు చేయాలని చూస్తున్న వారికి గుడ్ న్యూస్. ఎందుకంటే నిన్న స్థిరంగా ఉన్న పుత్తడి ధరలు ఈరోజు ఉదయం నాటికి తగ్గుముఖం పట్టాయి. ఈ నేపథ్యంలో నేడు జనవరి 21, 2025న) ఉదయం 6.35 గంటల నాటికి https://bullions.co.in ప్రకారం దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 470 తగ్గి రూ. 78,620కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 431 పడిపోయి రూ. 72,068కు చేరింది. ఇదే సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 78,880గా ఉండగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 72,307 స్థాయికి చేరుకుంది.

**వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..**

ఇక వెండి రేట్ల విషయానికి వస్తే నేడు ఢిల్లీలో వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. ఈ క్రమంలో కిలో వెండి ధర 90 రూపాయలు తగ్గి రూ. 91,290కి చేరింది. ఇక హైదరాబాద్, విజయవాడలో కూడా కేజీ వెండి రేటు రూ. 90 తగ్గి రూ. 91,590కి చేరుకుంది.

దేశంలోని ప్రధాన నగరాల్లో 22 క్యారెట్, 24 క్యారెట్ గోల్డ్ ధరలు
ముంబైలో రూ. 72,197 రూ. 78,760
కోల్‌కతాలో రూ. 72,096 రూ. 78,650
చెన్నైలో రూ. 72,408 రూ. 78,990
హైదరాబాద్‌లో రూ. 72,307 రూ. 78,880
విజయవాడలో రూ. 72,307 రూ. 78,880
ఢిల్లీలో రూ. 72,068 రూ. 78,620
బెంగళూరులో రూ. 72,252 రూ. 78,820
జైపూర్‌లో రూ. 72,188 రూ. 78,750

**బంగారం స్వచ్ఛత తెలుసుకోవడం ఎలా?**

బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) ద్వారా హాల్ మార్కులు ఇస్తారు. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999, 23 క్యారెట్‌లపై 958, 22 క్యారెట్‌పై 916, 21 క్యారెట్‌పై 875, 18 క్యారెట్‌పై 750 అని రాసి ఉంటుంది. ఎక్కువగా బంగారాన్ని 22 క్యారెట్లలో విక్రయిస్తుండగా, కొందరు 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తున్నారు. 24 క్యారెట్ల బంగారం 99.9% స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారంలో 9% రాగి, వెండి, జింక్ వంటి ఇతర లోహాలను కలపడం ద్వారా ఆభరణాలను తయారు చేస్తారు.

# ఎల్ అండ్ టీ ఫైనాన్స్ లిమిటెడ్ డిసెంబర్ 31,2024 తో ముగిసిన తొమ్మిది నెలలకు ఏకీకృత పన్ను లాభం ..

## రూ. 2,007 కోట్లుగా నమోదు చేసింది, ఇది డిసెంబర్ 31,2023 తో ముగిసిన తొమ్మిది నెలల్లో 14% వృద్ధి

**న్యూఢిల్లీ- నవభూమి:**డిసెంబర్ 31, 2024తో ముగిసిన మూడవ త్రైమాసికంలో, L&T ఫైనాన్స్ ముఖ్యమైన మైలురాళ్లను సాధించింది, ఇందులో RAISE '24, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ మరియు ఇన్సూరెన్స్ సెక్టార్‌లో భారతదేశంలోని ప్రముఖ %AI% ఈవెంట్‌ను నిర్వహించడంతోపాటు, నాలెడ్జిబుల్ %AI ని ప్రారంభించింది. పవర్డ్ వర్చువల్ హెూమ్ లోన్ అడ్వైజర్, వినియోగదారుల రుణాలను విప్లవాత్మకంగా మార్చడానికి Amazon Payతో భాగస్వామ్యం చేయడం పొడిగించడం ఫార్మ్ ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్‌కు 'ప్రాజెక్ట్ సైక్లోప్స్' వున్నాయి.జనవరి 21, 2025, L&T ఫైనాన్స్ లిమిటెడ్ , భారతదేశంలోని ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలలో ఒకటి, డిసెంబర్ 31, 2024తో ముగిసిన తొమ్మిది నెలలకు రూ.2,007 కోట్లకు ఏకీకృత PATని నమోదు చేసింది. డిసెంబర్ 31, 2023తో ముగిసిన తొమ్మిది నెలల్లో 14% వృద్ధి డిసెంబర్ 31, 2024తో ముగిసిన మూడవ త్రైమాసికంలో ఏకీకృత PAT రూ.626 కోట్లుగా ఉంది.డిసెంబర్ 31, 2024తో ముగిసిన మూడవ త్రైమాసికంలో కంపెనీ త్రైమాసిక రిటైల్ పంపిణీని 5% సంవత్సరంతో నమోదు చేసింది. త్రైమాసికంలో రిటైల్ బుక్ సైజు రూ.92,224 కోట్లకు చేరుకుంది, ఇది సంవత్సరానికి 23% వృద్ధిని సూచిస్తుంది.కంపెనీ కస్టమర్-సెంట్రిక్ PLANET యాప్ శక్తివంతమైన డిజిటల్ ఛానెల్‌గా మారింది, డిసెంబర్ 31, 2024 నాటికి గ్రామీణ ప్రాంతాల నుండి 13.8 లక్షల డౌన్‌లోడ్‌లతో సహా 1.5 కోట్ల డౌన్‌లోడ్‌లను అధిగమించింది. ఈ రోజు వరకు, యాప్ ?3,100 కోట్ల కంటే ఎక్కువ కలెక్షన్‌లను మరియు ?10,500 కోట్లకు పైగా (వెబ్ ఆధారిత లావాదేవీలతో సహా) సోర్సింగ్‌ను సులభతరం చేసింది.ఆర్థిక ఫలితాలపై వ్యాఖ్యానిస్తూ, మిస్టర్. సుదీప్తా రాయ్, మేనేజింగ్ డైరెక్టర్ - CEO, LTF% ఇలా అన్నారు, "మైక్రోఫైనాన్స్ రంగంలో కొన్ని స్థూల సవాళ్లు ఉన్నప్పటికీ, మేము పరిస్థితిని సమర్థవంతంగా నిర్వహించాము. రాబోయే రెండు త్రైమాసికాలలో పర్యావరణం మెరుగ్గా ఉంటుందని మేము ఆశిస్తున్నాము.ప్రపంచ స్థాయి క్రెడిట్ అండర్‌రైటింగ్ మానిటరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేసే దిశగా మా పెట్టుబడులు మరియు ప్రయత్నాలు నిరంతరం కొనసాగాయి. అదే విధంగా, మా తదుపరి తరం త్రీ-డైమెన్షనల్ క్రెడిట్ అండర్‌రైటింగ్ ఇంజిన్ 'ప్రాజెక్ట్ సైక్లోప్స్' టూ-వీలర్ ఫైనాన్స్‌లో 100% డీలర్‌షిప్‌లకు విస్తరించబడింది మరియు వ్యవసాయ సామగ్రి ఫైనాన్స్ వ్యాపారం కోసం కూడా అమలు చేయబడింది.లెండింగ్ ల్యాండ్‌స్కేప్‌లో ఇన్నోవేషన్ కోసం మా అన్వేషణలో, ప్లాట్‌ఫారమ్ ద్వారా అత్యాధునిక క్రెడిట్ సొల్యూషన్‌లను అభివృద్ధి చేయడానికి మరియు అందించడానికి Amazon Payతో L&Tవ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రారంభించింది. మేము ఫోన్‌పే భాగస్వామ్యాన్ని వ్యక్తిగత రుణాలకు కూడా విస్తరించాము, మా వినియోగదారులకు సజావు డిజిటల్ రుణ అనుభవాన్ని అందిస్తాము.



అదనంగా, మేము గృహ రుణ అనుభవాన్ని విప్లవాత్మకంగా మార్చే AI-ఆధారిత చాట్‌బాట్, నాలెడ్జిబుల్ AIని ప్రారంభించాము. అలాగే, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, మరియు ఇన్సూరెన్స్ సెక్టార్‌లో AI వాస్తవ-ప్రపంచ అనువర్తనాలపై దృష్టి సారించిన భారతదేశంలోని ప్రీమియర్ L&T ఈవెంట్ RAISE 24ని హోస్ట్ చేయ డం మా కోసం గర్వకారణంగా ఉంది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, మా కస్టమర్‌లకు మెరుగైన సేవలందించేందుకు ఆవిష్కరణలను నడపడం మా ఆఫర్‌లను మరింత మెరుగుపరచడం పట్ల మేము అంకితభావంతో కొనసాగుతాము. డిసెంబర్ 31, 2024తో ముగిసిన మూడవ త్రైమాసికానికి చక్కని రిటైల్ పంపిణీలు మరియు బుక్‌లతో తన విజయకథను కొనసాగించింది:

**గ్రామీణ వ్యాపారం ఫైనాన్స్:**

బుక్ సైజు రూ. 26,231 కోట్లు వర్సెస్ రూ. 23,110 కోట్లు, 14% పెరుగుదల

వితరణ రూ. 4,599 కోట్లు వర్సెస్ రూ. 5,476 కోట్లు, 16% తగ్గింది

ఒక సవాళ్లతో కూడిన వ్యాపార పరిసరాల నేపథ్యంలో, వ్యాపారంలో రిస్క్‌ను సమతుల్యంగా పరిమాణం చేసే పంపిణీ వ్యూహాన్ని అనుసరించారు.

రైతు ఫైనాన్స్:

బుక్ పరిమాణం రూ.15,075 కోట్లు వర్సెస్ రూ. 13,845 కోట్లు, YoY 9% పెరుగుదల

వితరణ రూ. 2,495 కోట్లు వర్సెస్ రూ. 2,027 కోట్లు, YoY 23% పెరుగుదల

సగటు రుతుపవనాల కంటే మెరుగ్గా ఉండటం మరియు పండుగ సీజన్ డిమాండ్‌తో విభాగంలో వృద్ధి

టూ-వీలర్ ఫైనాన్స్:

బుక్ సైజు రూ. 12,676 కోట్లు వర్సెస్ రూ. 10,447 కోట్లు, YoY 21% పెరుగుదల

వితరణ రూ. 2,414 కోట్లు వర్సెస్ రూ. 2,540 కోట్లు, YoY 5% తగ్గింది

డాక్యుమెంటేషన్ క్రెడిట్ గార్డ్‌రైళ్లు మరింత బలపడిన కారణంగా, మెరుగైన నాణ్యత గల క్రెడిట్‌ను పొందేందుకు పరీక్షించబడిన కస్టమర్లను లక్ష్యంగా చేసుకోవడంతో పాటు ప్రైమ్ కస్టమర్లకు మళ్లింపు కలిగిన సమన్వయిత పంపిణీ వ్యూహాన్ని అనుసరించారు.

వ్యక్తిగత రుణాలు:బుక్ సైజు రూ. 7,820 కోట్లు వర్సెస్ రూ. 6,427 కోట్లు, YoY 22 పెరుగుదల

వితరణ రూ. 1,642 కోట్లు వర్సెస్ రూ. 847 కోట్లు, YoY 94% పెరుగుదల

డిజిటల్ భాగస్వామ్యాలు మరియు ప్రధాన విభాగాలలో వృద్ధిని సాధించడం ద్వారా వృద్ధికి సహాయపడింది.

**గృహ రుణాలు ఆస్తిపై రుణాలు:**

బుక్ సైజు రూ. 23,461 కోట్లు వర్సెస్ రూ. 16,654 కోట్లు, YoY41% పెరుగుదల

%శీ% వితరణ రూ. 2,475 కోట్లు వర్సెస్ రూ. 1,998 కోట్లు, YoY 24% పెరుగుదల

పంపిణీ మార్గాలు మరియు భాగస్వామ్యాలపై దృష్టి కేంద్రీకరించడంతో వృద్ధి సాధించబడింది. అదే సమయంలో, ఒక సహజమైన సురక్షిత పోర్ట్‌ఫోలియో పనితీరును నిర్వహించింది

SME% ఫైనాన్స్:బుక్ సైజు రూ. 5,817 కోట్లు వర్సెస్ రూ. 3,078 కోట్లు, YoY 89% పెరుగుదల

# టెక్నో స్పార్క్ 30సీ 5జీలో కొత్త వేరియంట్.. ధరెంతంటే..?!




**హైదరాబాద్ - నవభూమి:** ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ టెక్నో తన టెక్నో స్పార్క్ 30సీ ఫోన్‌లో కొత్త ర్యామ్ ప్లస్ వేరియంట్‌ను సోమవారం ఆవిష్కరించింది. తాజాగా 8జీబీ ర్యామ్ విత్ 128జీబీ స్టోరేజీ వేరియంట్ మంగళవారం నుంచి అందుబాటులో ఉంటుంది. టెక్నో స్పార్క్ 30సీ ఫోన్ ఆవిష్కరించిన నాలుగు నెలల తర్వాత కొత్త వేరియంట్ తీసుకొచ్చింది. టెక్నో స్పార్క్ 30సీ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ప్రాసెసర్, 48-మెగా పిక్సెల్ రేర్ కెమెరా యూనిట్, 18వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5,000ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది.

**టెక్నో స్పార్క్ 30సీ ధరలు ఇలా**

టెక్నో స్పార్క్ 30సీ ఫోన్ న్యూ 8జీబీ ర్యామ్ ం 128జీబీ స్టోరేజీ వేరియంట్ రూ. 12,999లకు లభిస్తుంది. ఈనెల 21 నుంచి ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌కార్ట్‌తోపాటు రిటైల్ స్టోర్లలో అందుబాటులో ఉంటుంది. ఈ ఫోన్ అరోరా క్లౌడ్ , అజూర్ స్కై మిడ్‌నైట్ షాడో రంగుల్లో లభిస్తుంది. ఈ ఫోన్ రోజువారీగా రూ.44 చొప్పున 10 నెలల ఈఎంఐ ప్లాన్‌తో కొనుగోలు చేయొచ్చు.

టెక్నో స్పార్క్ 30సీ ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ వేరియంట్, 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్లతోపాటు న్యూ 8జీబీ ర్యామ్ ప్లస్ 128జీబీ స్టోరేజీ వేరియంట్ అందుబాటులో ఉంటుంది. టెక్నో స్పార్క్ 30సీ ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.9,999, 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.10,499 లకు లభిస్తుంది.

**టెక్నో స్పార్క్ 30సీ 5జీ స్పెషిఫికేషన్స్**

టెక్నో స్పార్క్ 30సీ 5జీ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ హెచ్ఐఓఎస్ 14 వర్షన్‌పై పని చేస్తుంది. ఈ ఫోన్ 6.67-అంగుళాల హెచ్‌డీ (720 %ఇ% 1,600 పిక్సెల్స్) ఎల్‌సీడీ స్క్రీన్ విత్ 120హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్ కలిగి ఉంటుంది. ఈ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 6300 చిప్‌సెట్ ప్రాసెసర్‌తో పని చేస్తుంది. 8జీబీ ర్యామ్‌ను వర్చువల్‌గా మరో 8 జీబీ ర్యామ్ పెంచుకోవచ్చు. 128 జీబీ స్టోరేజీ కెపాసిటీని మైక్రో ఎస్డీ కార్డు సాయంతో ఒక టిగా బైట్ వరకూ పెంచుకోవచ్చు.

టెక్నో స్పార్క్ 30సీ 5జీ ఫోన్ 48- మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్ 582 రేర్ కెమెరా సెన్సర్ విత్ ఎల్ఈడీ ఫ్లాష్ లైట్ ఉంటుంది. సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8- మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటుంది. ఈ ఫోన్ ద్యుయల్ స్టీరియో స్పీకర్స్ విత్ డోల్బీ ఆట్మోస్ సపోర్ట్‌తో వస్తోంది. ఆల్ డైరెక్షనల్ ఎన్ఎఫ్‌సీ, ఐఆర్ రిమోట్, ఐపీ 54 స్ప్లాష్ అండ్ డస్ట్ రెసిస్టెన్స్ ఉంటుంది. టెక్నో స్పార్క్ 30సీ 5జీ ఫోన్ 18వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5,000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది.

# కంట్రోల్‌ఎస్ డాటాసెంటర్ పార్క్




**హైదరాబాద్ - నవభూమి:**ప్రముఖ టెక్నాలజీ సేవల సంస్థ కంట్రోల్‌ఎస్..హైదరాబాద్‌లో 40 ఎకరాల స్థలంలో నూతన డాటాసెంటర్ పార్క్‌ను నెలకొల్పబోతున్నట్లు ప్రకటించింది. నగరానికి సమీపంలోని చంద్రవెల్లి ఇండస్ట్రీయల్ పార్క్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న ఈ డాటా సెంటర్ పార్క్ సామర్థ్యం 600 మెగావాట్లు. ప్రస్తుతం సంస్థ 52 మెగావాట్ల కెపాసిటీ సామర్థ్యం కలిగివున్నది. ఈ పార్క్ అందుబాటులోకి వస్తే మొత్తం సామర్థ్యం 600 మెగావాట్లకు పైకి చేరుకోనున్నది. ఈ సందర్భంగా కంట్రోల్‌ఎస్ డాటాసెంటర్స్ లిమిటెడ్ చైర్మన్ శ్రీధర్ పిన్నపురెడ్డి మాట్లాడుతూ..భారత్‌లో అత్యధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్న రాష్ర్టాల్లో తెలంగాణ ముందు వరుసలో ఉన్నదని, వ్యాపార విస్తరణలో భాగంగా ఇక్కడ డాటాసెంటర్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ప్రస్తుతం సంస్థకు హైదరాబాద్‌లో మూడు డాటాసెంటర్లతోపాటు ముంబై, చెన్నై, బెంగళూరు, నోయిడా, కోల్‌కతాలో కూడా సెంటర్లు ఉన్నాయి. భారత్‌లో 1,300 మెగావాట్ల సామర్థ్యం కలిగిన డాటా సెంటర్లు ఉండగా, 2026 నాటికి ఇది 1,800 మెగావాట్లకు చేరుకోనున్నదని సర్వేలు అంచనావేస్తున్నాయి. భారత్‌లో డిజిటల్ ట్రాన్స్‌పర్మేషన్, ఏఐ, క్లౌడ్, ప్రాంతీయంగా డాటా సేవలకు డిమాండ్ అధికంగా ఉండటం ఇందుకు కారణమని తెలిపింది.

# భారత్ నుంచి బ్రిటన్ దోచుకున్న సొమ్ము రూ.5,607 లక్షల కోట్లు




**దావోస్- నవభూమి:** శతాబ్దకాలానికి పైగా భారత్‌ను పాలించిన బ్రిటన్ మన దేశ సంపదను భారీగా కొల్లగొట్టిన విషయం అందరికీ తెలిసిందే. భారత్ నుంచి బ్రిటన్ ఎంత మేర దోచుకుందనే విషయంపై ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ బయటపెట్టింది. 1765 నుంచి 1900 మధ్య కాలంలో జరిగిన వలస పాలనలో బ్రిటన్ మన దేశం నుంచి ప్రస్తుత విలువ ప్రకారం 64.82 లక్షల కోట్లు డాలర్లు (సుమారు రూ.5,607 లక్షల కోట్లు) దోచుకుందని ఆక్స్‌ఫామ్ తాజా నివేదిక అంచనా వేసింది. అందులో 52 శాతం.. అంటే 33.8 లక్షల కోట్ల డాలర్లు (రూ.2,924 లక్షల కోట్లు) 10 శాతం సంపన్నుల జేబుల్లోకే వెళ్లిందని నివేదిక పేర్కొంది. ఆ డబ్బుతో బ్రిటన్ రాజధాని లండన్ ఉపరితల భాగాన్ని 50 పౌండ్ల నోట్లతో నాలుగు సార్లు కప్పేయవచ్చని అంటోంది. ప్రస్తుతం యునైటెడ్ కింగ్‌డమ్‌లోని చాలావరకు కుబేర కుటుంబాల సంపద వలసపాలన సమయంలో ఆర్జించిందేనని రిపోర్టు పేర్కొంది. 1750లో ప్రపంచ పారిశ్రామిక ఉత్పత్తిలో దాదాపు 25 శాతం వాటా భారత ఉపఖండానిదేనని, 1900 నాటికది 2 శాతానికి పడిపోయిందని ఆక్స్‌ఫామ్ నివేదిక వెల్లడించింది.

## బిలియనీర్ల జాతర.. వారానికి నలుగురు కొత్త కోటీశ్వరులు



**దావోస్- నవభూమి:** ప్రపంచవ్యాప్తంగా సంపన్నుల సంపద వేగంగా పెరుగుతూపోతున్నది. కొత్త బిలియనీర్లూ అంతే స్పీడుగా పుట్టుకొస్తున్నారు. గత ఏడాది సగటున వారానికి నలుగురు బిలియనీర్లు అవతరించారని ఆక్స్‌ఫామ్ తాజా నివేదిక తెలియజేసింది మరి. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వార్షిక సదస్సు (డబ్ల్యూఈఎఫ్) సందర్భంగా 'టేకర్స్ నాట్ మేకర్స్' పేరిట ఆక్స్‌ఫామ్ సోమవారం ఈ నివేదికను విడుదల చేసింది. ఏటా ఈ సదస్సు తొలిరోజు అంతర్జాతీయ అసమానతలపై ఈ ప్రతిష్ఠాత్మక నివేదికను విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. కాగా, ఈసారి రిపోర్టు పేరుకు తగ్గట్టుగానే.. ప్రపంచంలోని ధనికులకు, మిగతా జనాభాకు మధ్యనున్న సంపద అంతరాన్ని గట్టిగానే ఆవిష్కరించడం విశేషం.

మూడు రెట్లు వేగంగా..

2023తో పోల్చితే 2024లో ప్రపంచంలోని శ్రీమంతుల సంపద మూడు రెట్లు వేగంగా పెరగడం గమనార్హం. ప్రపంచ బిలియనీర్ల సంపద ఏకంగా ఈ ఒక్క ఏడాదే 2 లక్షల కోట్ల డాలర్లు (రూ.170 లక్షల కోట్లు) పెరిగిపోయింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 10 మంది అత్యంత ధనవంతులు కలిసి నిరుడు రోజూ సగటున 100 మిలియన్ డాలర్లు సంపాదించారని ఆక్స్‌ఫామ్ పేర్కొన్నది. అంతేగాక వీరి సంపదలో 99 శాతం కోల్పోయినా ఇంకా వారు బిలియనీర్లుగానే ఉండొచ్చని చెప్తూ ప్రస్తుతం వారెంత ధనవంతులో చెప్పే ప్రయత్నం చేసింది. నిజానికి 2023లో రోజుకు 6.85 డాలర్ల కంటే తక్కువ ధనంతో బతుకు వెళ్లదీసినవారు 360 కోట్ల మంది అని ప్రపంచ బ్యాంక్ గణాంకాలు చెప్తున్నాయి. ప్రపంచ జనాభాలో ఇది దాదాపు సగానికి సమానం కావడం గమనార్హం. అయితే 1990 నుంచి ఆర్థిక సంక్షోభాలు, సంఘర్షణలు, వాతావరణ మార్పులు పెద్ద ఎత్తున ఉంటున్నా.. పేదరికంలో జీవిస్తున్నవారి సంఖ్య మాత్రం బాగానే తగ్గిందని చెప్పవచ్చుంటూ ఆక్స్‌ఫామ్ పేర్కొన్నది.

లండన్‌పై పర్చినా మిగిలే ఉంటది

1765 నుంచి 1900 మధ్య సాగిన వలసవాదంలో భారత్ నుంచి బ్రిటన్‌కు చేరిన సంపద విలువ ఇప్పుడు 64.82 ట్రిలియన్ డాలర్లుగా ఉంటుందని తాజా నివేదికలో ఆక్స్‌ఫామ్ వెల్లడించింది. ఇక ఇందులో సగానికిపైగా అక్కడున్న శ్రీమంతుల్లో 10 శాతం మంది వద్దే ఉన్నదని, దాని విలువ 33.8 ట్రిలియన్ డాలర్లుగా పేర్కొన్నది. బ్రిటీష్ 50 పౌండ్ నోట్లతో లండన్ నగరం మొత్తాన్ని నాలుగుసార్లు పరిచినా ఇంకా ఆ విలువను అందుకోలేమని ఈ సందర్భంగా ఆక్స్‌ఫామ్ వ్యాఖ్యానించడం గమనార్హం. కాగా, వ్యాపారం పేరుతో భారత్‌కు వలస వచ్చిన ఆంగ్లేయులు.. ఇక్కడి అపారమైన సంపదను వారి దేశానికి కొల్లగొట్టుకుపోయారని చరిత్ర చెప్తున్న నేపథ్యంలో తాజా నివేదిక ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది.

ఆక్స్‌ఫామ్ నివేదిక ముఖ్యాంశాలు

ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన ఎలాన్ మస్క్ సంపద విలువ 400 బిలియన్ డాలర్లను దాటేసింది. త్వరలో ట్రిలియనీర్ హోదాను కూడా మస్క్ అందుకుంటారని అంచనా.

ప్రస్తుత పరిస్థితులనుబట్టి 2034కల్లా ప్రపంచవ్యాప్తంగా ఐదుగురు ట్రిలియనీర్లు అవతరించవచ్చు. ఏడాది క్రితం ఈ అంచనా ఒక్క ట్రిలియనీర్‌గానే ఉండటం గమనార్హం.

2020 నుంచి 2023 మధ్య బిలియనీర్ల సంపద రెట్టింపైంది. కరోనా ప్రభావం సంపద సృష్టిపై పెద్దగా లేదన్న అభిప్రాయాలు. అయితే ఇదే సమయంలో పేదరికంలోకి దాదాపు 500 కోట్ల జనాభా.

ధనిక, పేద మధ్య తారతమ్యం దక్షిణాది దేశాల్లోనే ఎక్కువ. ఆఫ్రికా, ఆసియా, మిడిల్ ఈస్ట్ వంటి ప్రాంతాల్లో ఆదాయంలో 20 శాతం 1 శాతం సంపన్నుల చేతుల్లోకే వెళ్తున్నది. ఐరోపా దేశాలతో పోల్చితే ఇది రెట్టింపు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
హైదరాబాద్
బుధవారం
22 । జనవరి । 2025





## బ్యాటరీ ఉంటే చార్జీల మోతే.. క్యాబ్ అగ్రిగేటర్ల మాయాజాలం!

**న్యూఢిల్లీ- నవభూమి:** ప్రస్తుత ఆధునిక యుగంలో ప్రతి అవసరానికీ చాలా మంది ఆన్‌లైన్‌పైనే ఆధారపడుతున్నారు. ఆహార అవసరాల కోసం ఫుడ్ డెలివరీ యాప్‌లను, ప్రయాణాల కోసం రైడ్ హెయిలింగ్ సర్వీసులను ఆశ్రయిస్తున్నారు. కానీ, ఆ ప్లాట్‌ఫామ్‌లు అనుసరిస్తున్న ప్రైసింగ్ విధానంపై నిత్యం అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వాటి చార్జీలు ఒక్కో ఫోన్‌లో ఒక్కో రకంగా ఉంటున్నాయని, వేర్వేరు ధరలతో తమను మోసగిస్తున్నాయని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ క్యాబ్ సంస్థ 'ఉబర్' తన కస్టమర్ల నుంచి వసూలు చేస్తున్న చార్జీల తీరుపై ఢిల్లీకి చెందిన




రిషభ్ సింగ్ అనే ఆంత్రప్రెన్యూర్ ఓ ప్రయోగాన్ని నిర్వహించారు. అందుకోసం రెండు ఆండ్రాయిడ్ ఫోన్లు, మరో రెండు ఐఫోన్లను ఉపయోగించారు. వాటన్నింటిలో ఒకే ఉబర్ ఖాతాతో లాగిన్ అయ్యారు. తద్వారా ఒకే సమయంలో ఒకే విధమైన రైడ్‌లకు చార్జీలు ఎలా మారిపోతున్నాయో పరిశీలించారు.ఎ్ఞఈ ప్రయోగంలో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆ ఫోన్లలో చార్జీలతోపాటు, డిస్కౌంట్లలోనూ తేడాలు కనిపించాయి. ఒక ఫోన్‌లో 13 శాతం, మరో ఫోన్‌లో 50 శాతం రాయితీ ఇస్తున్నట్టు దర్శనమిచ్చింది. దీంతో వినియోగదారుల నుంచి 'ఉబర్' వసూలు చేస్తున్న చార్జీలు డివైజ్ ప్లాట్‌ఫామ్ (ఆపరేటింగ్ సిస్టమ్)ను బట్టి వేర్వేరుగా ఉంటున్నట్టు తేలింది.

## మహా కుంభమేళాలో భక్తుల సేవలో గౌతమ్ అదానీ..



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్‌రాజ్ లో కన్నుల పండువగా మహా కుంభమేళా జరుగుతున్నది. రోజుకు కోటి మందికిపైగా భక్తులు ఈ మహా కుంభమేళాకు తరలివస్తున్నారు. తొలి 8 రోజుల్లోనే 8.81 కోట్ల మంది భక్తులు మహా కుంభమేళాలో పాల్గొన్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. తాజాగా అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ గౌతమ్ అదానీ మహా కుంభమేళాకు వెళ్లారు. అక్కడ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మహా కుంభమేళాలో ఇస్కాన్ టెంపుల్ వాళ్లు ఏర్పాటు చేసిన ప్రసాద వితరణ క్యాంపులో అదానీ తన సేవలు అందించారు. ప్రసాదం తయారీలో ఆయనలో పాల్గొన్నారు. ఇస్కాన్ టెంపుల్ వారితో కలిసి ఆయన ఈ సేవ చేశారు. కుంభమేళా జరిగినన్ని రోజులు అంటే జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు కూడా తమ క్యాంపులో ప్రసాద వితరణ జరుగుతుందని ఇస్కాన్ టెంపుల్ వారు తెలిపారు.

## ఢిల్లీలో ఫ్లయింగ్ పాస్ట్ రిహార్సల్స్..



**ఢిల్లీ-నవభూమి:** భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల కు ముందు దేశ రాజధాని ఢిల్లీలో ఫ్లయింగ్ పాస్ట్ రిహార్సల్స్ నిర్వహిస్తున్నారు. ఢిల్లీలోని కర్తవ్యపథ్ లో ఈ రిహార్సల్స్ జరుగుతున్నాయి. వాయుసేనకు చెందిన యుద్ధ విమానాలు, హెలిక్యాప్టర్‌లు, విమానాలతో ఎయిర్‌ఫోర్స్ సిబ్బంది చేస్తున్న విన్యాసాలు అబ్బురపరుస్తున్నాయి. ప్రతి ఏడాది రిపబ్లిక్ డే వేడుకలకు ముందు ఫ్లయింగ్ పాస్ట్ రిహార్సల్స్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది.అదేవిధంగా ప్రతి ఏడాది ఒక విదేశీ అధినేతను భారత రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా ఆహ్వానించడం కూడా ఆనవాయితీగా కొనసాగుతున్నది. కరోనా సమయంలో రెండేళ్లు తప్ప ఈ ఆనవాయితీకి ఎప్పుడూ బ్రేక్ పడలేదు. ఈసారి గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో చీఫ్ గెస్టుగా వస్తున్నారు. రిపబ్లిక్ డే వేడుకలకు ముందు కర్తవ్యపథ్‌లో నిర్వహిస్తున్న ఫ్లయింగ్ పాస్ట్ రిహార్సల్స్‌కు సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు.

## 8 రోజుల్లో 9 కోట్ల మంది పుణ్యస్నానాలు.. కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తులు



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. త్రివేణీ సంగమంలో స్నానాలు చేసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి అంచనాలకు మించి తరలివస్తున్నారు. ఈ కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ అంటే ఎనిమిది రోజుల వ్యవధిలో దాదాపు 9 కోట్ల మంది త్రివేణీ సంగమం లో పుణ్యస్నానాలు ఆచరించారు.ఈనెల 13వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ 8.81 కోట్ల మంది భక్తులు ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించి పుణ్యస్నానాలు ఆచరించినట్లు అధికారులు తాజాగా వెల్లడించారు. తొలిరోజైన సోమవారం 1.65 కోట్ల మందికిపైగా పుష్య పూర్ణిమ స్నానాలు ఆచరించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత రెండో రోజైన మకర సంక్రాంతి రోజునే (మంగళవారం) 3.5 కోట్ల మందికిపైగా వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. మూడో రోజు కూడా కోటి మంది దాకా భక్తులు త్రివేణి సంగమానికి వచ్చారు.

## తెలంగాణ ట్రస్టుకు బద్రీనాథ్ కేదార్‌నాథ్ ఆలయ కమిటీ నోటీసులు



**గోపేశ్వర్-నవభూమి:** ఉత్తరాఖండ్‌కు చెందిన బద్రీనాథ్ కేదార్‌నాథ్ ఆలయ కమిటీ(.. తెలంగాణకు చెందిన ఓ ట్రస్టుకు నోటీసులు జారీ చేసింది. బద్రీనాథ్, కేదార్‌నాథ్ ఆలయాలకు చెందిన నమోనాలను తెలంగాణలో నిర్మించేందుకు ఓ ట్రస్టు ప్లాన్ చేసింది. హిమాలయాల్లోని ఆ గుళ్ల నమోనాలను పునర్ సృష్టించవద్దు అని కమిటీ తన నోటీసులో పేర్కొన్నది. సోమవారమే ఆ నోటీసులు జారీ అయ్యాయి.ఆలయ కమిటీకి చెందిన మీడియా ఆఫీసర్ హరీశ్ గౌర్ ఆ ప్రెస్‌నోట్ రిలీజ్ చేశారు. ఆలయ కమిటీ ప్యానల్‌లోని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విజయ్ ప్రసాద్ తప్లియాల్ దానిపై సంతకం చేశారు. హిమాలయ పర్వతాల్లోని బద్రీనాథ్, కేదార్‌నాథ్ క్షేత్రాలను భక్తులు కొన్ని శతాబ్ధాల నుంచి విజిట్ చేస్తున్నారని, అయితే ఆ ఆలయాలకు చెందిన నమోనాలను రీక్రియేట్ చేయడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు కమిటీ తన నోటీసులో తెలిపింది.రెండు వారాల్లోగా తమ నోటీసులకు స్పందించాలని బద్రీనాథ్ కేదార్‌నాథ్ ఆలయ కమిటీ కోరింది. ఒకవేళ స్పందన లేని పక్షంలో.. సివిల్, క్రిమినల్ చర్యలు ఉంటాయని ఆలయ కమిటీ తన నోటీసులో పేర్కొన్నది.

## నో సిగ్నల్ సమస్య ఉండదిక.. త్వరలో అందుబాటులోకి ఇంట్రా సర్కిల్ రోమింగ్

**న్యూఢిల్లీ- నవభూమి:** గ్రామీణ, మారుమూల ప్రాంతాలకు వెళ్లినప్పుడు మొబైల్ సిగ్నల్ లేకపోవడం చాలా ఇబ్బంది పెడుతుంది. మనం వాడే నెట్‌వర్క్ కాకు ండా వేరే నెట్‌వర్క్ సిగ్నల్ ఉన్నా మనం వినియోగించుకోలేని పరిస్థితి ఉంటుంది. ఇప్పుడు ఈ సమస్యకు పరిష్కారం లభించనుంది. ఇందుకు వీలు కల్పించే ఇంట్రా సర్కిల్ రోమింగ్(ఐసీఆర్) సర్వీస్‌ను కేంద్ర టెలికం శాఖ జనవరి 17న ప్రారంభించింది.

## మహా కుంభమేళాతో 12 లక్షల ఉద్యోగాలు.. ఉత్తర్‌ప్రదేశ్ సర్కార్‌కూ కాసుల వర్షం



**న్యూఢిల్లీ- నవభూమి:** మహా కుంభమేళా 2025తో ప్రస్తుతం ప్రయాగ్‌రాజ్ భక్తకోటితో కళకళలాడుతోంది. ఇక ఈ మహా కుంభమేళాతో ఆధ్యాత్మిక పరంగా ఎంతో ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే అదే సమయంలో మహా కుంభమేళాతో ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వానికి రూ.2 లక్షల కోట్ల వ్యాపారం జరగనుంది. అంతేకాకుండా 12 లక్షల తాత్కాలిక ఉద్యోగాల కల్పన జరగనుంది. ఈ 45 రోజుల కార్యక్రమంతో 8 లక్షల మందికి ఉపాధి దొరుకుతుందని అంచనా వేస్తున్నారు.

ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి నిత్యం కోట్లాది మంది భక్తులు హాజరవుతున్నారు. 12 కుంభమేళాలకు ఒకసారి అంటే 144 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ మహా కుంభమేళా 45 రోజుల పాటు సాగనుండగా.. పెద్ద ఎత్తున భక్తులు, సాధువులు విచ్చేస్తున్నారు. ఈసారి మహా కుంభమేళాకు 40 కోట్ల నుంచి 45 కోట్ల మంది భక్తులు రానున్నట్లు అంచనా వేస్తున్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13వ తేదీ నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు ఈ మహా కుంభమేళా సాగనుంది. మహా కుంభమేళా తాత్కాలికంగా 12 లక్షల ఉద్యోగాలు కల్పించనుందని అంచనా వేస్తున్నారు.మహా కుంభమేళాతో ప్రస్తుతం కోట్లాది మంది భక్తులతో కళకళలాడుతున్న ప్రయాగ్‌రాజ్.. 12 లక్షల తాత్కాలిక ఉద్యోగాల సృష్టి జరిగిందని గ్లోబల్ టెక్నాలజీ అండ్ డిజిటల్ టాలెంట్ సొల్యూషన్స్ ప్రొవైడర్ ఎన్ఎల్‌బీ సర్వీసెస్ తాజాగా అంచనా వేసింది. ఈ 12 లక్షల తాత్కాలిక ఉద్యోగాలు.. మొత్తం 8 లక్షల మందికి ఉపాధిని అందించనున్నాయని పేర్కొంది. అనేక రంగాల నుంచి సేకరించిన సమాచారం ప్రకారం ఆ సంస్థ సీఈఓ సచిన్ అలగ్ ఈ లెక్కలు వేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంతో ఉత్తర్‌ప్రదేశ్‌లో ఆర్థికవృద్ధి, తాత్కాలిక ఉపాధి కల్పన జరుగుతుందని సచిన్ అలగ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఈ ప్రభావం ఆ రాష్ట్రంలోని పలు రంగాలపై కనిపిస్తుందని సచిన్ అలగ్ వివరించారు. కేవలం పర్యాటకం, ఆతిథ్య రంగాల్లోనే సుమారు 4.5 లక్షల మందికి ఉపాధి లభించవచ్చని తెలిపారు. హొటల్ స్టాఫ్, టూర్ గైడ్లు, పోర్టర్లు, ట్రావెల్ కన్సల్టెంట్లు, ఈవెంట్ కో-ఆర్డినేటర్లుగా లక్షల మందికి పని దొరుకుతుందని చెప్పారు. ఇక రవాణా రంగంలో డ్రైవర్లు, సప్లై చైన్ మేనేజర్లు, ఇతర సర్వీసులు అందించేందుకు మరో 3 లక్షల మంది అవసరం ఉండొచ్చని పేర్కొన్నారు. తాత్కాలిక వైద్య శిబిరాలతో 1.5 లక్షల మంది నర్సులు, పారామెడికల్, ఇతర మెడికల్ సిబ్బందికి ఉపాధి అవకాశాలు దక్కుతాయని వెల్లడించారు.

## మూడు పెళ్లిళ్లు, ఐదుగురు పిల్లలు...
# డొనాల్డ్ ట్రంప్ పర్సనల్ లైఫ్ తెలుసా?



**వాషింగ్టన్- నవభూమి:** అగ్రరాజ్యం అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పాలిటిక్స్ లోకి రాకముందు సక్సెస్ ఫుల్ వ్యాపారవేత్తగా ఉన్న డొనాల్డ్ ట్రంప్ వ్యక్తిగత విషయాలకు సంబంధించిన సమాచారం ఆసక్తికరంగా మారింది. ఈ సమయంలో ఆయన పర్సనల్ లైఫ్ ఇన్ఫర్మేషన్ గురించి తెలుసుకుందాం...! అమెరికా అధ్యక్షుల్లో ట్రంప్ స్టైల్ వేరని అంటారు. ట్రంప్ ప్రెసిడెంట్ కాకూడదని ప్రపంచ దేశాలు చాలా కోరుకున్నాయని.. అధ్యక్షుడిగా గెలిచిన తర్వాత పలు దేశాలు అందోళనతో ఉన్నాయని చెబుతారు. ఇలా ప్రపంచవ్యాప్తంగా తనకంటూ ప్రత్యేకమైన శైలిని సంపాదించుకున్న ట్రంప్... 1946 జూన్ 14న న్యూయార్క్ లోని క్వీన్స్ లో జన్మించారు.ఫ్రెడ్ - మేరీ దంపతులకు ఉన్న ఐదుగురు సంతానంలో నాలుగోవాడిగా జన్మించిన డొనాల్డ్ ట్రంప్... తాజాగా అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ట్రంప్ తండ్రి ఫ్రెడ్ సక్సెస్ ఫుల్ రియల్ ఎస్టేట్ డెవలపర్ కాగా... డొనాల్డ్ ట్రంప్ తన విద్యాభ్యాసం పూర్తైన తర్వాత తన తండ్రి వ్యాపారంలోనే చేరాడు.. అదే స్థాయిలో సక్సెస్ అయ్యారు. న్యూయార్క్ మిలటరీ అకాడమీలో విద్యాభ్యాసం మొదలుపెట్టిన ట్రంప్.. పెన్సిల్వేనియా యూనివర్శిటీలోని వార్టన్ స్కూల్ ఆఫ్ ఫైనాన్స్ అండ్ కామర్స్ లో విద్యను పూర్తి చేసి 1968లో ఆర్థికశాస్త్రంలో పట్టా పొందారు. అనంతరం తన తండ్రి వ్యాపారంలో చేరి 1971లో ట్రంప్ సంస్థను స్థాపించారు. అనంతరం తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారు. ఇందులో భాగంగా... రియల్ ఎస్టేట్ తో పాటు హోటల్స్, క్యాసినోలు, గోల్ఫ్ కోర్సులు మొదలైనవి ప్రారంభించారు. ఈ క్రమంలో ట్రంప్ 14 కంటే ఎక్కువ పుస్తకాలు రచించగా.. వాటిలో 1987లో రచించిన "ది ఆర్ట్ ఆఫ్ ది డీల్" పుస్తకం అత్యంత ప్రజాధరణ పొందింది. 1980 చివర్లో ట్రంప్ లో రాజకీయ ఆకాంక్షలు మొదలైనట్లు చెబుతారు. ఆ సమయంలో పదవికి పోటీ చేయడానికి విఫలయత్నాలు చేసిన ట్రంప్... 2015 జూన్ 16న అధికారికంగా తన అధ్యక్ష అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు. ఈ క్రమంలో 2016 నవంబర్ 8న డెమొక్రటిక్ అభ్యర్థి హిల్లరీ క్లింటన్ పై విజయం సాధించారు.. అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఇక వైవాహిక జీవితం విషయానికొస్తే... డొనాల్డ్ ట్రంప్ ఇప్పటివరకూ మూడుసార్లు వివాహం చేసుకున్నారు. తొలుత ఇవానాను పెళ్లి చేసుకున్న ట్రంప్.. 1990లో ఆమెకు విడాకులిచ్చారు. వీరికి డొనాల్డ్ ట్రంప్ జూనియర్, ఇవాంక ట్రంప్, ఎరిక్ ట్రంప్ అనే ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆమె 2022లో మరణించింది. ఆమెకు విడాకులు ఇచ్చిన అనంతరం.. టెలివిజన్ నటి మార్లాను వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు ఒక కుమార్తె జన్మించింది. ఆమె పేరు టిఫనీ ట్రంప్ కాగా.. ఆమె లా గ్రాడ్యుయేట్. రెండో భార్య మార్లాకు 1999లో విడాకులిచ్చిన ట్రంప్.. 2005లో మెలానియాను వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడు బారన్ ట్రంప్ ఉన్నారు. ట్రంప్ కుటుంబ వృక్షం ఇదే!: డొనాల్డ్ ట్రంప్ తండ్రి ఫ్రెడ్ ట్రంప్ జర్మన్ వలదదారుల కుమారుడు కాగా.. తల్లి మేరీ లూయిస్ ద్వీపంలో జన్మించిన స్కాటిష్ వలసదారు. ఈమె కేవలం 50 డాలర్లతో యూఎస్ వచ్చి.. బ్రతుకు పోరాటంలో భాగంగా పనిమనిషిగా పనిచేశారు. ఈ క్రమంలోనే ఫ్రెడ్ ను కలవడం.. చూపులు కలవడంతో వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఈ దంపతులకు ఐదుగురు సంతానం కాగా నాలుగో బిడ్డ డొనాల్డ్ ట్రంప్. ట్రంప్ పెద్ద అక్క మేరియాన్నే... ఈమె దశాబ్ధాలుగా యూఎస్ ఫెడరల్ న్యాయమూర్తిగా సేవలందించారు. ఆమెకు ఒక కుమారుడు విడ్ విలియం డెస్మండ్. ట్రంప్ అన్న ఫ్రెడ్ జూనియర్... ఆ ఇంటికి పెద్ద కుమారుడు. ఇయన తన తండ్రి కుటుంబ వ్యాపారమైన రియల్ ఎస్టేట్ చూసుకునేవారు. ఈ క్రమంలో కొంతకాలం పైలెట్ గానూ పనిచేశారు. అనారోగ్య కారణాలతో 42 ఏళ్లకే మరణించారు. ఈయనకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారి పేర్లు జూనియర్ మేరీ ట్రంప్, ఫ్రెడ్ ట్రంప్ ట్రంప్ చిన్న అక్క ఎలిజబెత్... అమెరికా ఆర్థిక సేవల బహుళ సంస్థ జేపీ మోర్గాన్ లో పని చేశారు. ఈ క్రమంలో డాక్యుమెంటరీ నిర్మాత జేమ్స్ గ్రౌన్ ను వివాహం చేసుకున్నారు. ఈమెకు సంతానం లేరు! ట్రంప్ చిన్న తమ్ముడు రాబర్ట్... డొనాల్డ్ ట్రంప్ కు అత్యంత విశ్వసనీయమైన వ్యక్తిగా వ్యవహరిస్తాడని అంటారు. ట్రంప్ ఆర్గనైజేషన్ లో సీనియర్ ఎగ్జిక్యూటివ్ గానూ పని చేసిన ఈయన రెండు వివాహాలు చేసుకుని, ఒక కుమారుడుని దత్తత తీసుకున్నారు. ఈ క్రమంలో 2020లో మరణించారు.

## 'మొండిఘటం కిమ్.. ఎలా ఉన్నారు'?.. సైనికులతో ట్రంప్ శాటిలైట్ ఫోన్



**వాషింగ్టన్- నవభూమి:**రోగ్ కంట్రీ.. ఉత్తర కొరియాపై అమెరికా వేసిన ముద్ర ఇది. గతంలోని అమెరికా అధ్యక్షులు అందరూ అలానే చూశారు కూడా. ఉత్తర కొరియా పాలకుడు కిమ్ జోంగ్ ఉన్ ను నియంతగా, క్రూరుడిగా అభివర్ణించేవారు. కానీ, ట్రంప్ మాత్రం వేరే విధంగా చూశారు. దాదాపు అసాధ్యం అనుకున్న కిమ్ తో భేటీ అయ్యారు కూడా. ప్రపంచం అంతా ఆశ్చర్యపోయేంది ఈ పరిణామం. ఇది జరిగి ఐదేళ్లు దాటింది. కాగా, ట్రంప్ ఓటమితో 2021 తర్వాత ఉత్తర కొరియాతో అమెరికా సంబంధాలు మరింత క్షీణించాయి. అయితే, ఇప్పుడు మళ్లీ ట్రంప్ రాకతో అనూహ్యం జరిగేలా కనిపిస్తోంది. మిగతా ప్రపంచానికి దూరంగా ఉండే ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్.. 2019లో ట్రంప్ తో సమావేశం అయ్యారు. వీరిద్దరూ తటస్థ వేదిక వియాత్నాంలో భేటీ అయ్యారు. అయితే, అణ్వాయుధాలు వదిలేయడంలో కిమ్ ససేమిరా అన్నారు. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ఇక అధ్యక్షుడిగా తాజాగా బాధ్యతలు స్వీకరించిన ట్రంప్.. ఆ వెంటనే కిమ్ గురించి ఆరా తీశారు. "ఆయనో మొండి ఘటం. ఓ పట్టాన మాట వినరు. గతంలో మంచి సంబంధాలు నెలకొల్పాను. కిమ్ ఎలా ఉన్నారు?" అంటూ దక్షిణ కొరియాలోని అమెరికా సైనికులతో ట్రంప్ ఆరా తీశారు. దక్షిణ కొరియాలో అమెరికా బేస్ ఉన్న సంగతి తెలిసిందే. ప్రమాణం తర్వాత సైనికుల గౌరవార్థం బాల్ డ్యాన్స్ లో పాల్గొని దక్షిణ కొరియాలోని అమెరికా సైనికులకు ట్రంప్ శాటిలైట్ కాల్ చేసి మాట్లాడారు. ఆ సందర్భంగానే కిమ్ గురించి ప్రస్తావన తెచ్చారు. ఈ ఘటన నెటిజన్లతో నవ్వులు పూయిస్తోంది. 2017లో ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక తొలినాళ్లలో ఉత్తర కొరియాపై కాలుదువ్వారు. తర్వాత శాంతించారు. చివరకు కిమ్ తో సమావేశం అయ్యారు. కిమ్.. 20 రోజులు గాయబ్ అయి తిరిగి రాగా, ట్రంప్ స్పందిస్తూ ఆయన తిరిగి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కొసమెరుపు: కిమ్ కు తానంటే ఎంతో ఇష్టమని ఎన్నికల ప్రచారం సందర్భంగా ట్రంప్ వ్యాఖ్యానించారు. అయితే, కిమ్ మాత్రం అమెరికాను తీవ్రంగా ద్వేషిస్తున్నారు. ట్రంప్ వచ్చినా వ్యక్తిగత దౌత్యాలు ఉండనంతగా వ్యతిరేకిస్తున్నారు.

## ఈ అమ్మాయితో ఫోటో దిగాలంటే రూ.100 చెల్లించాలి...




**న్యూఢిల్లీ- నవభూమి:**మొబైల్ ఫోన్ లలో ఫ్రంట్ కెమెరా ఆప్షన్ వచ్చినప్పటి నుంచీ "సెల్ఫీ" అనేది వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. సెల్ఫీ తీసుకోవడం సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం కొందరికి నిత్య కృత్యం. గతంలో సెలబ్రెటీలు ఎవరైనా కనిపిస్తే, నచ్చిన వ్యక్తులు తారసపడితే వారి నుంచి ఓ ఆటోగ్రాఫ్ తీసుకోవడం చేసేవారు. ఇప్పుడు దాని స్థానంలో కొన్నిసార్లు అవతలి వ్యక్తి అనుమతితో, మరికొన్ని సార్లు అనుమతి తీసుకోకుండా కూడా సెల్ఫీలు తీసుకుంటున్నారు. ఈ వ్యవహారంపై భిన్నాభిప్రాయాలు వినిపిస్తుంటాయి. అభిమానులు సెల్ఫీలు అడిగినప్పుడు సెలబ్రెటీలు ఒక నిమిషం ఆగి ఇస్తే తప్పేంటి అని ఒకరంటే.. వారు వారి వారి వ్యక్తిగత జీవితాల్లో బిజీగా ఉన్నప్పుడు చేతిలో సెల్ ఫోన్ పట్టుకుని వెంటపడటం సెలబ్రెటీలకు చాలా ఇబ్బంది అని ఫ్యాన్స్ గుర్తుపెట్టుకోవాలని అనేవాళ్లూ ఉన్నారు. ఈ సమయంలో తనకు ఎదురైన ఈ సమస్యకు ఆసక్తికర పరిష్కారం కనుగొంది ఓ రష్యన్ అమ్మాయి. అవును... భారతీయ పురుషుల నుంచి రెగ్యులర్‌గా వచ్చే సెల్ఫీ రిక్వస్టులతో విసిగిపోయిన.. ఓ రష్యన్ టూరిస్ట్ కం ఇన్ ఫ్లుయెన్సర్ ఓ ఆసక్తికర ఆలోచన చేశారు. ఇందులో భాగంగా.. తనతో సెల్ఫీ అడిగే వారికి ఒక్కో ఫోటోకూ రూ.100 చొప్పున వసూలు చేయనున్నట్లు ఫ్లకార్డు చేతపట్టి బీచ్‌లో కనిపించింది. ఈ విషయం నెట్టింట వైరల్‌గా మారింది. దీనికి ఆమె ఇచ్చిన క్లారిటీ కూడా బాగుందని అంటున్నారు. ఇన్ స్టాగ్రామ్ యూజర్ ఏంజిలినలి777 షేర్ చేసిన వీడియోలో ఆమె వద్దకు వచ్చే స్థానికులు... "మేడం.. ఒక్క ఫోటో ప్లీజ్?" అని అడిగే విధానాన్ని హాస్యాస్పదంగా అనుకరించరు. ఈ సమస్యకు పరిష్కారంగా "1 సెల్ఫీ - రూ.100" అని చేతితో వ్రాసిన ఫ్లకార్డును చూపిస్తుంది. ఈ సందర్భంగా స్పందిస్తూ.. భారతీయులు వారు కోరిన ఫోటోను వారు పొందుతారు.. నేను నా సమయానికి పరిహారం పొందుతాను అని రాసుకొచ్చింది.

## సినీ ఫక్కీలో పోలీసుల ఛేజింగ్.. కారులో వెళ్తున్న దుండగుల కాల్చివేత..

**న్యూఢిల్లీ- నవభూమి:** పోలీసులు వెంబడిస్తుంటే దుండగులు కార్లలో పారిపోతుండటం, వారిని పోలీసులు తమ వాహనాల్లో ఛేజ్ చేయడం, ఆఖరికి దుండుగులు తప్పించుకోవడమో, లేదంటే పోలీసుల చేతిలో హతమవడమో లాంటి ఘటనలను మనం సినిమాల్లో చూస్తుంటాం. కానీ తాజాగా ఉత్తరప్రదేశ్ లోని షామ్లీ జిల్లా లో అలాంటి ఘటనే చోటుచేసుకుంది. పారిపోతున్న దుండగులను పోలీసులు ఛేజ్ చేసి కాల్చిచంపారు.వివరాల్లోకి వెళ్తే.. గ్యాంగ్‌స్టర్ ముస్తఫా కగ్గా ముఠాకు చెందిన నలుగురు వ్యక్తులు కారులో వెళ్తున్నట్లు మంగళవారం ఉదయం స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. దాంతో మాటువేసి ఆ దుండగులను అరెస్ట్ చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. అయితే పోలీసులను పసిగట్టిన దుండుగులు కారులో తప్పించుకునే ప్రయత్నం చేశారు. కానీ ఎస్టీఎఫ్ పోలీసులు వారిని సినీ ఫక్కీలో వెంబడించారు. షామ్లీ జిల్లాలోని ఝిన్‌ఝునా ఏరియాలో వారి వాహనాన్ని చుట్టుముట్టారు.దుండుగులు పోలీసులపై కాల్పులకు ప్రయత్నించడంతో పోలీసులు వెంటనే అన్ని వైపుల నుంచి కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో గ్యాంగ్‌స్టర్ ముస్తఫా ముఠాకు చెందిన అర్షద్, మంజీత్, సతీష్‌తోపాటు మరో గుర్తు తెలియని వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఈ కాల్పుల్లో ఎస్టీఎఫ్ ఇన్‌స్పెక్టర్‌కు కూడా తీవ్ర గాయాలయ్యాయి.

# ట్రంప్ ప్రమాణానికి క్లోజ్ ఫ్రెండ్ మోదీని పిలవలేదా?



**వాషింగ్టన్- నవభూమి:** భారత ప్రధాని మోదీ అంటే పలు సందర్భాల్లో తనకు ప్రత్యేక అభిమానం అని చాటుకున్నారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. అంతెందుకు? 2020 చివరలో జరిగిన ఎన్నికల్లో ట్రంప్ ను రెండోసారి గెలిపించేందుకు మోదీ ప్రయత్నించారు కూడా. ఆ ఎన్నికలకు ముందు ట్రంప్ నకు పరోక్ష మద్దతు అన్నట్లుగా మోదీ అమెరికా పర్యటన చేశారు. ఇక తాజాగా ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించాక మోదీ ప్రియ మిత్రమా అని సంబోధిస్తూ లేఖ రాశారు. ట్రంప్ నకు అభినందనలు తెలిపారు. అమెరికా-భారత్ లకు ప్రయోజనాలు కలిగించేందుకు, ప్రపంచాన్ని మరింత మెరుగ్గా తీర్చిదిద్దేందుకు ట్రంప్ తో మళ్లీ కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. కాగా, ట్రంప్ ప్రమాణానికి మోదీ తరఫున ప్రతినిధిగా విదేశాంగ మంత్రి జైశంకర్ వెళ్లారు. మోదీ రాసిన లేఖను ట్రంప్ నకు అందజేశారు. ట్రంప్ బాధ్యతల స్వీకారానికి మోదీని పిలిచారా? లేదా? అనేది పెద్ద సందిగ్ధం. అయితే, విదేశాల్లో ప్రభుత్వాధినేతల బాధ్యతల స్వీకార వేడుకకు భారత ప్రతినిధులను పంపండ ఆనవాయితీ. ఇలా జైశంకర్ వెళ్లారు. ఇక హాజరైనవారిలో ప్రపంచంలోని పెద్ద నాయకులు, మిత్రులతో పాటు శత్రువులు, స్నేహితులు, బద్ద విరోధులు కూడా ఉన్నారట. ట్రంప్ కార్యాలయం జాబితా విడుదల చేయకున్నా.. అతిథుల జాబితా గురించి చాలా ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. 2020లో కొవిడ్ వ్యాప్తి సమయంలో ట్రంప్ చైనాను తీవ్రంగా నిందించారు. కొవిడ్ ను చైనా వైరస్ గా అభివర్ణించారు. కానీ, ఈసారి ప్రమాణ స్వీకారానికి చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ ను ట్రంప్ ఆహ్వానించారు. దీంతోనే 'క్లోజ్ ఫ్రెండ్' మోదీని ఎందుకు పిలవలేదు? అనే ప్రశ్నలు వచ్చాయి. 'శత్రువు'ను పిలిచి, 'స్నేహితుడి'ని విస్మరించారు? అనే అభిప్రాయం వ్యక్తమైంది.ఇది 'ప్రత్యర్థులతో వ్యక్తిగత దౌత్యం' అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. "భాగస్వామ్యపరంగా అమెరికాకు జిన్‌పింగ్ చాలా కీలకమైన నేత" అన్నారు. కాగా, ట్రంప్ ఈ టర్మ్ లో చైనాతో స్నేహానికి అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెబుతున్నారు. చైనాతో వాణిజ్య సంబంధాలు పూర్తిగా వదులుకోవడం అమెరికాకు తీవ్ర నష్టంగా భావిస్తుండడమే దీనికి కారణం.ట్రంప్ 2.0లో అంతర్జాతీయ సమస్యలపైనే ఫోకస్ ఉంటుందనే విశ్లేషణలు వస్తున్నాయి. ఇప్పటికే ఓ కొలిక్కి వచ్చిన ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంతో పాటు మూడేళ్లుగా సాగుతున్న ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగింపును ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. ముమ్మందు చైనాతో సంబంధాలే ట్రంప్ నకు అతిపెద్ద సవాల్. అందుకే జిన్ పింగ్ ను ఆహ్వానించారనే అభిప్రాయం వ్యక్తం అవతోంది. చర్చలకు చాన్స్ ఉందనే సంకేతాలు పంపేందుకే ఇలా చేశారని అంటున్నారు.

## ఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయంలో నాగచైతన్య

టాలీవుడ్ యాక్టర్ నాగచైతన్యఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయంలో సందడి చేశాడు. తన డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్ చేయించుకోవడానికి ఆర్టీవో కార్యాలయానికి వచ్చాడు. నాగచైతన్య రెన్యూవల్ కోసం ఆర్టీఏ జాయింట్ కమిషనర్ రమేశ్‌ను కలిశాడు. ఈ మేరకు రవాణా శాఖ అధికారులు నాగచైతన్యను డ్రైవింగ్ లైసెన్స్ వివరాలు తెలుసుకుని రెన్యూవల్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా చైతూను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో ఆర్టీవో కార్యాలయానికి తరలివచ్చారు.



నాగచైతన్య ప్రస్తుతం తండేల్ సినిమాలో నటిస్తున్నాడు. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీకి చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్ షురూ చేసేందుకు రెడీ అవుతున్నారు.







## మహాకుంభమేళా స్పెషల్ అట్రాక్షన్.. తేనెకళ్ల సుందరికి బాలీవుడ్ బంపరాఫర్!

మహాకుంభమేళాలో ఒక యువతి సంచలనంగా మారింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ఆమె గురించే మాట్లాడుకుంటున్నారు.. సోషల్‌మీడియాలోనూ ఆమెపైనే చర్చలు.. అలా అని ఆమె ఏదో సెలబ్రెటీయో.. ధనవంతుల బిడ్డనో కాదు.. అందాల అప్సరస అంతకంటే కాదు.. చూడ్డానికి ఛామనఛాయ రంగులో ఉండే అత్యంత సాధారణ అమ్మాయి. పూసల దండలు అమ్ముకుని పొట్టబోసుకోవడమే ఆమె వృత్తి. అయినప్పటికీ ఆమె మహాకుంభమేళాలో స్పెషల్ అట్రాక్షన్‌గా మారింది. ఇందుకు కారణం కాటుక దిద్దిన అందమైన తేనే కాళ్లు.. అమాయకమైన చూపులు.. అవే ఇప్పుడు ఆమెను సోషల్‌మీడియా క్వీన్‌ను చేసింది. అంతేకాదు ఆ క్రేజ్‌నే ఇప్పుడు ఆమెకు బాలీవుడ్ నుంచి సినిమా ఆఫర్‌ను కూడా తీసుకొచ్చింది.

మహాకుంభమేళాలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచిన ఆ అమ్మాయి పేరు మోనాలిసా భోస్లే. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన వీరి కుటుంబం తరాలుగా పూసల దండలు అమ్ముకుని జీవనం సాగిస్తోంది. తల్లిదండ్రులకు సాయంగా మోనాలిసా కూడా చిన్నతనం నుంచే పూసల దండలు అమ్ముతున్నది. ఈ క్రమంలోనే మహాకుంభమేళా సందర్భంగా పూసల దండలు అమ్ముకోవడానికి ప్రయాగ్‌రాజ్‌కు వచ్చింది. అక్కడే మోనాలిసా అమాయకపు మొహం, కాటుక దిద్దిన తేనె కాళ్లు చూసి కొంతమందికి ముచ్చటేసింది. దీంతో ఆమె ఫొటోలు, వీడియోలు తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేయడంతో ఆమె గురించి అందరికీ తెలిసింది. ఆ ఫొటోలు చూసిన వారు కూడా మోనాలిసా అందానికి ఫిదా అయ్యారు. మోనాలిసాతో సెల్ఫీలు దిగేందుకు, ఆమెను ఫొటోలు, వీడియోలు తీసేందుకు ఫొటోగ్రాఫర్లు, వ్లాగర్లు ఎగబడుతున్నారు. ఆమె అందాన్ని పొగిడేస్తూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇలా మొత్తమ్మీద మోనాలిసా ఇప్పుడు సెన్సేషన్‌గా మారడంతో బాలీవుడ్ నుంచి కూడా ఆఫర్ వచ్చినట్లు తెలుస్తోంది. డైరెక్టర్ సనోజ్ మిశ్రా తన సినిమాలో మోనాలిసాకు ఛాన్స్ ఆఫర్ ఇచ్చినట్లు సమాచారం. మోనాలిసా రూపం, ఆమె అమాయకత్వాన్ని చూసి ఫిదా అయ్యానని సనోజ్ మిశ్రా తెలిపారు. డైరీ ఆఫ్ మణిపూర్ చిత్రంలో ఆమెకు ఛాన్స్ ఇవ్వాలని అనుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సినిమా కోసం ఇలాంటి అమ్మాయినే వెతుకుతున్నానని.. తన సినిమాలో రైతు కూతురి పాత్రలో నటించేందుకు మోనాలిసా సరిగ్గా సెట్ అవుతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తొందరలోనే ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లి మోనాలిసాను కలుస్తానని చెప్పారు. ఆమెకు యాక్టింగ్ నేర్పించి మరి తన సినిమాలోకి తీసుకుంటానని స్పష్టం చేశారు.

## మహారాణి యేసుబాయిగా రష్మిక.. స్టన్నింగ్ లుక్

భారతీయ చరిత్రలో మహారాజ శంభాజీ బోంస్లే వ్యక్తిత్వం, వీరోచిత గాథలు ప్రధాన అంశాలుగా హైలెట్ అయ్యాయి. ఈ నేపథ్యాన్ని ఆధారంగా చేసుకుని "చావా" అనే చిత్రం తెరకెక్కుతోంది. ఈ సినిమా ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు శంభాజీ జీవిత కథను తెలుపుతోంది. అతని ధైర్యం, త్యాగం, దేశభక్తిని ఈ చిత్రంలో ప్రతిబింబించనున్నారు. ప్రముఖ నటుడు విక్కీ కౌశల్ శంభాజీ పాత్రలో నటిస్తుండగా, అక్షయే ఖన్నా కీలక పాత్రలో కనిపించబోతున్నారు. దినేష్ విజన్ నిర్మాణంలో మ్యాడ్ డాక్ ఫిల్మ్స్ బ్యానర్ పై ఈ సినిమా తెరకెక్కుతోంది. హీరోలపై కూడా ఐటీ అధికారుల ఫోకస్.. ఎందుకంటే? ఈ చిత్ర ట్రైలర్ జనవరి 12న విడుదల కానుండగా, సినిమా ఫిబ్రవరి 14న థియేటర్లలో సందడి చేయబోతోంది. ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. హిస్టారికల్ డ్రామాలో ఉన్న డిటైలింగ్, గ్రాండియర్ విజువల్స్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని మేకర్స్ అంటున్నారు. రెహమాన్ సంగీతం ఈ సినిమాకు మరింత హైలైట్‌గా నిలవనుంది. ఇక శంభాజీ జీవితంలో అతని భార్య యేసుబాయి పాత్రకు ఎంత ప్రాధాన్యం ఉందో సినిమా ద్వారా ఆవిష్కరించనున్నారు. ఇటీవల కాలంలో రష్మిక మందన్న వరుస విజయాలు అందుకుంటూ దూసుకుపోతోంది. పుష్ప 2 లో ఆమె నటన ప్రేక్షకులను ఉర్రూతలూగించగా, ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 1800 కోట్ల భారీ వసూళ్లను సాధించింది. ఇప్పుడు చావాలో




ఆమె పాత్ర కూడా చిత్రానికి ప్రాణం పోసేలా ఉంటుందని చెబుతున్నారు. %కూశ్రీంశీ =ఘుం% – పోలీసులు వర్సెస్ రీల్ హీరో ...నెగ్గేదెవరు? హిస్టారికల్ డ్రామాలో నటించడం రష్మికకు కొత్త అనుభవం. ఆమె అందించిన నటన, హావభావాలు సినిమా బలాన్ని మరింత పెంచుతాయని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. యేసుబాయి పాత్రలో రష్మిక మందన్న కొత్తగా నిలుస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇటీవల విడుదల చేసిన పోస్టర్ లో ఆమె లుక్ అందర్నీ ఆకట్టుకుంది. రాజసంగా అలంకరించిన ఆమెను చూస్తుంటే, ఒక మహారాణి ఆత్మవిశ్వాసం, సంస్కారం స్పష్టంగా ప్రతిఫలించింది. ఆమె ధరించిన దుస్తులు, ఆభరణాలు హిస్టారికల్ అక్షరాల్లో వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఉన్నాయి.

ఆ పోస్టర్ చూసిన వెంటనే యేసుబాయి పాత్రపై ప్రేక్షకులలో ఒక కొత్త ఆసక్తి పెరిగింది. చావా సినిమా చరిత్రలో కీలకమైన పాత్రలతో ప్రేక్షకుల మనసులు గెలుచుకునేందుకు సిద్ధంగా ఉందని అనిపిస్తోంది. ఈ సినిమా విజువల్స్, కథ, రష్మిక పాత్ర చిత్రణ ప్రేక్షకులను ఉర్రూతలూగించనుంది. రష్మిక తన పాత్రకు ఏ విధంగా ప్రాణం పోస్తుందో, ఆమె నటన ఈ సినిమా విజయానికి ఎంత పెద్ద శక్తిని అందిస్తుందో చూడాలి. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా, హిస్టారికల్ డ్రామాలలో ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

## ఆదివారం అంటే బాలయ్యకు టెర్రర్!

నటసింహ బాలకృష్ణ గొప్ప దైవ భక్తుడు. తాను ఏ పని చేయాలన్నా శుభ గడియలు చూసుకుని చేస్తారు. ఆయన నోట పద్యాలు..శ్లోకాలు ఏ రేంజ్‌లో వస్తాయో తెలిసిందే. అంత గొప్ప జ్ఞాపక శక్తి..మేథస్సు బాలయ్యకు ఉండటం అన్నది ఎంతో గొప్ప విషయం. భారతదేశంలో ఎంతో మంది హీరోలున్నారు. ఆయనలా పద్యాలు..శ్లోకాలు ఇంకెవరూ పలకరు. అది నటసింహానికి మాత్రమే సాధ్యం. తాజాగా బాలయ్యకు ఉన్న మరో సెంటిమెంట్ గురించి రివీల్ చేసారు. బాలకృష్ణది మూలా నక్షత్రం. అందుకే ఆదివారం రోజు నలుపు వస్త్రాలు ధరించరట. వాటికి చాలా దూరంగా ఉంటారుట. ఓసారి ఆసెంటిమెంట్ బ్రేక్ చేస్తే నడ్డి విరిగిందని నవ్వేసారు షూటింగ్ సమయంలో ఆదివారం రోజు నలుపు వస్త్రాలు వేసుకుంటే కిందపడ్డారట. దీంతో నడుము విరిగింద న్నారు. అయితే అలా నలుపు దుస్తులు వేసుకున్న తర్వాత తన మనసుకు ఎందుకో కీడు శంకిస్తుందనే ముందే అనిపించిందట. ఈ రోజు నలుపు వద్దు... సండే ఏం? జరుగుతుందో తెలియదని లోలోపల అనుకుంటున్నార ట. కానీ ఎస్పీ బాల సుబ్రమణ్యం రాకరాక సెట్స్‌కి వచ్చారు. ఆయన కళ్ల ముందే కింద పడ్డారట బాలయ్య. దీంతో నడుము విరిగి ఇబ్బంది పడాల్సి వచ్చిందన్నారు. అప్పటి నుంచి బాలయ్య ఆదివారం నలుపు దుస్తులు బ్యాన్ చేసారట. ఇంట్లో ఉన్నా సరే వాటి జోలికి వెళ్లరుట. ఎందుకంటే? మరి షూటింగ్ ఆదివారం రోజు పడి...నలుపు దుస్తులు వేసుకోవాలని కాస్ట్యూమ్ డిజైనర్ సూచిస్తే పరిస్థితి ఏంటి? అంటే ఆ రోజు వరకూ నలుపు



వస్త్రాలకు దూరంగా ఉండే సన్నివేశాలు షూట్ చేసి ..మరుసటి రోజు బ్లాక్ డ్రెస్ సీన్స్ తీస్తారని తెలుస్తోంది. బాలయ్య ఆదేశించిన తర్వాత దానికి తిరుగుండదు. సెట్లో అందరూ వినాల్సిందే. బాలయ్య దర్శకుల హీరో అయినా ఆదివారం మాత్రం దర్శకుడు బాలయ్య మాటే వినాలి.

## మద్యం మత్తులో జైలర్ విలన్ వినాయకన్ వీరంగం..



రజినీకాంత్ నటించిన జైలర్ సినిమాలో విలన్‌గా నటించిన ఇండయావైడ్‌గా సూపర్ పాపులారిటీ తెచ్చుకున్నాడు మలయాళ నటుడు వినాయకన్ ఈ క్రేజీ యాక్టర్ దురుసు ప్రవర్తనతో వార్తల్లో నిలిచాడు. మద్యం మత్తులో పొరుగింటి వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. మద్యం మత్తులో ఊగిపోతున్న వినాయకన్ తన ఇంటి బాల్కనీపై లుంగీ కట్టుకుంటూ.. అరుస్తూ పొరుగింటి వారిని అసభ్యంగా దూషించాడు. ఈ వీడియో నెట్టింట వైరల్ అవగా.. వినాయకన్ ప్రవర్తన పట్ల నెటి ఓజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నెటిజన్ల రియాక్షన్ నేపథ్యంలో వినాయకన్ ఫేస్‌బుక్ లో క్షమాపణ కోరుతూ సందేశాన్ని పోస్ట్ చేశాడు. ఒక సినిమా నటుడిగా.. ఒక వ్యక్తిగా కూడా చాలా సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. కొన్ని సార్లు సమస్య లను ఎదుర్కోలేను. నా నుంచి వచ్చిన ప్రతికూల చర్యలన్నింటికి బాధ్యత వహిస్తూ.. సాధారణ ప్రజలను నేను క్షమాపణలు కోరు తున్నా. చర్చలు కొనసాగనివ్వండి.. అవ్వండి అంటూ విజ్ఞప్తి చేశాడు వినాయకన్.






## ఆ విషయంలో పెద్ద తేడా ఏం ఉండదు..! బీసీసీఐ పది పాయింట్ల పాలసీపై ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ కామెంట్స్..



**న్యూదిల్లీ–నవభూమి:** విదేశీ పర్యటనల సమయంలో ఫ్యామిలీ సపోర్ట్ అవసరమని.. మానసిక, భావోద్వేగ సమయాల్లో వారి మద్దతు నుంచి అందుతుందని ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ పేర్కొన్నాడు. ఇటీవల బీసీసీఐ ఇటీవల కొత్త పాలసీని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. భారత్–ఇంగ్లాండ్ మధ్య కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్‌లో బుధవారం తొలి టీ20 మ్యాచ్ జరుగనున్నది. మ్యాచ్‌కు ముందు విలేకరుల సమావేశంలో జోస్ బట్లర్ మాట్లాడాడు. ఆధునిక యుగంలో విదేశీ పర్యటనల సమయంలో ఆటగాళ్లతో కుటుంబం ఉండడం చాలా ప్రయోజనకరంగా ఉంటుందని బట్లర్ పేర్కొన్నాడు. ఆటగాళ్లతో భార్య, పిల్లు ఉండడం భావోద్వేగంగా సోపర్ట్ ఉంటుందని.. కఠినమైన షెడ్యూల్ సమయంలో వారి మానసిక ఆరోగ్యానికి సహాయపడుతుందన్నారు. ప్రస్తుత కాలంలో చాలా క్రికెట్ ఆడుతున్నారని.. ఆటగాళ్లు ఇంటి వెలుపలే చాలా సమయం గడుపుతున్నారన్నారు.

కుటుంబంతో కలిసి ఉండడం ఆటలో పెద్దగా తేడాలుండవని తాను అనుకోనని చెప్పాడు. కుటుంబం ఉండడం వృత్తిపరమైన కట్టుబాట్లకు ఆటంకం కలిగించదని బట్లర్ పేర్కొన్నారు. వ్యక్తిగతంగా, కుటుంబంతో కలిసి ఉండడం ద్వారా ఇంటికి దూరంగా ఉండడంతో కలిగే భారాన్ని తగ్గించుకోవచ్చని భావిస్తున్నానని చెప్పాడు. ఆస్ట్రేలియాలో ఘోర పరాజయం తర్వాత టీమిండియాపై బీసీసీఐ కొరఢా ఝుళిపించింది. పది పాయింట్స్ కూడిన మార్గదర్శకాలను విడుదల చేసింది. విదేశీ పర్యటనల సమయంలో ఆటగాళ్ల వెంట వారి కుటుంబ సభ్యులకు గతంలో మాదిరిగా అవకాశం ఉండదు. 45 రోజుల కంటే ఎక్కువ రోజులు సాగే విదేశీ పర్యటనలో మాత్రమే ఆటగాళ్ల కుటుంబానికి రెండు వారాలు అనుమతి ఇస్తారు. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ కొత్త రూల్‌పై తన అభిప్రాయం వెల్లడించాడు.

## వుమెన్స్ యు-19 వరల్డ్ కప్‌లో సంచలనం..



**న్యూదిల్లీ–నవభూమి:** వుమెన్స్ అండర్–19 ప్రపంచకప్‌లో టీమిండియా బౌలర్ వైష్ణవి శర్మ చరిత్ర సృష్టించింది. మలేషియాతో జరిగిన గ్రూప్–ఏ మ్యాచ్‌లు వైష్ణవి అత్యద్భుతంగా బౌలింగ్ చేసింది. నాలుగు ఓవర్లు వేసిన వైష్ణవి ఐదు పరుగులు ఇచ్చి ఐదు వికెట్లు పడగొట్టింది. ఓ మెయిడెన్ ఓవర్ ఉండడం విశేషం. మ్యాచ్ 14వ ఓవర్లలో వరుసగా మూడు వికెట్ల పడగొట్టి హ్యాట్రిక్ నమోదు చేసింది. 14వ ఓవర్‌లో వైష్ణవి రెండో బంతికి నూర్ ఎన్ బింటి రోస్లాన్ (3)ను ఎల్బీడబ్ల్యూగా అవుట్ చేసింది. ఆ తర్వాతి బంతికి నూర్ ఇస్మా దానియా (0)ను ఎల్బీడబ్ల్యూగా అవుట్ చేసి పెవిలియన్‌కు పంపించింది. ఆ తర్వాత అదే ఓవర్‌లో నాలుగో బంతికి సితి నజ్వా (0) అవుట్ చేసి హ్యాట్రిక్ నమోదు చేసింది. మహిళల అండర్–19 టీ20 ప్రపంచ కప్‌లో హ్యాట్రిక్ సాధించిన తొలి భారతీయ క్రికెటర్‌గా.. మొత్తంగా మూడో బౌలర్‌గా వైష్ణవి రికార్డులకెక్కింది. ఈ టోర్నమెంట్ చరిత్రలోనే అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలను నమోదు చేసింది.

టీమిండియాకు భారీ విజయం..వైష్ణవి బాల్‌తో రాణించడంతో మలేషియాపై భారత్ పది వికెట్ల తేడాతో భారీ విజయాన్ని నమోదు చేసింది. అండర్–19 వరల్డ్ కప్‌లో ఇది భారత్‌కు వరుసగా రెండో విజయం. ఇంతకు ముందు వెస్టిండీస్‌పై తొమ్మిది వికెట్ల తేడాతో గెలుపొందింది. ఇక మలేషియాతో

## ఆస్ట్రేలియన్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్.. క్వార్టర్స్‌లో ఓడిన బొప్పన్న జోడి



**మెల్‌బోర్న్–నవభూమి:** ఆస్ట్రేలియన్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ నుంచి బొపన్న జోడి నిష్క్రమించింది. క్వార్టర్ ఫైనల్లో రోహన్ బొపన్న– షుయ్ జాంగ్ జోడి తీవ్రంగా పోరాడినా.. 6–2 4–6 9–11 స్కోరు తేడాతో వైల్డ్ కార్డు ప్లేయర్లు జాన్ పీర్స్–ఒలివియా గాడెక్కి జోడి చేతిలో ఓటమి పాలయ్యారు. కియా ఎరినాలో సుమారు గంటా 8 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్ రసవత్తరంగా సాగింది. దీంతో ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్‌లో భారత ఆటగాళ్ల ప్రాతినిధ్యం ముగిసింది. మెన్స్ డబుల్స్ నుంచి కూడా బొపన్న నిష్క్రమించిన విషయం తెలిసిందే. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో భారత టెన్నిస్ ప్లేయర్లు సుమిత్ నాగల్, డబుల్స్ స్పెషలిస్టు యుకి బాంబ్రి, ఎన్న శ్రీరాం బాలాజీ కూడా ఓటమిపాలై టోర్నీ నుంచి వైదొలిగారు. ఇవాళ జరిగిన మ్యాచ్‌లో బొపన్న–జాంగ్ జోడి.. తొలి సెట్‌ను కైవసం చేసుకున్నది. ఆస్ట్రేలియన్ వైల్డ్ కార్డు జోడిపై ఈజీగా ఆ సెట్‌ను గెలుచుకున్నది. కానీ సెకండ్ సెట్‌లో చైనీస్ క్రీడాకారిణి తన సర్వ్‌ను కోల్పోవడంతో.. ప్రత్యర్థులు బలం పుంజుకున్నారు.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**